SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

303876

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
క్రొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
నాటి సినీ వార్తలతో వెలువడుచున్నది
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ✻✻✻ విజయవాడ బుధవారం 5-7-1972 Regd. E. No. 60 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 93 6 పుటలు వెల 16 పైసలు ఎక్సైజ్ డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

22 కే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
జి. పాపాలాల్ & కం.
నగల ఉత్పత్తిదారులు, రత్న వ్యాపారులు, మద్రాసు-3

భూ సంస్కరణల అమలులో అక్రమాలకు పాల్పడే అధికారులపై తీవ్రచర్య

రెవిన్యూ పద్దుపై శాసనసభ చర్చకు జవాబిస్తూ ముఖ్యమంత్రి హెచ్చరిక

పెద్ద భూస్వాముల శిస్తు బకాయిలు ఖచ్చితంగా వసూలు: నెలలోగా కమతాల లెక్కల సేకరణ పూర్తి

బంజర్లపంపిణీపరిశీలనకు త్వరలోసంఘం ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జూలై 4:

భూసంస్కరణల అమలు సందర్భంలో గ్రామకరణం మొదలుకొని, జిల్లా కలెక్టర్‌వరకు గల అధికారులలో ఏ అధికారి అయినా బుద్ధిపూర్వకంగా పొరపాటు చేశారని ఎవరైనా ఋజువు చేయగలిగితే ఆ అధికారిని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించడం, నేరారోపణచేసి దండన విధించడం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు రాష్ట్ర శాసనసభలో స్పష్టం చేశారు.

భూమిశిస్తు పద్దు, తదనుబంధ పద్దుల్లై శాసనసభలో జరిగిన చర్చకు ముఖ్యమంత్రి నేడు సమాధానం చెప్పారు.

కమతాల పరిమితుల శాసనం వచ్చేలోగా అనగా మూడు నుంచి నాలుగు వారాల లోగా ప్రభుత్వం కమతాలకు సంబంధించిన వివరాలను గ్రామాల నుంచి సేకరిస్తున్నదని ఆయన తెలిపారు. చిన్న కమతాలయితే సాగు బాగా జరుగుతుందని యిదివరకు అంటూ వచ్చారని, యిప్పుడు పద్దుపై చర్చలో మాట్లాడిన 33 మందిలో ఒక్క శ్రీ పీకట్ పరశురామా నాయుడు మినహా దాదాపు మిగతా అందరూ భూసంస్కరణలకు అనుకూలంగానే మాట్లాడారని ఆయన పేర్కొన్నారు.

రెవిన్యూబోర్డును రద్దు చెయ్యాలని చెప్పేవారు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు సూచించడం లేదని, దానిని వుంచాలో తీసివెయ్యాలో చెప్పలేకుండా ఉన్నామని, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల విషయం తేలేవరకు ప్రస్తుత ఏర్పాట్లే వుండాలని ముఖ్యమంత్రి అన్నారు. గ్రామాధికారుల వ్యవస్థ విషయంలో కూడా ప్రత్యామ్నాయం నిశ్చయించుకొనే వరకువిధిగా యిప్పటి ఏర్పాట్లు వుండి తీరాలని, లేకపోతే పరిస్థితి అరాచకానికి దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు.

అక్రమ సాగీలు జరిపి, అపరాధ సుంకాలు వేస్తే వాటిని తీసెయ్యాలని చెప్పడం అలవాటు, పరిపాటు అయిపోయిందని, ఇది సమంజసం కాదని శ్రీ నరసింహారావు అన్నారు. అయితే నాగార్జునసాగర్ క్రింద మటుకు కొంత వరకు ఈ సుంకాలు రద్దు చెయ్యడం జరిగిందని ఆయన చెప్పారు. రైతులకు క్రమంగా పట్టా పుస్తకాలు యివ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు.

బంజరు భూముల పంపకం సరిగా జరిగిందో లేదో విచారించడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని నియమిస్తుందని, కొద్దిరోజుల్లోనే ఆ ఏర్పాటు ప్రకటన వెలువడుతుందని ముఖ్యమంత్రి చెప్పారు.

తెలంగాణా, రాయలసీమ ప్రాంతీయమండలులవలె సర్కార్ జిల్లాలకు ఒకబోర్డు ఏర్పాటు చెయ్యాలని శ్రీ సి. వి. కె. రావు ప్రతిపాదించిన కోత తీర్మానం మూడు వోట్లు అనుకూలంగాను, 81 వోట్ల వ్యతిరేకంగాను వచ్చి వీగిపోయింది. మిగతా కోత తీర్మానాలు కూడా వీగి పోవడమో లేదా ఉపసంహరించుకోవడమో జరిగింది.

భూమిశిస్తు, తదనుబంధ పద్దులకు 3 కోట్ల యిరవై ఒక్క లక్షల, ఎనభై వేల రూపాయల ఖర్చును సభవారు మంజూరు చేశారు. పద్దులపై నిన్న, నేడు సభలో చర్చ జరిగింది.

సభ పతి శ్రీ పీడతల రంగారెడ్డి అధ్యక్షస్థానంలో ఉన్నారు.

ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో పీఠికలన్ని ప్రధాన విషయాలకు సమగ్రంగా సమాధానం చెప్పారు. సభ్యులంతా ఆయన సమాధానాన్ని శ్రద్ధగా విన్నారు. భూసంస్కరణలకు వ్యతిరేకంగా పనిచేసే అధికారులను ఉద్యోగాల నుంచి తొలగించడమేగాక, దండన కూడా విధిస్తానని ముఖ్యమంత్రి చెప్పినప్పుడు సభలో హర్షధ్వానాలు చెలరేగాయి.

భారీ భర్తలు, తాము విడిపోయినట్లు కాగితాలు సృష్టించి, ఒకే యింట్లో ఉంటూండడం గురించి ముఖ్యమంత్రి ఏమి చెబుతారు? శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ అడిగారు. అందుకు మీ రెండుకు ఆర్డినెన్సులు ముఖ్యమంత్రి ఎదురు ప్రశ్న వెయ్యగా సభ్యులు గొల్లున నవ్వారు.

తాను కోత తీర్మానం యిచ్చినప్పటికీ, మాట్లాడడానికి తనను పిలవలేదని, కోత తీర్మానం ఇచ్చిన వారికి కామన్స్ సభలో ప్రాధాన్యం యివ్వడం సంప్రదాయమని శ్రీ హనన్ (మజ్లిస్) సభాపతితో అన్నారు. ఆతర్వాత వోటింగ్ సమయంలో ఎగుమతుల అభివృద్ధి శాఖామంత్రిని ఏదో వివరణ అడుగుతామని శ్రీ హనన్ లేవగా, యిది కామన్స్ సభలో సంప్రదాయమా అని సభాపతి ఎత్తి పొడిచినప్పుడు సభ్యులు మళ్లీ గొల్లున నవ్వారు.

సర్కార్ జిల్లాలకు వేరే బోర్డు వుండాలని శ్రీ సి. వి. కె. రావు యిచ్చిన కోత తీర్మానాన్ని బలపరిచే వారితో శ్రీమతి ఈశ్వరీబాయ్ కూడా లేవగా, తెలంగాణా సభ్యులెవరో ఆమెను హెచ్చరించడం, ఆమె కూర్చోవడం కనిపించింది. సి. వి. కె. రావుగారి తీర్మానంలోని సారాంశాన్నిగాక, ఆ తీర్మానాన్ని ప్రభుత్వం యిష్టపడడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శిస్తు బకాయిలు ఉన్న పెద్ద వాళ్లను కూడా వదలకుండా గట్టిగా బకాయిలువసూలు చేయవలసిందని ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందని, నివేదిక తెప్పించి, అధికారులతో ఎవ

(మిగతా 3 వ పేజీలో)

తమిళనాడు 2500 మంది అరెస్టు

"బంద్" సందర్భంలో ముందు జాగ్రత్త కోసం

మద్రాసు, జూలై 4 : తమిళనాడులో బుధవారం రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న బంద్ సందర్భంలో ముందు జాగ్రత్త కోసం పోలీసులు ఇంతవరకు 2500 మందిని అరెస్టు చేశారు. వీరిలో కొత్త కాంగ్రెసు సంస్థా కాంగ్రెసు, మితవాద కమ్యూనిస్టు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రైతులకు విద్యుత్తు రేట్లు తగ్గింపు, అప్పులు వసూలు వాయిదా కోరుతూ కొన్ని వారాలుగా సాగుతున్న రైతుల ఆందోళనకు సమర్థిస్తూ ఈ బంద్ జరగాలని రాష్ట్ర వ్యాపారుల సంఘం పిలుపు ఇచ్చింది.

నిషేధపుటుత్తర్వులను ధిక్కరించి, సచివాలయానికి పూర్తిగింపుగా వెళ్లడానికి ప్రయత్నించిన సుమారు కుటుంబాలను పోలీసులు అరెస్టుచేసిన 25 మంది వ్యక్తులలో కాంగ్రెసుకు చెందిన హెచ్ సుబ్బార్ సభ నాయకుడు శ్రీ ఎస్. పి. సి. ఆదిత్యనిపిళ్లే, కాంగ్రెసు (సంస్థా)కు, ఎ. ఐ. టి. యు. సి. కి చెందిన వరలో ముగ్గురు కార్మిక నాయకులు ఉన్నారు.

రైతులు జరుపుతున్న ఆందోళనకు మద్దతుగా సచివాలయంవద్ద పికెటింగ్ జరపాలని శ్రీ పిళ్లే, తదితరులు తలపెట్టారు. వారిని పోలీసులు ఆ తరువాత విడిచిపెట్టారుగాని, వారు నుంచి వెళ్లారు.

రామపాద సాగర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని కేంద్రం చేపట్టాలి

శాసనమండలిలో ఏకగ్రీవ తీర్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4 : పోలవరం వద్ద గోదావరిపై రామపాదసాగర్ నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ శాసనమండలి వారు నేడొక అనధికార తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు.

ఉపాధ్యక్షుడు శ్రీ ముక్తిర్‌షా అధ్యక్షస్థానంలో ఉన్నారు.

వెనుకబడిన ప్రాంతాలైన విశాఖ, శ్రీకాకుళం జిల్లాలకు నీటి సరఫరా చేసి వ్యవసాయ సారిశ్రామికాభివృద్ధి చేసేందుకు గౌతమి గోదావరి నీటి పథకాన్ని సమగ్ర రూపంలో చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ శ్రీ ఎం. ఎ. రెడ్డి అనధికార తీర్మానం ప్రతిపాదించారు.

రాష్ట్రప్రభుత్వం నిధులు కొరతగా ఉన్నందున ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలని తీర్మానంలో సవరణ తీసుకువస్తే ఆమోదించడానికి తమకు అభ్యంతరం లేదని నీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పి నరసారెడ్డి తెలియజేశారు.

శ్రీ ఎం. ఎ. రెడ్డి తమ తీర్మానంలో కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సవరణ తీసుకువచ్చారు. సవరించబడిన తీర్మానాన్ని సభవారు ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ రెడ్డి తమ తీర్మానాన్ని ప్రవేశపెడుతూ రామపాదసాగర్ నిర్మాణం ఆవశ్యకతను వివరించారు.

శ్రీ జి. అచ్యుతరామరాజు మాట్లాడుతూ గోదావరిలోకి 70 శాతం నీరు ఆంధ్రప్రదేశ్‌లోనే సముద్రంలోకి పోతున్నదని చెప్పారు 20 లక్షల క్యూసెక్కుల గోదావరి నీరు ఏటా సముద్రం పాలవుతున్నదని ఆయన అన్నారు. కావున రామపాదసాగర్ నిర్మిస్తే విశాఖ, తూర్పు గోదావరి, కృష్ణా జిల్లాల లోని మెట్ట ప్రాంతాలలో వ్యవసాయోత్పత్తి వృద్ధికి, అధికోత్పత్తికి దోహదం కాగలదని ఆయన వివరించారు.

విశాఖపట్నంలో పరిశ్రమలకుకూడా నీటి సరఫరాకు నీరు అవుతుందని ఆయన అన్నారు. ఒక వేళ ప్రభుత్వము నిధుల కొరత వల్ల ఈ ప్రాజెక్టు చేపట్టకపోతే ప్రాజెక్టు నిర్వహణకు పబ్లిక్ లిమిటెడ్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే ప్రజలు విరాళాలు ఇవ్వగలరని ఆయన చెప్పారు. ప్రభుత్వం 51 శాతం

(మిగతా 3 వ పేజీలో)

'సిమ్లా ఒప్పందం ఉభయ దేశాలకు విజయమే'

భుట్టో ప్రకటన : భారత ప్రధానికి అభినందనలు

రావల్పిండి, జూలై 4 : సిమ్లా ఒప్పందం భారత్‌కుగాని, పాకిస్తాన్‌కు గాని విజయం అభివర్ణించినట్లు ఎవరూ భావించనక్కరలేదని పాక్ అధ్యక్షుడు జుల్ఫీ. ఎ. భుట్టో నేడిక్కడ చెప్పారు.

భుట్టో నేడు లాహోర్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

సిమ్లా ఒప్పందం భారత్, పాకిస్తాన్‌లు రెంటికీ విజయమేనని వ్యాఖ్యానించడానికి, ఉచితమైనదికి విరుద్ధమనీ ఆయన అన్నారు.

భారత్ పాక్‌లో ఏది కూడా విజయాన్నిగాని అపజయాన్నిగాని పొందలేదని అందుచే ఇరు తోడ్లో కొన్ని పార్టీల వారు శ్రీమతి ఇందిరాగాంధీని విమర్శించడం అనుచితమని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

భారత ప్రధానిని భుట్టో అభినందిస్తూ, శాంతిమార్గంలో సిమ్లా సమావేశంలో పెట్టబడిన పునాదులపై ఉపఖండంలో శాంతి నెలకొల్పడానికి తమను పిలవలేదని, కోత తీర్మానం ఇచ్చిన వారికి కామన్స్ సభలో ప్రాధాన్యం యివ్వడం సంప్రదాయమని శ్రీ హనన్ (మజ్లిస్) సభాపతితో అన్నారు. ఆతర్వాత వోటింగ్ సమయంలో ఎగుమతుల అభివృద్ధి శాఖామంత్రిని ఏదో వివరణ అడుగుతామని శ్రీ హనన్ లేవగా, యిది కామన్స్ సభలో సంప్రదాయమా అని సభాపతి ఎత్తి పొడిచినప్పుడు సభ్యులు మళ్లీ గొల్లున నవ్వారు.

సర్కార్ జిల్లాలకు వేరే బోర్డు వుండాలని శ్రీ సి. వి. కె. రావు యిచ్చిన కోత తీర్మానాన్ని బలపరిచే వారితో శ్రీమతి ఈశ్వరీబాయ్ కూడా లేవగా, తెలంగాణా సభ్యులెవరో ఆమెను హెచ్చరించడం, ఆమె కూర్చోవడం కనిపించింది. సి. వి. కె. రావుగారి తీర్మానంలోని సారాంశాన్నిగాక, ఆ తీర్మానాన్ని ప్రభుత్వం యిష్టపడడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శిస్తు బకాయిలు ఉన్న పెద్ద వాళ్లను కూడా వదలకుండా గట్టిగా బకాయిలువసూలు చేయవలసిందని ప్రభుత్వం ఉత్తర్వులు చేసిందని, నివేదిక తెప్పించి, అధికారులతో ఎవ

(మిగతా 3 వ పేజీలో)



ఆంధ్రప్రదేశ్‌లో పాక్ గూఢచారుల చర్యలు

శాసనమండలిలో సభ్యుల ప్రశ్నల వర్షం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4 : ఆంధ్రప్రదేశ్‌లో పాకిస్తాన్ గూడచారుల కార్యకలాపాలు గురించి ఇవ్వాళ శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రముఖంగా చర్చకు వచ్చింది.

శ్రీ కె. రోశయ్య అడిగిన ప్రశ్నకు అంతరంగిక శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి రాయుడు సమాధానమిస్తూ, సయ్యద్ తరీక్ మహమూద్ అనే వ్యక్తిని జనవరి 29 న అరెస్టు చేయడం జరిగిందని, దర్యాప్తు చేయబడిందని తెలిపారు.

ఇక్రమ్ ఆలీ దావూదీ అనే వ్యక్తి ఉత్తర ప్రదేశ్ నుంచి ఇక్కడకు రాగా అతని అనుచరులు ఖాజా మజీతుల్లా, నజముల్లా, హుస్సేన్ సాదిక్ ప్రభృతులతోపాటు అరెస్టు చేయబడినట్లు మంత్రి తెలియజేశారు.

దావూదీ ఇక్కడకురాగానే పడంతులు వ్యాప్తి చేయడం ప్రారంభించాడని, స్థిర విరాసాదికి సంబంధించిన పత్రికి సర్టిఫికెట్‌లు సంపాదించడం ప్రారంభించాడని ఆయన తెలిపారు.

మంత్రి ఇచ్చిన సమాధానం పట్ల ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహావేశం చెంది ఉప ప్రశ్నలతో ముంచెత్తివేశారు. ఆంధ్రప్రదేశ్ మొత్తానికి సమాచారం అడుగగా హైదరాబాద్‌కు మాత్రమే సమాచారం పరిమితం చేసినందుకు వారు విమర్శించారు.

శ్రీ వై. సి. రంగారెడ్డి (జనసంఘం) హైదరాబాద్ పాకిస్తానీ గూడచారి కేంద్రంగా తయారైనదనే ఆరోపణలు ప్రభుత్వ దృష్టికి వచ్చినవా ?

మంత్రి : లేలు.

శ్రీ జాపూడి యజ్ఞనారాయణ (జనసంఘం) : అరెస్టు చేయబడినవారు పాక్ జాతీయులా ?

శ్రీ డి. ఎస్. పి. రెడ్డి (జనసంఘం): గూడచారులు అనుసరించిన కార్యకలాపాలు ఏ రీతిలో జరిగాయి ?

శ్రీ గౌతు అచ్చన్న : ఇక్కడ సమాచారం లేదు, ఇది అంతరంగిక శాఖా ? వంతగాడి శాఖా ?

మంత్రి : ఇక్కడి గూడచారులు కొంత మంది పాకిస్తానీ జాతీయులకు స్థిరనివాసం తెలిపే సర్టిఫికెట్లు సంపాదిస్తున్నారు.

శ్రీ వి. రామారావు (జనసంఘం) : గూడచారి కార్యకలాపాలు నడిపిన వారికి ఇక్కడి బంధువు లెవరో ఆరా తీశారా ? సర్టిఫికెట్లు సంపాదించడానికి తోడైన వారిని గురించి కూడా దర్యాప్తు చేశారా ?

శ్రీ గౌతు అచ్చన్న : గూడచారుల పుట్టు పూర్వోత్తరాలను ప్రభుత్వం సంపాదించలేక పోతే 'ఉష్ట్రపక్షి'వలె ఎందుకు ప్రభుత్వం?

శ్రీ వై. వి. కృష్ణారావు (కమ్యూనిస్టు): గూడచారిగా పనిచేసినవారు ఇక్కడ ఏమి ఉద్యోగంలో తెలుసుకోవలసిన బాధ్యత ప్రభుత్వానిది.

గూడచారులకు పెళ్లి అయినదో లేదో పిల్లలు వున్నారో లేదో తెలుసుకోవడం ఎలా అని మంత్రి చెప్పే సమాధానం చాలా అధ్వాన రీతిలోనే వున్నది. అన్ని విధాలా ప్రభుత్వం వద్ద సమాచారం వుండాలి.

శ్రీ జాపూడి యజ్ఞనారాయణ (జనసంఘం): ప్రభుత్వం నివేదికలు సంపాదించే విషయాన్ని తేలికగా తీసుకోగూడదు. గూడచారులు ఎవరినుండిసర్టిఫికెట్లు తీసుకున్నారు? సర్టిఫికెట్లు ఇచ్చిన వారి పుట్టు పూర్వోత్తరాలు కూడా సేకరించాలి.

మంత్రి : పాకిస్తాన్‌నుండి వచ్చినవారు ఇక్కడ దొంగ సర్టిఫికెట్లతో చెలామణీ అవడానికి కూడా కృషి చేశారు.

గూడచారిపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం కొన్ని నేరాలు మోపిందని, అతనిని అక్కడికి పంపమని, నిగిలిన వారిని జైలులోనే విడుదల చేశామని, వారిపై విచారణ జరుగుతున్నదని మంత్రి తెలిపారు.

మంత్రి సమాధానంతో సభ్యులు సంతృప్తి చెందలేదు. ఈ సందర్భంలో సమగ్ర సమాచారం సభ ముందు వుంచవలసిందిగా అధ్యక్షులు శ్రీ తోట రామస్వామి మంత్రిని ఆదేశించారు.

(ప్రజా శ్రేయస్సు దృష్ట్యా కొన్ని మాటలు బయటపెట్టడాలపని మంత్రిఅన్నారు. సభ ముందు పెట్టడానికి వీల్లేని సమాచారం అందబేయాలని శ్రీరామస్వామి కోరారు.

గ్రామా లన్నింటికి 2, 3 ఏళ్లలో మంచి నీటి సౌకర్యం

శాసన సభలో మంత్రి పోచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 4: ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామాలకు రెండుమూడేళ్లలో తగిన మంచినీటి సరఫరా ఏర్పాట్లు జరుగుతాయని, పంచాయితీరాజ్యశాఖామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి నేడు రాష్ట్ర శాసనసభలో తెలియజేశారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఈ వివరాలు చెప్పారు.

రాష్ట్రంలో గల 54,145 గ్రామాలలో 7,555 గ్రామాలకు మంచి నీటి సౌకర్యం అసలే లేదని, 8,594 గ్రామాలకు కొంతవరకు మంచినీటి సౌకర్యం వున్నదని 37,996 గ్రామాలకు తగిన సౌకర్యాలు వున్నాయని మంత్రి వివరించారు.

పంచాయతీరాజ్ వ్యవస్థపై ఉన్నతాధికార సంఘం నివేదిక కోసం రాష్ట్రప్రభుత్వం సిద్ధం

శాసనసభలో మంత్రి జనాబు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 4 : పంచాయితీ రాజ్యకు సంబంధించిన వివిధ సమస్యల పరిశీలనకు ప్రభుత్వం నియమించిన పునర్విచారణ సంఘం నివేదిక ఆగస్టులోగాని, సెప్టెంబర్‌లోగాని ప్రభుత్వానికి అందగలదనీ, శాసన సభ ప్రస్తుత సమావేశ సమయంలో అందదనీ పంచాయితీరాజ్య శాఖామంత్రి శ్రీ టి.హయగ్రీవాచారి నేడు శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

పంచాయితీ సమితులకు, జిల్లాపరిషత్‌లకు ప్రత్యక్ష ఎన్నికలను నిర్వహించే ప్రతిపాదన ఏదైనా ప్రస్తుత పరిశీలనలో వున్నదా అని శ్రీ ఎం. నాగిరెడ్డి, శ్రీ వంక సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ హయగ్రీవాచారి జవాబిస్తూ పంచాయితీరాజ్య పై పునర్విచారణ సంఘ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నదనీ, పంచాయితీరాజ్య సంస్థల ఎన్నికలకు అవసరంలేనట్లయితే పద్ధతిపై ప్రభుత్వం ఇంత వరకు నిర్ణయం ఏదీ తీసుకోలేదని చెప్పారు. అయితే ఈ ఎన్నికల పద్ధతిలో మార్పులపై ప్రభుత్వానికి చాలా సూచనలు వచ్చాయన్నారు.

ప్రత్యక్ష ఎన్నికలు, లేదా పరోక్ష ఎన్నికలు వేటిని పేడతారో మంత్రి వ్యక్తిగత అభిప్రాయం ఏమిటని శ్రీ సి. వి. కె. రావు అడుగగా, ఉన్నతాధికార సంఘం నివేదిక రానున్నదనీ తమ వ్యక్తిగత అభిప్రాయాలు అవసరమని మంత్రి బదులు చెప్పారు.

వెంగళ్రావు సంఘం సిఫార్సులు ఎందుకు అమలు చేయలేదు. పరో సంఘం అవసరం ఎందుకు వచ్చిందని శ్రీ జనార్దనరెడ్డి ప్రశ్నించారు.

మంత్రి జవాబిస్తూ వెంగళరావు సంఘాన్ని శాసనసభ కాంగ్రెసు పార్టీ ఏర్పాటు చేసిందని ఆ సంఘం తమ నివేదికను పార్టీకి ఇచ్చింది కాని ఆ నివేదిక ప్రభుత్వానికి అందలేదని అన్నారు. పంచాయితీరాజ్య వ్యవస్థపై సభ్యులు పలువురు అనేక విషయాలను గురించి ప్రశ్నించినందువలన ప్రభుత్వం పునర్విచారణ సంఘాన్ని నియమించిందన్నారు. వెంగళ్రావు సంఘం ప్రభుత్వం నియమించిన సంఘం కానీ, పునర్విచారణ సంఘాన్ని ప్రభుత్వం నియమించిందనీ ఆయన స్పష్టం చేశారు. సమితుల పరిషత్తుల అధ్యక్షులు తమ అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారన్నకారణంగా వారి అధికారాలను తగ్గించి, వాటిని పరిషత్ కార్యదర్శులకు, బి. డి. ఒ. లకు ఇచ్చారు కాని, పరిషత్ కార్యదర్శి బి. డి. ఒ. లపై కాని జెడ్పియల్ రిపోర్టులను పరిషత్, సమితుల అధ్యక్షులకు వ్రాస్తున్నందున ఉద్యోగులు అధ్యక్షులను కాదని ఎలా అనగలరని శ్రీ ఎం. నాగిరెడ్డి వ్యక్తీంచారు. మంత్రి జవాబిస్తూ ఈ ప్రయోగంవల్ల కలిగే అనుభవాన్నిబట్టి తర్వాత ఏదో ఒకటి చేయవచ్చునని అన్నారు.

పంచాయితీ సమితులను రద్దు చేయుటకు గాని, పునర్వ్యవస్థీకరించుటకుగాని ఏదైనా ప్రతిపాదన ప్రభుత్వాలోచనలో ఉన్నదా అని శ్రీయుతులు ఎం. నాగిరెడ్డి, వంక సత్యనారాయణ ప్రభృతులు ప్రశ్నించగా ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని మంత్రి శ్రీ హయగ్రీవాచారి బదులు చెప్పారు.

అమెరికా దూత కానల్లీ ఢాకా నుంచి ఢిల్లీ రాక

నేడే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో చర్చలు

న్యూఢిల్లీ, జూలై 4 : అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక ప్రతినిధి జాన్ కానల్లీ ఢాకా నుంచి నేరుక్కడకు వచ్చారు. ఆయన రేపు సిమ్లా వెళ్లి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో సంభాషణలు జరుపుతారు.

శ్రీ కానల్లీ విమానాశ్రయంలో పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీమతి ఇందిరాగాంధితోను, ఇతర మంత్రులతోను సంభాషణలు జరపాలని ఆసక్తితో వున్నానని చెప్పారు.

భారత్‌కు అమెరికా సహాయం పునరుద్ధరించే విషయమై చర్చిస్తారా అని విలేఖరుల ప్రశ్నించగా ఈ విషయమై తానేమీ చెప్పదలచలేదని, రేపు పత్రికా గోష్ఠిలో మాట్లాడతానని ఆయన సమాధానం చెప్పారు.

కానల్లీ భారతదేశంలో రెండు రోజులుంటారు. ఈలోగా ఢాకాలో రెండు రోజులుండి బంగ్లాదేశ్ నాయకులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు సమాచారం చేరింది.

ఢాకా విమానాశ్రయంలో కానల్లీకి బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబ్దుస్ సమద్ వీడ్కోలు చెప్పారు.

ఢాకా నుంచి కానల్లీ ప్రత్యేక విమానంలో లుక్కడుకు వచ్చారు. విమానాశ్రయంలో ఆయనకు భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, అమెరికా రాయబారి శ్రీ కెనెత్ కీటింగ్, వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ ఎల్. కె. ఝా ప్రభృతులు స్వాగతం చెప్పారు.

నేటి సాయంత్రం స్వరణ్‌సింగ్, కానల్లీలు సంభాషణలు జరుపుతారు. ఆ తర్వాత ఆలస్యం ఉపరాష్ట్రపతి జి. ఎస. పఠక్‌ను, ఆర్థిక మంత్రి వై. బి. చవాన్‌ను కలుసుకుంటారు.

రేపు ఉదయం సిమ్లా వెళ్లి శ్రీమతి గాంధితో చర్చలు జరిపి మధ్యాహ్నం ఢిల్లీకి తిరిగి వచ్చి రాజఘాట్, శాంతివనం, ఎర్రకోటలను ఆయన సందర్శిస్తారు.

శ్రీ కానల్లీ

సంబంధాల మెరుగుకు కోసలీ కృషి

న్యూఢిల్లీ, జూలై 4 : భారత్—అమెరికా సంబంధాలను గురించి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోను, యితర మంత్రులు అధికారులతోను చర్చలు జరుపడానికి అమెరికా అధ్యక్షుడు నిక్సన్ వ్యక్తిగత ప్రతినిధి శ్రీ జాన్ కోసలీ నేటి సాయంత్రం ఇక్కడకు రానున్నారు.

శ్రీ కోసలీ యాత్ర గురించి తొలిసారిగా ప్రకటించినప్పుడు అమెరికా దానికి విశేష ప్రాముఖ్యమిచ్చింది. అయితే అమెరికన్ దవుత్య ప్రతినిధులు ప్రైవేటు సంభాషణలో ఇటీవలి రోజుల్లో ఆయన రాక ప్రాముఖ్యాన్ని తగ్గించి మాట్లాడడం కనిపిస్తున్నదని న్యూఢిల్లీలోని కొన్ని పాశ్చాత్య దేశాల దవుత్య ప్రతినిధులు చెప్పారు.

భారత్, పాకిస్తాన్ మధ్య సిమ్లాలో ఒప్పందం కుదిరిన తర్వాత శ్రీ కోసలీ యిక్కడకు రావడం జరుగుతున్నదని న్యూఢిల్లీలోని పరిశీలకులు పేర్కొన్నారు. ఈ ఒప్పందం ఫలితంగా ఉపఖండం వ్యవహారాలలో బయటివారి ముఖ్యంగా అగ్రరాజ్యాల జోక్యం తగ్గడం ఆమాటకొస్తే తొలగడం జరుగుతుంది.

గత సంవత్సరం భారత్—పాకిస్తాన్‌లమధ్య 14 రోజులపాటు జరిగిన యుద్ధానికి ముందు, యుద్ధ కాలంలోను శ్రీ నిక్సన్ అనుసరించిన విధానంవల్ల భారత్—అమెరికా సంబంధాలు వినాశకరమైన మలుపు తిరిగాయి. ఆ తర్వాత అమెరికా అధ్యక్షుని దూత భారత్‌కు రావడం యిదే ప్రథమం.

యుద్ధానంతరము, ఈ సంవత్సరం ఆరంభంలోను భారత్‌తో "సంభాషణ" గురించి వాషింగ్టన్‌లో కొంత ప్రస్తావన జరిగిందిగాని అది రూపందరించలేదు.

ఆర్థిక సహాయం అవసరం గనుక, భారత దేశమే ముందుగా అమెరికా వద్దకు వస్తుందని అమెరికా ఆశించినట్లు కనిపిస్తున్నది. అయితే భారత్ అలాంటి ప్రయత్నమేమీ చెయ్యక పోవడం అమెరికన్ అధికారులను, ప్రభుత్వాన్ని చకితం చేసింది.

భారత్‌కు సహాయం పునరుద్ధరణ విషయాన్ని అమెరికన్ ప్రభుత్వం నిరంతరం సమీక్షిస్తూనే వున్నదని శ్రీ కోసలీ ఢాకాలో చెప్పారు. ఆయన యిక్కడకు వచ్చి అమెరికా విధానాన్ని వివరించి, సామరస్యం కుదుర్చుకొనడానికి ప్రయత్నించవచ్చునని యిక్కడ విశ్వసించబడుతున్నది.

ఉత్తర, దక్షిణ కొరియాల విలీన ఒప్పందం

సియోల్, జూలై 4: ఉత్తర దక్షిణ కొరియాల విలీనంపై ఉభయ దేశాల సభ్య అంగీకారం కుదిరింది.

ఈ రెండు దేశాల మధ్య రెండు దశాబ్దాలుగా శత్రుత్వం కొనసాగుతున్నది. ఉత్తర, దక్షిణ కొరియాల మధ్య అంగీకారం కుదిరినట్లు నేడు వెలువడిన ప్రకటనలో [illegible] పరిశీలకులకు ఆశ్చర్యం కలిగించింది.

రెండు దేశాల విలీనానికి ఏదో జోక్యం లేకుండా తామే స్వయంప్రతిపత్తి ద్వారా శాంతి యుతంగా సమస్యలను పరిష్కరించేలా నాయకులు నిర్ణయించుకున్నారు. గత వారంలో జరిగిన రహస్య సమావేశాలలో ఈ ఒప్పందం కుదిరింది.

ఒకరిపై ఒకరు [illegible] యుద్ధానికి దిగరాదని ఉభయులు [illegible] పై [illegible] తాలు [illegible] దాదాపు [illegible] పరిశీలకులు [illegible] తెలియజేశారు.

విద్యావిషయము

గుంటూరులో బాలానంద కేంద్రం (రిజిస్టర్డు) పాత గుంటూరు శాఖ
శ్రీ వెంకటేశ్వర విద్యామందిర్
(ప్రైమరీ, ప్రైమరీ, 1 నుండి 5 తరగతులు)
ప్రారంభోత్సవం
5—7—1972
జిల్లాయం వద్ద, శ్రీ దేవిరాజు వెంకట్రావు పంతులుగారి భవనములో

హోమియోపాతి వైద్య విద్యాలయము
తెలుగులో సమర్థవంతమైన పాన్షలీ బ్యూక్ యువబడును.
ప్రాస్పెక్టస్ కొరకు మాకు వ్రాయండి
ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపాత్స్
27—1—24 ఏలూరురోడ్
గవర్నరుపేట, విజయవాడ—2

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల శాఖ; రహదార్లు మరియు భవనముల శాఖ

టెండరు నోటీసు నెం. 6/D4/72—73

ఈ దిగువ పేర్కొనబడిన పనికి ఎల్.సి.బి. కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరింటెండింగు ఇంజినీరు, రహదార్లు మరియు భవనములశాఖ, కాకినాడ వారిచే కీలువేసిన టెండర్లు నమోదు చేయబడిన పని కెదురుగా సూచించిన తరగతులకు చెందిన కంట్రాక్టర్లవద్ద నుండి మరియు పేరుపొందిన కంపెనీ వద్ద నుండి తి. 10—8—72 సాయంత్రం 3 గంటల వరకు తీసుకొనబడును. అదే రోజున సా. 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రదేశము సొమ్ము	ధరావత్తు సొమ్ము	పని కాలపరిమితి	టెండరు పెడ్యూలు ఖరీదు సొమ్ము	పనిలో అర్హతకు కావలసిన కనీస అనుభవపు సొమ్ము	టెండరు తెరువు తేదీ
1.	మెయిన్ వర్క్ :— మద్రాసు— కలకత్తా రోడ్డు కి.మీ.721 నుండి 751 (మైలు 424/0 నుండి 443/0) వరకు వెడల్పు చేయుటకు, గట్టిపరచుటకు. సబ్‌వర్క్:— బి.టి. మెకడమ్ మరియు అస్ఫాల్టిక్ కాంక్రీటు రోడ్డు వేయుటకు. (By hot mix Process)	రూ. 74,800/—	మద్రాసు ఇంజినీరు, పి. డబ్లు. డి. (రోడ్స్ అండ్ బ్రిడ్జెస్) బిల్డింగ్స్, ఆనకట్టలు	రూ. 103/—	కాంట్రాక్టు సంస్థలు.	మొదటి తరగతి కంట్రాక్టర్లు.

టెండరు పత్రములు కొరకు దరఖాస్తులు శ్రీ సూపరింటెండింగు ఇంజినీరు, పి.డబ్ల్యు.డి., రహదార్లు భవనముల శాఖ, కాకినాడ వారికి పంపుచు వాటితోపాటు చలాను, నిర్దేశించబడిన మొత్తమునకు "పి. డబ్ల్యు. డి. 111 అదర్ రిమిటెన్సు" జమకు పైన పేర్కొనబడిన ఆయా మొత్తము మీద ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారికి జమచేసి వాటితో సమోదు చేయబడిన ధృవపత్రముల నకలు పంపుచు తేది 31—7—72 సాయంత్రము 5 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు తి. 1—8—72 నుండి 5—8—72 వరకు శ్రీ సూపరింటెండింగు ఇంజినీరు, పి.డబ్ల్యు.డి., రహదార్లు మరియు భవనములశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారునుండి పొందవచ్చును.

శ్రీ సూపరింటెండింగు ఇంజినీరువారు ఏ కారణమునైనను తగిన విధముగా నిరూపించవలసినదిగా లేకయే, తన ఇష్టమును బట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రము కొరకు జమచేసిన సొమ్ము వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

(సం) పి. వెంకన్న,
సూపరింటెండింగు ఇంజినీరు, రహదార్లు భవనముల శాఖ, ఇన్‌వార్టి, కాకినాడ సర్కిలు, కాకినాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ హెల్తు మరియు మునిసిపల్ ఇంజనీరింగు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈదిగువ పనులకు ఎల్.ఎస్. కాంట్రాక్టుమీద వేరువేరు సీల్డు టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) తూర్పు సర్కిల్, అరండల్‌పేట, 3వ లైను, గుంటూరు—2 వారిచే ఈ దిగువ నుదహరించిన తేదీలలో మ. 3 గం. వరకు తీసుకొని, అదే రోజు మ. 3—30 గంటలకు తెరువబడును.

2) టెండరు డాక్యుమెంటు ధరఖాస్తులమీద సూపరింటెండింగ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు), తూర్పు సర్కిల్, అరండల్‌పేట, 3వ లైను, గుంటూరు—2 నుండి పొందవచ్చును. షెడ్యూలు ఖరీదు పైనుదహరించిన ప్రకారం (తిరిగి యివ్వబడదు) ఏ సబ్‌ట్రెజరీ, స్టేట్ బ్యాంకు, రిజర్వు బ్యాంకులలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (పబ్లిక్ హెల్తు) తిరుపతి పి.డబ్ల్యు.డి. (తి.ఎ.ఎస్. అకౌంటు నెం.) క్రింద చెల్లించి, సదరు ట్రెజరీ చలాను ధరఖాస్తుతో జతపరచి పంపవలెను. మనీ ఆర్డర్లు, చెక్కులు అంగీకరింపబడవు.

3) టెండరు షెడ్యూలుకుగాను వేరు ధరఖాస్తులు క్రింద నుదహరించిన తేదీతరువాత ఇందిన సాధారణముగా పరిశీలించడం జరుగదు.

నెం.	పనిపేరు	కాంట్రాక్టు సొమ్ము	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు చేరు కడపటి తేదీ	షెడ్యూలు తిరిగి యివ్వబడు తేదీ	టెండరు తెరువు తేదీ	పని పూర్తి చేయు కాలం
1.	నెల్లూరు డ్రయినేజీ స్కీముకు గాను ఆప్రిడేవర్ పాండులు కట్టుటకు.	ఎల్. ఎస్. 3008	రూ. 36	రూ. 20.7.72	12.7.72	10.8.72	తరు వాతి వెలలు
2.	నెల్లూరు డ్రయినేజీగాను మాయేజిపరం పీర్పాటు చేయుటకు.	ఎల్. ఎస్ 2532	36	20.7.72	12.7.72	10.8.72	ఆరు వెలలు

4) టెండరు డాక్యుమెంటు పోస్టుద్వారా పంపబడును. దాని కారణముచే గాని తదితర ఆలస్యములకు లేదా డాక్యుమెంటులు ధరఖాస్తుదారుకు సకాలములో చేరకపోయినందుకు డిపార్టుమెంటు బాధ్యత వహించదు. అందువల్ల టెండరు పెట్టుదలచిన వారు తమ ధరఖాస్తులను తగినంతముందుగా పంపవలెను.

5) టెండరు డిపార్టుమెంటువారు సవ్రలు చేసిన నిర్దేశిత ఫారములలోనే డాలు చేయవలెను. వాటిని సీలు చేసిన కవరులో పెట్టి కవరుపైన పని పేరు టెండరు నెంబరు తేదీ తెలుపుతూ "టెండరు" అని వ్రాసి పంపవలెను. మనిఆర్డరు చెక్కులు ధరావత్తు సొమ్ము క్రింద అంగీకరింపబడవు. ధరావత్తు సొమ్ము (ట్రెజరీ చలాను లేక డిమాండ్ డ్రాఫ్టు రూపమున చెల్లించి జతపరచవలెను.

6) డిపార్టుమెంటు నోటీసులో నిర్దేశింపబడిన క్యూ(పరామర్శ తృప్తికరముగా పని చేయుటకు గాను పైనుదహరించిన ధరావత్తు సొమ్ముగాక 7½% (మొత్తము పని విలువ మీద) తదుపరి ధరావత్తు సొమ్ము (క్రింద నిర్దేశింపబడిన టెండరుదార్ల వరుస బిలు నుండి మినహాయింపు చేయబడును.

7) పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు డిపార్టుమెంటువారివద్ద ఇతరులు రిజిస్టరు కాని టెండరుదారులు జి. ఒ. ఎం. ఎస్. నెం. 1077 తేది 10—7—67 లో పేర్కొనబడిన రీతిన రిజిస్టరు చేయించుకొనవలెను.

8) ఏ టెండరు గాని అన్ని టెండర్లు గాని నిరాకరించుటకు టెండరుదారుగాని పూర్తిగా గాని అంగీకరించుటకు గుంటూరు పబ్లిక్ హెల్తు సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి హక్కు గలదు.

(సం) పి. సుధాకర్ రాజు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
పబ్లిక్ హెల్తు, తూర్పు సర్కిల్,
గుంటూరు—2.

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

టూటికోరిన్ మరియు తిరునల్వేలి యందు వుడ్ అండ్ ఫర్నిచర్ గిడ్డంగులు నిర్మించు సందర్భమున ట్రస్ మరియు ట్రస్ విభాగములు కన్నయి చేయుటకై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, వుడ్ స్టోరేజి డివిజన్, సి.పి.డబ్ల్యు.డి., 'శాస్త్రిభవన్', మద్రాసు—6 వారికి తేది 10—7—72 వరకు సీల్డు టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. ఎస్టిమేటు ఖరీదు రు. 59,700. టెండరు ఫారము ఖరీదు ఒకటికి రు. 5 మరియు సేల్సు టాక్సు చెల్లించి, సదరు ఫారములు తేది 7—7—72 వరకు పొందవచ్చును. పూర్తి వివరములకు తేది 28—6—72 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరదగినది.

davp 635(521)/72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అనకాపల్లి, గుంటూరు డివిజను
టెండరు నోటీసు

ఈ దిగువ సంతకము దారుని చే ది 24—7—72 మధ్యాహ్నము 2 గంటలలోగా క్రింద వివరింపబడిన బాక్సును వైరును సప్లయినియుటకు సీలువేసిన టెండర్లు కోరడమైనది.

వివరము:— జి.యు. బాక్సు వైరు 12 గేజి 2 స్క్వేర్ 0:91మి., 1.22మి. 4పాయింట్సు 14 గేజి వాక్సులు.

పరిమాణము—సుమారు 10 మెట్రిక్ టన్నులు.

పర 50 కె.జి. లకు కోరడమైనది. ఎన్నికయిన టెండరుదారుడు తి 15—3—72 లోగా సరఫరాను పూర్తిచేసి స్వాధీనపరచవలయును. నడక లేదా సైకిళ్ల కొరకు 24—7—72 తేది మధ్యాహ్నం 2 గంటలలోగా స్వయముగా గాని, పోస్టుద్వారా గాని ఈ దరఖాస్తు చేయవలెను.

(సం) యస్ అయ్యరాం,
జిల్లా ఎక్సైజు శాఖాధికారి గుంటూరు.

పారీ & కంపెనీ లిమిటెడ్
టెండరు నోటీసు

మా విశాఖపట్నం గోడౌన్‌నందు "ఉన్నది ఉన్నట్లే ఉన్న చోటనే" అను షరతుపై 3656 బస్తాల తెల్ల పంచదార అమ్మకము నకు సీల్డు టెండర్లు దాఖలు చేయగోరబడుచున్నవి. ఈ స్టాకులు 3 లాట్లుగా విభాగింపబడినవి.

1 వ లాట్ — 1956 బస్తాలు — మంచి స్థితిలో నున్నది.
2 వ లాట్ — 1340 బస్తాలు — కొంత భాగం పాడైనది.
3 వ లాట్ — 360 బస్తాలు — పూర్తిగా పాడైనది.

ఆఫర్లు నిర్ణీత ఫారములో, టెండరు షరతులు మరియు నిబంధనల చేరకు పంపు కొనవలెను. ఈ ఫారములు ఉచితముగా మా వద్దనుండిగాని, లేక మెసర్స్ పారీ & కంపెనీ లిమిటెడ్, మునిసిపల్ డిస్పెన్సరీ, వెనుక వైపు, పార్టర్‌పేట, పోస్టు బాక్సు నెం: 14, విశాఖపట్నం వారి నుండి గాని పొందవచ్చును. ఇట్టి టెండరు ఆఫరు సీల్డు కవరులో సదరు కవర్లమీద "విశాఖపట్నం వద్ద తెల్ల పంచదార అమ్మకము" అని వ్రాసి పైన తెలుపబడిన అడ్రసుకు పంపివేయవలె, అట్టి టెండర్లు 1972 జూలై 20వ తేదీ సా. 3 గంటల వరకు అందుకొని ఆలోచింపబడును.

మెసర్స్ పారీ & కంపెనీ లిమిటెడ్,
ఎస్. & టి. డిపార్టుమెంటు,
పోస్టు బాక్సు నెం: 12, మద్రాసు—1.

అదోని ఆర్ట్స్ & సైన్సు కాలేజి,
అదోని.

కన్నడం, తెలుగు, పొలిటికల్ సైన్సు లెక్చరర్లు, ఇంగ్లీషు, తెలుగు, పిజికల్ కెమిస్ట్రీ, పిజిక్సు, బాటనీ, జూఆలజీ బోధించుటకు జూనియర్ లెక్చరర్లు కావలెను. అర్హతగల అభ్యర్థులు (ఎం.ఏ./ఎం.ఎస్‌సి. 50% మార్కులతో 11 వ తరగతి) లేదా పరిశోధనలు కరస్పాండెంట్, అదోని అర్హులు పైన్సు కాలేజి, అదోని వారికి తేది 15—7—1972న లేక అంతకు ముందుగా దరఖాస్తులు పంపవలెను. మరియు ఇందుకు కాపీని సరాసరి రిజిస్ట్రార్, శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతి వారికి పంపగోరబడినది. ఇంటర్వ్యూకు పిలువబడిన అభ్యర్థులు లేదా స్వంత ఖర్చులతో హెడ్ క్వార్టర్ కమిటీ యొక్క హాజరు కావలెను.

కరస్పాండెంట్.

EDUCATIONAL

ఆంధ్రా యూనివర్శిటీ
నోటిఫికేషన్

ఈ యూనివర్శిటీ కాలేజీలు తేది 1 జూలై 1972 వ తేదీనాడు తెరువబడును. ఈ కాలేజీలలోని ఇంజనీరింగ్, టెక్నాలజీ, మరియు ఫార్మసీ కోర్సులందు ప్రవేశము పొందుటకై నిర్ణీత ఫారములలో దరఖాస్తులను ఆయా ప్రిన్సిపాళ్లకు 1972 జూలై 15 వ తేదీన లేక అంతకుముందుగా చేరునట్లు పంపవలెను. ఒక్కొక్క కోర్సునకు విడివిడిగాను వేరువేరుగాను, దరఖాస్తు ఫారములను అందుకు నిర్ణయించిన వేరువేరు రిజిస్ట్రేషన్ ఫీజుతో పంపవలెను. పోస్టుద్వారా పంపబడు అభ్యర్థనలను, ఒక్కొక్క కోర్సునకు విడివిడిగాను పంపవలెను. ఇట్టి ఒక్కొక్క అభ్యర్థనలో స్పష్ట అడ్రసు, మరియు బంగ్లాదేశ్ స్టాంపుతో సహా 40 పైసలు స్టాంపులుగల (10' × 4" సైజు) కవరును జతపర్చి పంపవలెను.

బోధింపబడు కోర్సులు:—

1. ఏ. యు. కాలేజి ఆఫ్ ఇంజనీరింగ్.
   (i) బి.ఇ: సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ మరియు మెకానికల్—మెరైన్ ఇంజనీరింగు.
   (ii) ఎం.ఇ: సివిల్, ఎలక్ట్రికల్, మెకానికల్, మరియు మెకానికల్ మెరైన్ ఇంజనీరింగ్.
   (iii) బి.టెక్: కెమికల్ ఇంజనీరింగ్.
   (iv) ఎం.టెక్: కెమికల్ ఇంజనీరింగ్.
   (v) ఎం.ఎస్సి: మినరల్ ప్రాసెస్ ఇంజనీరింగ్.
2. యూనివర్శిటీ కాలేజెస్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ:—
   (i) బి. ఫార్మ్, (ii) ఎం. ఫార్మ్.

రిసర్చి పనులు పైన తెలుపబడిన కోర్సులకు పి.హెచ్.డి. డిగ్రీయేతర మంజూరుగలవు.

ఇష్టపడి పోస్టులలో పరిమితమైన వసతి మాత్రమే గలదు.

(విన్సిపాల్,
ఏ. యు. కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్.
రనవు పాలెం పోస్టు.
విశాఖపట్నం—13.

(విన్సిపాల్,
ఏ. యు. కాలేజ్ ఆఫ్ సైన్సు అండ్ టెక్నాలజీ.
విశాఖపట్నం—3.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
(రహదార్లు—భవనములు)
టెండరు నోటీసు నెం. D4/72 తేది 16-6-72

నీలువేసిన టెండర్లు నమోదు కాబడిన 1, 2 మరియు 3 వ తరగతి కంట్రాక్టర్ల నుండి పేరు పొందిన ఫర్మ్‌లనుండి క్రింద తెలుపబడిన పనికి ఎల్.సి.బి. కాంట్రాక్టు పద్ధతిపై రహదార్లు భవనముల శాఖ, విశాఖపట్టణము సర్కిలు, విశాఖపట్నం సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు తి. 10—8—72 మధ్యాహ్నము 3 గం. వరకు తీసుకొనబడును. మరియు అదే రోజున మధ్యాహ్నము 3—30 గం. లకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	ప్రదేశపు సొమ్ము	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు సొమ్ము	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు చేరు కడపటి తేదీ	టెండరు షెడ్యూలు తిరిగి యివ్వబడు తేదీ	టెండరు తెరువు తేదీ	పని పూర్తి చేయు కాలం
1.	గరివిడి గర్బాం రోడ్డు కి.మీ. 0.00 నుండి 8.00 వరకు ఇంప్రూవ్‌మెంట్సు చేయుటకు.	8700	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఆర్ అండ్ బి శ్రీకాకుళము.	72.10	12			
2.	గరివిడి గర్బాం రోడ్డు కి.మీ. 8.00 నుండి 16.00 వరకు ఇంప్రూవ్‌మెంట్సు చేయుటకు.	8700	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, శ్రీకాకుళము	72.10	12			

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) విశాఖపట్నం సర్కిలు, విశాఖపట్టణము వారికి టెండరు షెడ్యూళ్ల ఖరీదును పి.డబ్ల్యు.డి.—111 అదర్ రెమిటెన్సు పైన తెలియపరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్. అండ్ బి.) వారి ఖాతాకు చెల్లించిన చలానాలో జతపర్చి రిజిస్టేషన్ బుజువులో నవా 1—8—72 వ తేదికి పంపవలెను.

టెండరు షెడ్యూళ్లు 3—8—72 నుండి 5—8—72 వ వరకు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్. అండ్ బి.) విశాఖపట్టణము ఆఫీసు పని చేయు కాలములో పొందవచ్చును. ఏ కారణము తెలుపకుండగానే ఏ ఒక్కటి గాని అన్ని టెండర్లుగాని రద్దు చేయుటకు సూపరింటెండింగు ఇంజనీయరు వారికి హక్కు కలదు.

షెడ్యూళ్ల ఖరీదు ఎట్టి పరిస్థితులలోను తిరిగి ఇవ్వబడదు. టెండరు షెడ్యూళ్లు పోస్టు ద్వారా పంపబడవు.

(సం) పి. ఎతిరాజులు,
సూపరింటెండింగు ఇంజనీయరు,
రహదార్లు భవనముల శాఖ, విశాఖపట్టణము.

విజయవాడలో రెండు
జూనియర్ కళాశాలలు

ప్రభుత్వానికి పురప్రముఖుల సమావేశం విజ్ఞప్తి

విజయవాడ, జూలై 4: విజయవాడ నగరంలో జూనియర్ కళాశాల అవసరం ఎక్కువగా వున్నందువల్ల నగరంలో రెండు జూనియర్ కళాశాలలను ప్రారంభించాలని పురప్రముఖుల సమావేశం మొన్న రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఈ సమావేశాన్ని శ్రీ ముక్కామల నాగభూషణం మొన్న సాయంకాలం హైకోర్టు బార్ హాల్‌లో ఏర్పాటు చేశారు. పురప్రముఖులు పలువురు ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. పలువురు విద్యావేత్తలు, రాజకీయ నాయకులు ఇతర ప్రముఖులు హాజరయినారు.

సభ అధ్యక్షులు తమ ప్రసంగంలో గాంధిజీ మునిసిపల్ హైస్కూలును జూనియర్ కళాశాలకు అప్పగించి పురప్రజల కోరికను నెరవేర్చడానికి ప్రభుత్వం సమ్మతిస్తూ ఒక తీర్మానం ఆమోదించాలని, గవర్నర్ పేటలోని సి.టి.ఆర్. జి.ఎం.హెచ్. స్కూలును కూడా అప్పగించడానికి తమకు అభ్యంతరం లేదని చెప్పారు.

శ్రీ ముక్కామల నాగభూషణం తమ ప్రసంగంలో విజయవాడ ప్రభుత్వ కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సును తీసివేస్తున్నందువల్ల ఎక్కడి పిల్లలు చిట్టచివరకు కాలేజీలకు పోవలసి వస్తోందని అందువల్ల నగరంలో జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతో వున్నదని పేర్కొన్నారు.

శ్రీ పాటిబండ్ల మంజరరావు జూనియర్ కళాశాలలుగా మార్చుటకు ఉన్నత పాఠశాలల్లోని 6, 7 తరగతుల విద్యార్థులను సరి అయిన పద్ధతి చూపించడం అవసరమన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కాసూరి ప్రభుత్వ కళాశాలను స్థానిక అవసరాలకు తగ్గట్టుగా రూపొందించాలని సూచించారు.

విజయవాడలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులు కావాలని శ్రీ దాసరి నాగభూషణం కోరారు.

సభవారు ఒక తీర్మానాన్ని ఆమోదిస్తూ గాంధిజీ మునిసిపల్ హైస్కూళ్లలోను, సి. వి. ఆర్. హైస్కూళ్లలోను జూనియర్ కళాశాలల కోసం ఇవ్వడానికి పురప్రముఖుల సంఘం సిద్ధంగా వున్నందువల్ల నగరంలో జూనియర్ కళాశాల అవసరం వున్నందువల్ల రెండు జూనియర్ కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

హైస్కూళ్లలో ఆరవ తరగతులను పెట్టడానికి అనుమతిస్తూ ప్రభుత్వ కళాశాలలో పోస్టు గ్రాడ్యుయేట్ తరగతులను ప్రారంభించాలని సమావేశం కోరింది. ఈ లక్ష్యసాధనకు కృషి చేయడానికి ఈ క్రింది వారితో ఒక సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ ముక్కామల నాగభూషణం (కన్వీనర్) డాక్టర్ గడ్డె పూర్ణచంద్రరావు, శ్రీ నండూరి సాంబశివరావు, శ్రీ రాయపరాపునాయుడు, శ్రీ టి. వెంకటేశ్వరరావు, శ్రీ అనిపిషా, డాక్టర్ బూర్గుల పాలి రామారావు, శ్రీ కె. ఎల్. ఎన్. ప్రసాద్, శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు.

—:o:—

6 వ తేదీన ప్రధాని ఢిల్లీ రాక

సిమ్లా, జూలై 4 : ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మరి రెండు రోజులు ఇక్కడ వుండి ఆరవ తేదీన ఢిల్లీ బయలుదేరి వెళ్లగలరని తెలుస్తోంది. అదే రోజున ఆమె ఢిల్లీలో పత్రికా విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తారు.

అమెరికా అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక దూత శ్రీ జాన్ కాబీ 5వ తేదీన సిమ్లాలో ప్రధానిని కలుసుకుంటారు.

సి. పి. డబ్ల్యు. డి., మద్రాసు

చిత్తూరునందు 5000 ఎం.టి. కపాసిటీ గల ఎస్. జి. జి. నిర్మించు సందర్భమున లోపైనున్న రోడ్లు నిర్మించు పనికై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఫుడ్ స్టోరేజి డివిజన్, సి.పి.డబ్ల్యు.డి., శాస్త్రిభవన్, మద్రాసు—6 వారిచే తేది 10—7—72 వరకు సీల్డు టెండర్లు దాఖలు చేయ గోరడమైనది. ఎస్టిమేటు ఖరీదు రు. 52791. టెండరు ఫారము ఒకటికి రు. 5 మరియు సేల్సు టాక్సు చెల్లించి తేది 7—7—72 వరకు సదరు ఫారములు పొందవచ్చును. పూర్తి వివరములకు తేది 28—6—72 గల ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడగోరడమైనది.

davp 635(549)/72.

సెంట్రల్ ఎక్సైజు అసిస్టెంటు
కలెక్టరు కార్యాలయం
కృష్ణా జిల్లా, ఏ. ఓ. నాగపట్నం
వేలం నోటీసు

తెలుపు (సిల్వర్), బంగారురంగు, మరియు అనేకరంగులకల 30,500 రీల్సు సింథటిక్ యార్న్ (రేడియంట్ యార్న్) 10 జూలై 1972 ఉదయం 11 గంటలకు నాగపట్నం కస్టమ్స్‌హౌస్‌వద్ద బహిరంగ వేలములో విక్రయించబడునని ఇందుమూలముగా తెలుపబడినది. రేడియంట్ యార్న్‌ను తప్పనిసరిగా ఉపయోగించే వారిని మాత్రమే వేలములో అనుమతించెదరు. వేలములో విజయము పొందిన పాటదారుడు, రేడియంట్ యార్న్ ఉపయోగిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ హాండ్‌లూమ్స్ అండ్ టెక్స్‌టైల్స్ వారి నుండి ఒక సర్టిఫికేటును సరుకు డెలివరీ తీసుకొని వెళ్లుటకు ముందుగా దాఖలు చేయవలెను.

వేలమునకు సంబంధించిన యితర వివరము లకు సూపరింటెండెంట్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజు కస్టమ్స్ హౌస్ నాగపట్నం వారి నుండి వేలము రోజున తనికీ చేసుకొనవచ్చును.

davp 532 (32) 72

ఎస్.వి.కే.ఆర్. సైన్సు అండ్ ఆర్ట్సు కాలేజి,
విద్యానగర్, నెల్లూరు జిల్లా.
ప్రవేశములు

ఈ కాలేజి తేది 6—7—1972 నాడు తెరువబడును. X వ తరగతి మరియు ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితములు ప్రకటింపబడిన 10 దినములలోగా, జూనియర్ ఇంటర్మీడియెట్ (ఆర్ట్సు & సైన్సు) బి.ఎస్‌సి (ఎం.పి.సి., సి.పి.జెడ్., బి.జెడ్.సి.,) మరియు బి. ఏ. కోర్సులందు వివిధ రకములైన కోర్సులందు ప్రవేశములు యివ్వబడును. దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్ కావలసినవారు రు. 5/—లకు ఎం. ఒ. ద్వారా ప్రిన్సిపాల్, ఎస్. వి. కే. ఆర్. సైన్సు అండ్ ఆర్ట్సు కాలేజి, విద్యానగర్ (పోస్టు) గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా వారికి పంపి పొందవచ్చును. బాలురకు మరియు బాలికలకు విడి విడిగా హాస్టల్ వసతులు గలవు.

ఎస్. జనార్దనరెడ్డి,
ఫ్రిన్సిపాల్ & కరస్పాండెంట్,
ఎస్.వి.కే.ఆర్. సైన్సు & ఆర్ట్సు కాలేజి,
విద్యానగర్, గూడూరు తాలూకా,
నెల్లూరు జిల్లా. తేది 1—7—72 నాకాడు.

దక్షిణ ఆసియాలో సుస్థిర శాంతికి తోడ్పడే ప్రముఖమైన చర్య

భారత—పాకిస్తాన్ ఒప్పందంపై అమెరికా హర్షం

న్యూయార్క్, జులై 4: భారత— పాకిస్తాన్ ఒప్పందం దక్షిణ ఆసియాలో సుస్థిర శాంతి సాధనకు ఒక ప్రముఖమైన చర్యగా అమెరికా ప్రభుత్వం చిత్త శుద్ధి పూర్వకంగా ప్రకటించింది.

విదేశాంగ శాఖ ప్రతినిధి వార్నెస్ బ్రౌతను ప్రభుత్వం తరపున ఈ ప్రకటన చేస్తూ అమెరికా విదేశాంగ శాఖ ఈ ఒప్పందం పాటూ చూసిందని అన్నారు.

ద్వైపాక్షిక విషయాలపై అధ్యక్షభావితో అమెరికా — భారత్‌ల మధ్య వార్షిక సమీక్షకు పునరుద్ధరణ అవకాశం గలదా ? అని ప్రశ్నించగా వార్షిక చర్చల పునరుద్ధరణ ప్రతిపాదన గురించి తనకేమీ తెలియదని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య సంప్రదింపులకు ఇప్పుడు తగిన సమయం ఏర్పడిందా అని ప్రశ్నించగా, ఆయన సమాధానం ఇవ్వలేదు.

నిక్సన్ ప్రత్యేక దూత కాబోలి భారత ప్రభుత్వముతో ఈ వారంలో జరిపేసంప్రదింపులు ఈ ద్వైపాక్షిక చర్చలకు కిందకు వస్తాయా అని ప్రశ్నించగా, ఆ చర్చలు ఏమిటో నిర్వచించగల స్థితిలో ప్రభుత్వం లేదని ఆయన అన్నారు.

ఉభయ దేశాల మధ్య ఆమోదస్ఫూర్తితో వున్న ప్రధాన సమస్యలపై వున్నతస్థాయిలో సమావేశం జరిపి చర్చించడం గాంధిజీ సమీక్షించి, భవిష్యత్తును గురించి ఆలోచించడం దీని అర్థమైతే, ఈ విషయమై ఇప్పుడు చెప్పడం కష్టమని, అయితే వాషింగ్టన్‌లోను, ఢిల్లీలోను కూడా ఉభయ ప్రభుత్వాల మధ్య ఇప్పటికే సంప్రదింపులు జరుగుతున్నవని ఆయన అన్నారు.

భారత్ - పాక్ ఒప్పందంపై విమర్శలు : స్వరణ్‌సింగ్ ఖండన

న్యూఢిల్లీ, జులై 4 : సిమ్లా చర్చలలో పాకిస్తాన్ అధ్యక్షుడు భుట్టో శాంతిని గురించి చేసిన ప్రకటనలు చిత్తశుద్ధితో చేసినట్లుగా కనిపిస్తున్నవని విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న తన మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు కన్సల్టేటివ్ సంప్రదింపుల సంఘం సమావేశంలో చెప్పినట్లు తెలుస్తున్నది.

ఈ ఒప్పందంలోని ప్రధానమైన అంశాలను శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు. పాకిస్తాన్‌లో గతంలోగల అనుభవం దృష్ట్యా ఈ ఒప్పందం సుస్థిర శాంతికి దారితీయబోదని అనేకమంది అధ్యక్షుడు వాజపేయి, మరి పద్దరు ప్రముఖులు వ్యక్తంచేసిన అపోహలను తొలగించడానికి ఆయన ప్రయత్నించారు.

జనసంఘ నాయకుడు తప్ప మిగతా వారంతా సమావేశంలో సిమ్లా ఒప్పందాన్ని సమర్థించినట్లు తెలుస్తున్నది.

1947లో పాకిస్తాన్ ఆక్రమించుకున్న కాశ్మీర్ భూభాగాలను విడిచిపెట్టేవరకు భారత్ తమ ఆధ్రమాలుకున్న ప్రాంతాలను విడిచిపెట్టేందుకు అంగీకరించి పుండరాదని ఒకభిప్రాయపడిన శ్రీ వాజపేయి, జనతాల్లిన అంశాలకు సమాధానం చెప్పడానికి శ్రీ స్వరణ్ సింగ్ పదే పదే ప్రయత్నం చేసినట్లు తెలుస్తున్నది.

భారత విధానానికి అనుగుణంగానే ఆక్రమిత ప్రాంతాలను వదిలి పెట్టడం జరుగుతోందని పాకిస్తాన్ భూభాగాన్ని ఎంతమాత్రం స్వాధీనంలోవుంచుకోవాలన్న వాంఛ భారత్‌కు లేదనీ, యుద్ధవిరమణ ప్రతిపాదన సమయంలోనే భారత్ ప్రకటించిందని శ్రీ స్వరణ్‌సింగ్‌మరి కొందరు సభ్యులు పేర్కొన్నారు.

శ్రీయుతులు సి. పి. పాండే, సి. జి. వర్దేకర్ (మ. ప్ర.) శిబ్బన్‌యాల సర్వేనా (ఇం) ఎస్. ఎస్. ఆగా, ముల్కా గోవిందరెడ్డి, ఎ. పి. జైన్, బి. ఆర్. భగత్, ఎం.పి.శుక్లా, వి.బి.రాజు, (కా)ఈ ఒప్పందాన్ని సమర్థించారు. వీరిలో చాలామంది శ్రీమతి గాంధి రాజనీతిజ్ఞతను భారత ప్రతినిధివర్గం కృషిని ప్రశంసించారు.

25 సంవత్సరాలపాటు సంఘర్షణలు పరస్పర అనుమాన పరిస్థితులు కొనసాగిన అనంతరం, ఇక్కడ భారత — పాకిస్తాన్ సంబంధాలు ఆశామయమైన నూతన దశలో ప్రవేశిస్తున్నట్లు కనిపిస్తున్నదని వీరు అభిప్రాయపడారు.

భారత— పాకిస్తాన్ సమస్యల

భారత్, ఇరాక్ స్నేహ సంబంధాలు

బాగ్దాద్‌లో రాష్ట్రపతి గిరి అభిభాషణ

బాగ్దాద్, జులై 4 : భారతదేశం ఇరాక్‌ను పట్టిగా బలపరిచే మిత్ర దేశం అని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, నేడు ఇరాక్ ప్రభుత్వానికి ప్రబలకూ హామీ ఇచ్చారు.

భారత రాష్ట్రపతి, యుగోస్లావియా పెదుతూ దారిలో కొద్ది సేపు ఇక్కడ ఆగినప్పుడు ఇరాక్ అధ్యక్షుడు, ఫీల్డ్‌మార్షల్ సయ్యద్ అహమ్మద్ హసన్ అల్‌బకర్. ఇచ్చిన మధ్యాహ్నపు విందు సందర్భంగా మాట్లాడారు.

సత్రిమ ఆసియాలో కొనసాగుతున్న సంక్షోభాన్ని దానికలన శాంతికి ఏర్పడుతున్న ముప్పుపట్ల భారతదేశం జాగ్రత్తగా గమనిస్తున్నదని శ్రీ గిరి అన్నారు.

న్యాయం, సమానత్వం అనే దృఢసూత్రాలపై మా వైఖరి ఆధారపడి ఉన్నది అని ఆయన తెలిపారు. దురాక్రమణ అంతం కావాలనీ, కాందిశీకులను స్వదేశం తిరిగి పంపాలనీ, కోరే మా విధానం, సువిదితం అని ఆయన ప్రకటించారు.

దేశ ఆర్థిక వ్యవస్థలో లుటేవలి చిక్కులను గడవటానికి ఇరాక్ ప్రభుత్వం చేపట్టిన చర్యలలో పూర్తి విజయం చేకూరాలని రాష్ట్రపతి శ్రీ గిరి శుభాకాంక్షలు వ్యక్తం చేశారు.

"మీరు కష్టాలను గట్టెక్కి మీ ప్రజలు మీ మిత్రులు, ఇతోధిక ప్రయోజనాలు పొందగలరు" అని ఆయన తమ ఆకాంక్ష వ్యక్తం చేశారు.

భారత్ కూడా, ఉపఖండంలో లక్షిలాది ప్రజలు స్వస్థలాలనుంచి తరిమివేయబడటం, శాంతికి భంగకరం అయిన సంఘర్షణలవలన ఇరాక్‌వలెనే ఒక ఏడాదిపాటు కడుబాధలకు గురి అయిందని శ్రీ గిరి పేర్కొన్నారు.

"సాధ్యమైన అన్ని విధాల శాంతియుత పరిష్కారానికి కృషిని మేము కొనసాగిస్తున్నాము

భవిష్యత్తు తరాలు భద్రత, అభ్యుదయం సౌభ్రాతృత్వంతో జీవించటానికి తోడ్పడే శాంతి కోసం ప్రయత్నిస్తున్నాము, అని అన్నారు, ఈ ముఖ్య సమస్య గౌరవ ప్రదంగా పరిష్కరించుటకు భారతీయ నాయకులకు సువ్యవస్థావం, కృత నిశ్చయత లేక పోలేదని ఇరాక్ అధ్యక్షునకు భారత రాష్ట్రపతి హామీ ఇచ్చారు.

ఇబంధ విధానాన్ని భారత్ ఇరాక్ దేశాలు రెండూ, గట్టిగా అనుసరిస్తున్నవనీ, శాంతి సహకారాలకు సంబంధించిన ప్రపంచ సమస్యలపై రెండిటికీ అనేక అంశాలలో ఏకాభిప్రాయం ఉందనీ శ్రీ గిరి పేర్కొన్నారు.

బాగ్దాద్ ప్రజలు తమకు చూపిన గౌరవానికి, ఇచ్చిన స్వాగతానికి తమ సంతోషాన్ని వ్యక్తంచేసి తాము ముగ్ధులమైనామ అని పేర్కొన్నారు. దీనిబట్టి భారత్‌పట్ల ఇరాక్ ప్రజలకు ప్రభుత్వానికీ ఎంతటి అభిమానం ఉన్నదో వెల్లడి అవుతున్నదని అన్నారు.

శ్రీ వణుమాళిపై (నామినేటెడ్. ఎం. ఎల్. సి.)

అనాదిగా ఇరాక్, భారత్‌ల మధ్య సాంస్కృతి సంబంధాలు ఉంటూ వస్తున్నవనీ ఆధునిక కాలంలో ఉభయదేశాల నాయకులు వివిధ ప్రాజెక్టుల ద్వారా తమ స్నేహ సహకారాలను పెంపొందించుకోవాలని అభిలషిస్తున్నదని శ్రీ గిరి పేర్కొన్నారు.

ఇరాక్ అధ్యక్షునికి ఆయురారోగ్యాలు పరిపూర్ణంగా ఉండాలనీ ఇరాక్ ప్రజలకు శ్రేయోభివృద్ధి కలగాలనీ శ్రీ గిరి హాస్టల్ ప్రతిపాదిస్తూ ఇరాక్ ప్రజలు చూపించిన స్నేహ భావాలను భారత్ కూడా చూపుతున్నదని పేర్కొన్నారు.



శ్రీ ఎం.షంషేర్‌బేగ్ (ఎం.ఎల్.సి.)

శ్రీ పి. వెంకటరావు (ఎం.ఎల్.సి)

న్యూఢిల్లీ, జులై 4 : భారత్—పాక్ మధ్య సిమ్లా ఒప్పందాన్ని గురించి విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ టి. ఎన్. కౌల్ నేడు ఢిల్లీలోని విదేశీ దౌత్య ప్రతినిధివర్గాలకు వివరించడం జరిగింది.

అధికారులపై తీవ్ర చర్య

(1వ పేజీ తరువాయి)

రంయినా అన్యాయంగా వర్తించి ఉన్నట్లయితే వారిని శిక్షిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బట్టలను గురించి కోత తీర్మానం యిచ్చిన శ్రీ యడ్లపాటి వెంకటరావు అందువల్ల తమ తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు.

గౌరవ సభ్యులు తమ తమ ప్రాంతాలకు సంబంధించి తెల్పిన సమస్యల పై విచారణ చేయించి, ప్రభుత్వం గైకొన్న చర్యలను అభ్యర్థులకు తెలియజేయగలమని ముఖ్యమంత్రి చెప్పారు. పెద్దవారి వద్దనుంచి ఖచ్చితంగా ఎలాంటి దాక్షిణ్యం లేకుండా భూమి శిస్తు వసూలు చేయవలసిందని కరువు కాటకాలు వున్న చోట కొంతవరకు దాక్షిణ్యం చూపవలసిందని ప్రభుత్వం ఉత్తర్వు యిచ్చిందని దానిని ఉల్లంఘించిన వారిపై చర్య గైకొంటామని ఆయన హామీ యిచ్చారు. వర్షాభావం వల్ల దెబ్బ తిన్న ప్రాంతాలపై ప్రభుత్వం 20 కోట్ల రూపాయలవరకు ఖర్చు చేసిందని ఆయన తెలిపారు. ప్రజలకు కలిగిన యిబ్బందిని బట్టి చూస్తే, నిజం గా ఎన్ని కోట్లు ఖర్చు పెట్టినా చాలదని అయితే వున్న డబ్బును బట్టి ఖర్చు పెట్టడం జరుగుతున్నదని ఆయన చెప్పారు.

"పట్టాదారులకు పాస్ పుస్తకాలు ఇచ్చే సమయానా ఒకటి ఖరారు చేశాము. ఇది వరకు శ్రీకాకుళం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, ఖమ్మం, గుంటూరు, నూపాబూపేనగర్, కరీంనగర్, పశ్చిమగోదావరిజిల్లాలలో ఇప్పటికే పాస్ పుస్తకాలుఇచ్చేకార్యక్రమంజరుగుతోందని జిల్లా కలెక్టర్లు వ్రాశారు. మిగతా చోట్ల నుంచి నివేదికలు రాలేదు. మనకు సరిఅయిన రికార్డులు వుండాలి. సహేతుకమైన గడువులో అవి మిగతా చోట్ల కూడా అందేటట్లు చూస్తాము.

30 లక్షల మంది జాయింటు పట్టాలు గలవారు వుంటే, 11 లక్షల వరకు విభజన జరిగింది. ఈ సర్వే సెటిల్‌మెంటు క్రమంగా జరుగుతున్నాయి అన్నారు.

"ప్రాజెక్టు కింద ఆ పట్టాలు ఎందుకు ఇవ్వలేదంటే రాస్తాల నిర్మాణం వగైరా సమాజ శ్రేయస్సుకు సంబంధించిన కార్యాలకు భూములు అవసరమని ఆ నిర్ణయం జరిగింది. ఉన్న భూములు ఇస్తే తర్వాత సేకరణ చేయవలసిన బెడద మస్తుంది.కదా. ఇప్పుడు ఆ నిషేధం నాగార్జునసాగర్ కుడి కాల్వ కింద ఒకటి నుంచి పదకొండు బ్లాకు వరకు, ఎడమ కాల్వ కింద ఒకటి నుంచి పదమూడు బ్లాకు వరకు లాభగించడం అయింది. క్రమంగా పట్టాలు ఇవ్వడం జరుగుతుంది.

లగ్ని బాధితులకు తక్షణ సహాయం రు. 50 నుంచి రు. 100 లకు, రు. 100 నుంచి రు. 200— రు. 250లు ఇవ్వడం కూడా జరిగింది. చిత్తశుద్ధిలో చేస్తున్నాము. శాశ్వతంగా అగ్నిబాధలను నివారించే ప్రయత్నాలు చేస్తున్నాము. ఉన్న లోపాలు సవరించుకుంటున్నాము.

"బంజరు భూములు పంపకం అంతా సవ్యంగా జరిగిందని నేను అనను. మనకు అందరికీ కలుగు. కొన్ని చోట్ల ఉన్న అవినీతి. ఇక ముందు అలాంటి లోపాలు జరగకుండా కట్టుదిట్టంగా ఈ వ్యవహారం జరగడానికి బంజరు భూములు సక్రమంగా పేదలకు అందుతున్నాయా వగైరా విషయాలన్నీ సేకరించడానికి కొద్ది రోజులలో ఒక ఉద్యోగిని పంపాన్నాము.

"భూమి తక్కువ ఉండేవారికి తక్కువ పన్ను, హెచ్చు ఉన్నవారికి హెచ్చు పన్ను వేయమని ఒక సూచన - వచ్చింది. ఇక నీటింగ్‌లు అనేవి వచ్చాక, విపరీత తరతమాలు ఉండవు కదా. వేల ఎకరాలు ఉన్నవారు ఉంటే ఇలాంటి పద్ధతి చెప్పడంలో అర్థం ఉంది. ఇదివరకే ఇది చర్చనీయాంశంగా తయారైంది. అయితే ప్రసీజుల సంఘంవారు పరిశీలించి అవసరమైతే దాని సంగతి చూద్దాము. పది రూపాయలలోపల శిస్తు ఇదివరకే మినహాయింపులు జరిగాయి. మినహాయింపులు ఉన్నా మూలు ఎక్కడయినా చేస్తూ ఉంటే తగు చర్య తీసుకుంటాము. నేను అనుకునేది భూమికి ఉండే సదుపాయాలను బట్టి పన్ను ఉండడం మంచిదని. ఇది ఒక ఆలోచించవలసిన సంగతి.

భూమి సంస్కరణల గురించి 1950 నుంచి ఇరవై ఏళ్ల పైగా నాకు సంబంధం ఉంది. హైదరాబాద్ రాష్ట్రంలో సంస్కరణలు వచ్చినప్పుడు నాకు కొంతప్రమేయం ఉంది. ఆ దర్యాప్తు సంఘంలో వ్యవహారాలు నాకు తెలుసు. నేను ఈ ప్రయోగంలో కొంత నిమగ్నమై ఉన్నాను. ఇబ్బందులు కూడా తెలుసు.

శ్రీ సి. వి. రావు : సూరు ఎంతవరకు అందులో కృతార్థులు అయ్యారు.

ముఖ్యమంత్రి : ఆ సంగతి ముందు తేలుతుంది. గౌరవ సభ్యులు నా సమాధానం వినేంతవరకు ఓపికతో ఉండడం మంచిది.

భూమికి పరిమితి ఎంత అనేది మందు ముఖ్యంకాదు. పరిమితి ఇంత అని మనం చెబితే దానికి వ్యతిరేకమైన పత్రాలన్నీ తయారవుతాయి. అందువల్ల భూమికి సంబంధించిన నివేదికన్నీ తయారుకావాలి. పరిమితి ఇంత అంటే దొంగ లెక్కలు వ్రాస్తారు. వాటిని తప్పించుకోవాలికి. అందుచేత ఆ లెక్కలన్నీ ముందు తయారు చేస్తున్నాము. వాటి తయారులో తనిఖీలు ఎక్కడికక్కడ పెడుతున్నాము. ప్రజలందరిని ఇందులో భాగస్వాములను చేయదలుచుకున్నాము.

ఆర్డినెన్స్ వచ్చాక కొందరు సబ్ రిజిస్ట్రార్లు రాత్రికి రాత్రి అన్యాక్రాంతాలను అనుమతిస్తే వారిని ఉద్యోగం నుంచి తొలగించాము. అలాగే తెలంగాణాలో ఉన్న తాలూదారీ చట్టం 50 (ని) క్రింద భూములు కొన్నవారి వ్యవహారంలో రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించిన తహసీల్దార్ల సందర్భంలో ఒకటి రెండు రోజులలో వారిపై చర్య తీసుకో బోతున్నాము. ఏ అధికారిగాని అనధికారిగాని, అధికారులైతే కరణం నుంచి కలెక్టర్ల దాకా తప్పుచేస్తే బుద్ధిపూర్వకంగా ముందు ఉద్యోగం నుంచి తప్పించి, తరువాత అతడిని శాశ్వతంగా ఇంటికి పంపిస్తాము.

అలాంటివారిపై నేరారోపణ చేసి శిక్ష కూడా విధిస్తాము.

వారిని దండించే నిబంధనలు ఇప్పుడు ఉన్న చట్టాలలోనే ఉన్నాయి.

అక్రమ ప్రవర్తన ఎప్పుడూ సహించము. సంస్కరణలను చిత్తశుద్ధితో నిజాయితీతో అమలుచేయాలి. ప్రమత్తత కూడదు. శాంతం అనేది తాండవకేళి" అది ఆగస్టు ఆఖరుకు చేసుకోవచ్చు. అయితే అక్రమాలు అవీ జరగకుండా ఇప్పుడు అష్ట దిగ్బంధనం చేస్తున్నాము.

గ్రామాధికారి వ్యవస్థ అలాగే వుండాలి ఎవరికీ మోజు లేదు. అయితే అది ఆస్తి హక్కు క్రింద హైకోర్టువారు తీర్పు చెప్పారు. రాజ్యాంగంలో 25వ సవరణ క్రింద కొంత పరిహారం ఇచ్చి పంపిస్తే పంపించవచ్చు. సుప్రీంకోర్టుకు అపీలు చేయవలసిన అవసరములేదు. ప్రతివారు గ్రామాధికారులను తీసివేయమంటారు గాని వ్యత్యాస్యాయం ఏర్పాట్లు చెప్పరు.

పుష్కల ఏర్పాట్లు తీసివేస్తే గ్రామస్థాయిలో అరాజకం వస్తుంది. దిక్కూ లేకుండా పోతుంది. రాజులు పోయారు. మహారాజులు పోయారు. కరణాల మీద ముసుగుల మీద ప్రత్యేక అభిమానం, ప్రేమ ప్రభుత్వానికి లేదు. ఉన్న ఏర్పాటు ఎలా వుందో చూసుకోవాలి. పంచాయితీరాజశాఖ వారికి ఈ అధికారాలు ఇవ్వాలని ఒకప్పుడు ఆలోచన జరిగింది కాని అది విరమించుకున్నాము.

ఇంతకూ గ్రామాధికారి ఉద్యోగం పూర్తి కాలం ఉద్యోగమా, కొంత కాలం ఉద్యోగమా అన్న ఆలోచనలు ఉన్నాయి. ఏదీ చెప్పలేకుండా ఉన్నాము. పూర్తి ఉద్యోగమంటే వెలకు రు. 200 ఇమ్మంటారు. లేదూ కొంత కాలమే అంటే ఏని అంతా మేమందుకు చేస్తామంటారు. రు. 200 అంటే మనకు వచ్చే భూమిశిస్తు అంతా వారి జీతానికే చాలదు. అందువల్ల ఉన్న వ్యవస్థ మార్చే వరకు ఈ వ్యవస్థ వుండవలసిందే.

రెవిన్యూ బోర్డు రద్దు చేయమని కొందరు అన్నారు. అది ఎందుకు వుంచాలో ఎందుకు తీయాలో తెలియదు. తీస్తే నలుగురు కమిషనర్లను వేయాలి. మైసూరులో ఏర్పాటు ఎట్లా వుందో చూసి మన రెవిన్యూ కార్యదర్శిని పంపించాము. ఆయన వెళ్లి వచ్చారు. హైదరాబాద్‌లో ఏర్పాటు కూడా నాకు తెలుసు.

ఇప్పటి ఏర్పాటు కంటే అది పెద్ద హార్పు ఏమీ తీసుకరాదు. కమిషనర్లను పెడితే ఆయా ప్రాంతాలలో సమానమైన వ్యవస్థ ఉండకపోవచ్చు. నిబంధన అమలులోను వ్యాఖ్యానంలోను కూడా సమస్థాయి లేకపోవచ్చు. అందువల్ల వేరే మంచి ఏర్పాటు మనకు తట్టేవరకు ఈ వ్యవస్థ కొనసాగడమే మంచిది".

సభను రేపు ఉదయం 8.30 గంటలకు అధ్యక్షులు వాయిదా వేశారు.

ఉప్పుడు బియ్యం నిల్వ సమస్య

నిష్పాక్షిక దృష్టితో పరిష్కారం

రాష్ట్ర ప్రభుత్వ సంసిద్ధత : శాసనసభలో ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జులై 4 : ఉప్పుడుబియ్యం నిల్వ సమస్యపై పార్టీ ప్రమేయం—ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షంఅనే తేడా—లేకుండా వ్యవహరిస్తే, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధపడగలదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

ప్రశ్నోత్తరాల సమయం అనంతరం శ్రీ బూరా సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్రంలో నిల్వవుండిపోయిన ఉప్పుడు బియ్యం గురించి ప్రస్తావించారు.

పౌరసరఫరాల శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు జవాబిస్తూ, స్టేట్‌అకౌంట్ లెక్కన ఈ బియ్యం తీసుకోలేదని కేంద్రం అభ్యంతరించిందని తెలియ జేశారు. మిల్లర్ల వద్ద వున్న ఉప్పుడు బియ్యాన్ని ప్రభుత్వం కొనడానికి అనేక సమస్యలున్నాయన్నారు.

అప్పుడు ముఖ్యమంత్రి శ్రీ నరసింహారావు జోక్యం చేసుకుంటూ అంతర్‌రాష్ట్రవాణా కేంద్ర ప్రభుత్వ అదీనంలో వున్నదని చెప్పారు. గడచిన సంవత్సరం వచ్చిన సమస్యవల్ల రాష్ట్ర ప్రభుత్వం కొంత ఆదాయాన్ని పోలయిందని, అందువల్ల దీనిని రాష్ట్ర సమస్యగా చేపట్టాలంటే కొన్ని అనుమానాలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. కాని ఎవరికీ నష్టం కలగ జేయడం ప్రభుత్వ లక్ష్యం కాదన్నారు.

అందుచేత ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం అనే ప్రమేయం పెట్టుకొనకుండా ఈ సమస్యను పరిష్కరిద్దామంటే అందుకు ప్రభుత్వం సిద్ధంగానే వున్నదని, గత అనుభవాన్ని బట్టి ఈ సమస్యను చూడవలసి వున్నదని, ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

వ్యవసాయ భూముల అన్యాక్రాంతం నిషేధం బిల్లు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4 : వ్యవసాయ భూముల అన్యాక్రాంతం బిల్లులో వ్యక్తులకు కాక కుటుంబంబట్టి ప్రాతిపదికగా శీలింకపుంచడం హిందువులకుగాని, ముస్లింలకుగాని ఈ నిషేధం బిల్లులో ఎలాంటి అవరోధం వుండదని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు శాసన సభలో స్పష్టం చేశారు.

బిల్లుపై శ్రీ సీకటి పరశురామనాయుడు (ప్రోగ్రెసివ్ డెమొక్రాటిక్ పార్టీ) మాట్లాడుతూ, బిల్లును పూర్తిగా వ్యతిరేకించి దానిని ఉపసంహరింపుకోవలసిందిగా ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ బిల్లు నిరుపయోగకరమైనదనుటూ పరిమితులుంచట్టం ప్రకారం మించిన భూమి ప్రభుత్వానికి వస్తుందని చెప్పారు. ఈ బిల్లువల్ల వ్యవసాయ రంగం బాగా దెబ్బతినగలదని అన్నారు.

ఈ బిల్లు రైతులకు సవరణంలోని ఇతర వర్గాలకు మధ్య వివక్షతను చూపుతున్నారని ఆయన విమర్శించారు.

పట్టణంలోని భూముల అన్యాక్రాంతం నిషేధిస్తూ బిల్లును తీసుకు వచ్చినందుకు హర్షము తెలుపుతూ, ఈ బిల్లులో భూములతో పాటు భవనాలను చేర్చక పోవడము విచారకరమన్నారు. సామాజికన్యాయం పేరుతో రైతుల పట్ల వివక్షత చూపకూడదన్నారు. ఇతరవర్గాలపై కూడా పరిమితులు విధిస్తామని పదియేండ్లు క్రితం నుండి చెబుతున్నారు. అలాంటిదేమీ జరుగలేదన్నారు. ఆస్తులను, ఆదాయాలను కూడా గరిష్ఠ పరిమితి ప్రకటించాలని కోరారు.

శ్రీ వంకా సత్యనారాయణ (క) మాట్లాడుతూ, బిల్లుకు వచ్చిన సవరణలను తీవ్రంగా వ్యతిరేకించమని కోరారు. శ్రీపరశురామనాయుడు చేసిన వాదాన్ని ఖండిస్తూ, పంచదార మిల్లుల జాతీయం చేయడానికి సంబంధించిన ప్రతిపాదనపై ఆయన (పరశురామనాయుడు) సమర్థించారని పేర్కొన్నారు.

శ్రీ సి. వి. కె. రావు (ఇం.) మాట్లాడుతూ, ఈ బిల్లు వల్ల ఎన్ని లక్షల ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా రక్షించారో స్పష్టం చేయాలని కోరారు. అప్పుడే పేదలకు పంచడానికి ఇంత భూమి ఉన్నదని అందరికి తెలియగలదన్నారు. ఈ సానం వల్ల గ్రామములో పెట్టుబడిదారి విధానం తలయెత్తగలదన్నారు.

అన్యాక్రాంతములు నిషేధించినప్పటికి చట్టాన్ని అతిక్రమించడానికి చాలామంది ప్రయత్నిస్తున్నారన్నారు.

చర్చకు ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు జవాబిస్తూ, ఈ సమయంలో కూడా ఇంత ధైర్యంగా ప్రతిఘటించినందుకు శ్రీ పరశురామనాయుడుకు అభినందనలు తెలియజేస్తున్నామన్నారు.

ముఖ్యమంత్రి మూడు సవరణలను ఆమోదిస్తూ వాటిలో స్పష్టమైన మార్పులను సూచించారు. ఆ సూచనలకు సవరణలను ప్రతిపాదించి శ్రీ వెంకటరత్నం ఆమోదించారు. తక్కిన సవరణలపై ఆయన పట్టుపట్టలేదు.

అనంతరం సభాపతి శ్రీ రంగారెడ్డి బిల్లును వోటింగుకు కూడా పెట్టి పరిశీలనకు సభవారు ఆమోదించినట్లు తెలిపారు. తరువాత బిల్లును సభ వారు ఆమోదించ వలసినదిగా ముఖ్యమంత్రి ప్రతిపాదించారు.

శ్రీ సలాబుద్దీన్ వోవైసీ(మజ్లిస్) మాట్లాడుతూ, ముస్లింలలో కుమార్తెలకు కుమారులకు తేడా లేదని, అందుచేత ఈ బిల్లును ముస్లింలకు వర్తింప చేయరాదని కోరారు.

ముఖ్యమంత్రి సమాధానం ఇస్తూ, ఈ బిల్లులో వ్యక్తులకుగాక కుటుంబాన్ని ప్రాతిపదికగా తీసుకున్నందున హిందూవులకుగాని ముస్లింలకుగాని ఎలాంటి అవరోధం లేదని చెప్పారు. అనంతరం ఈ బిల్లును సభవారు ఆమోదించారు.

రామపాదసాగర్ ప్రాజెక్టు

(1వ పేజీ తరువాయి)

వాటాలు తీసుకుని నిర్వహణ బాధ్యతను తన చేతిలో ఉంచుకోవచ్చునని శ్రీ అయ్యగారి రామరాజు పేర్కొన్నారు.

శ్రీ పై. వి. కృష్ణారావు (క.) ప్రసంగిస్తూ, గంగా— కావేరిలను కలిపే బృహత్తర పథకంలో రామపాదసాగర్ సమర్థ్యగా నిలువగలదని అన్నారు. స్వర్గీయ శాంటి రామమూర్తి రూపొందించిన రామపాదసాగర్ నాలుగు జిల్లాల ప్రజలకు ప్రయోజనకారి కాగలదని ఈ పథకం చేపట్టడానికి ప్రభుత్వం వద్ద నిధులు లేకపోతే కేంద్రం దీన్ని చేపట్టడానికి కృషి చేయాలని ఆయన అన్నారు.

శ్రీ ఎమ్. టి. పి. వి. కూర్మాచార్యులు (ఉపాధ్యాయ), రామపాదసాగర్ నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు.

సీటిపారుదల శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి చర్చకు సమాధానమిస్తూ గోదావరి జలాలను పూర్తిగా వినియోగించుకోవాలనే విషయం చిరకాలంగా ప్రభుత్వ పరిశీలనలో ఉందని అన్నారు.

నిధుల కొరత, నదీ జలాల వివాదం ట్రిబ్యునల్ ముందు ఉన్నందువల్ల ఈ సందర్భములో ముందుకుపోలేకపోయామన్నారు. రామపాదసాగర్ నిర్మాణాన్ని జాతీయ ప్రాజెక్టుగా కేంద్రప్రభుత్వము చేపట్టతగునని శ్రీ నరసారెడ్డి సూచించారు.

విశాఖపట్నానికి గోదావరి జలాల సరఫరా గురించి మంత్రి ప్రస్తావించి ఈ పథకం అమలుకు రు. 11.8 కోట్లు ఖర్చు కాగలదన్నారు. ఈ పథకంపై దర్యాప్తు జరుగుతోందని లోజుకు 4 కోట్ల గ్యాలన్ల నీరు సరఫరాకు పథకంలో అవకాశం కల్పించినట్లు ఆయన చెప్పారు. లోజుకు ఏడి కోట్ల గ్యాలన్ల నీటిని పంపింగ్ ద్వారా నిర్వహించడానికి పథకం రూపొందించబడిందని శ్రీ నరసారెడ్డి తెలిపారు.

రామపాదసాగర్ నిర్మాణాన్ని కేంద్రం చేపట్టాలని తీర్మానంలో సవరణ చేస్తే ఆమోదించడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదని తెలిపారు.

అనంతరము ఈ ప్రాజెక్టు కేంద్రప్రభుత్వం చేపట్టాలని కోరుతూ సభవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

మరో 3 వారాలపాటు పాలపొడి పాలు తప్పనిస్థితి

భీమవరం నద్ద మరొక పాలశీతల కేంద్రం ఏర్పాటు

విజయవాడ, జులై 4: విజయవాడకు పరిసర ప్రాంతాలకు ప్రభుత్వ పాలప్రాజెక్టు పాల సరఫరా పెరుగు పరకటి సిమిత్తం యీ నెల 6 వ తేదీనుంచి భీమవరంలో మరొక పాల శీతల కేంద్రాన్ని ప్రారంభిస్తున్నారని విన్నయిక్కడ తెలిసింది.

ఈ సంవత్సరపు వేసవికాలం ఏర్పడ్డ పాలకొరత క్రితం కన్నా ఎక్కువగా వున్నందువల్ల విజయవాడ పాల ప్రాజెక్టువారు అన్నాయిరెట్టై అయిదు వేల లీటర్‌లకు బదులు 56 వేల లీటర్‌ల పాలు మాత్రం సప్లయి చేయగలుగుతున్నారు. ప్రస్తుతం విజయవాడలోను పరిసరాలలోను ఉదయం పూట పాలపొడి కలిపిన పాలు లీటర్ 1 కి 110 పైసలు వంతున అమ్ముతున్నారు. ఈ పాలలో 75 శాతం పితికిన పాలు మరి 25 శాతం పిండి పాలు వుంటాయని తెలుస్తోంది. సాయంకాలం పూట మాత్రం విజయవాడలో మామూలు ప్రామాణికమైన పాలు లీటర్ 120 పైసలంతున సప్లయిచేస్తున్నారు. ఈ పరిస్థితి మరి మూడు వారాల పాటు కొనసాగవచ్చునని అధికార వర్గాల ద్వారా తెలుస్తోంది. గేదెలు యీనే పాల సప్లయి మెరుగయే దాకా యీ స్థితి యిలాగే వుండవచ్చును. కాని యీ లోగా పాత కార్డులున్న వారికి పాలప్రాజెక్టు కార్యాలయంలో కొత్త కార్డులు జారీ చేస్తున్నారు. కొత్తవారికి కూడా కార్డులను యివ్వటానికి అధికారులు నిశ్చయించారు. భీమవరం శీతల కేంద్రం రోజుకు 10 వేల లీటర్ల పాలు శుద్ధపరచగలదు కాని అన్ని పాలు ఉత్పత్తి దారుల నుంచి వెంటనే రాక పోవచ్చును. ప్రస్తుతం నుమారు 28 వేల లీటర్‌ల టోన్‌డ్ పాలు అనగా పాలపొడి కలిపిన పాలు ప్రాజెక్టు అధికారులు రోజూ అమ్ముతున్నారు.

ట్రక్కుతో బస్సు ఢీ: 27 మంది మృతి

చండీఘర్, జులై 4 : అమృతసర్ జిల్లాలో తరన్—తరన్ ఫిరోజ్‌పూర్ రోడ్డులో జలచక్ గ్రామ సమీపంలో నేడు జరిగిన బస్సు ట్రక్కు ఢీకొన్న ప్రమాదంలో 27 మంది మరణించారు. మరి 37 మంది గాయపడ్డారు.

ఇక్కడికి అధికార వర్గాలకు చేరిన వర్తమానం ప్రకారము ట్రక్కులో సెల్లి బ్రిండం వెడుతూ ఉందని, ప్రయాణికుల బస్సు ఆది ఢీకొన్నదని తెలుస్తున్నది. మిగిలిన వివరాలు అందలేదు.

మార్క్సిస్టు పార్టీ ప్రధానకార్యదర్శిగాతిరిగి సుందరయ్య ఎన్నిక

మధురై, జులై 4 : శ్రీ పి. సుందరయ్య నిన్న తిరిగి మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఆయనతో పాటు పొలిట్ బ్యూరోలోని మిగిలిన సభ్యులందరు తిరిగి ఎన్నికైనారు. నిన్న మధ్యాహ్నం జరిగిన మార్క్సిస్టు పార్టీ మహాసభలో యీ ఎన్నికలు జరిగాయి.

ఉత్పత్తికి, ఉపాధికల్పనకు బడ్జెట్ ద్వారా తీవ్ర కృషి

బడ్జెట్‌పై 6 రోజుల చర్చకు సమాధానమిస్తూ శాసన మండలిలో ఆర్థిక మంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జులై 4 : రాష్ట్ర బడ్జెట్ ఉత్పత్తిని, ఉపాధి కల్పనను పెంపొందించగలదని, అభివృద్ధి కార్యక్రమాలను శీఘ్రతరం చేయగలదని ఆర్థికమంత్రి శ్రీ అనగాని భగవంతరావు చెప్పారు.

బడ్జెట్‌పై ఆరు రోజుల జరిగిన సాధారణ చర్చకు నిన్న శాసన మండలిలో ఆర్థిక మంత్రి సమాధానమిస్తూ వ్యవసాయ భూములపై పరిమితి విధించినందువల్ల ఉత్పత్తి పెరగడానికి విశేషావకాశాలు కలవని ప్రభుత్వం గట్టిగా నమ్ముతున్నదని చెప్పారు.

శ్రీ భగవంతరావు ఇంకా ఇలా వివరించారు; "భూస్వాములు తమ మిగులు భూములను ప్రభుత్వానికి అప్పగించిన తర్వాత పరిహారంగా పొందే డబ్బును పరిశ్రమల స్థాపనకు వినియోగిస్తారని తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి చెందగలదని ప్రభుత్వం ఆశిస్తున్నది.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధి గమనం, పట్ల ప్రభుత్వం సంతృప్తి చెందడం లేదు. ఈ విషయంలో పథవారు వెలబుచ్చిన ఆందోళనతో ప్రభుత్వం ఏకీభవిస్తున్నది. సభవారి సహకారంతో గ్రామీణ రంగంలో పరిశ్రమల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణం లేకుండా కృషి చేస్తుందని పోలి ఇస్తున్నాను.

రాష్ట్రంలో కేంద్రరంగంలోని పరిశ్రమలను ఇతోధికంగా వెలకొల్పాలని ప్రభుత్వం గట్టిగా కోరుతున్నది. ప్రణాళిక సంఘం సూచనపై ప్రథమంగా ఈ సారి సాంఘిక సేవా కార్యక్రమాలకు బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యం ఇచ్చాము.

అయితే ప్రణాళిక ఉపాధి కల్పనకు హెచ్చు అవకాశాలు కల్గించేదిగా వుంటుంది ముఖ్యంగా సమాజంలోని బలహీనవర్గాలకు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

భారత ప్రభుత్వం ఆరవ ఆర్థిక సంఘాన్ని నియమించడం హర్షదాయకం. దీనిలో ప్రణాళిక సంఘం సభ్యుని కూడా చేర్చడం ముదావహమైన విషయం.

రాలుత శ్రీయుతులు జి. లచ్చన్న, పై. వి. కృష్ణారావు, కె. లోకయ్య, కూర్మాచార్యులు ప్రసంగించారు.

ఈ బడ్జెట్ గజిబిజి వడజాలంలో కూడి ఒక పరిపాలనా నివేదికవలె వున్నదని శ్రీజి. లచ్చన్న అన్నారు.

శ్రీ పై. వి. కృష్ణారావు మాట్లాడుతూ మొదటి మూడు పంచవర్ష ప్రణాళికలలోను ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రమంచి రు. 106 కోట్లు మాత్రమే సహాయం అందినదని, దేశంలో మొత్తం రు. 2879 కోట్లు పెట్టుబడి పెట్టబడిందని, అందుచేత కేంద్రమంచి మనకు మరింతగా సహాయం రావాలని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని గట్టిగా అడగాలని చెప్పారు.

అహార ధాన్యాలలో ఆంధ్రప్రదేశ్ మిగులు రాష్ట్రమైనా ఇక్కడ ధరలు మాత్రం పెరిగిపోతున్నవని శ్రీ కె. లోకయ్య అన్నారు.

రాష్ట్రంలో సాంకేతిక విశ్వవిద్యాలయం నెలకొల్పుతున్నందుకు శ్రీ క

గంటల పంచాంగం

శ్రీ పరీధావి నం. జ్యేష్ఠ బ. నవమి 1972వ సం. జూలై 5 బుధవారం. ఉదయం: అ. ఎనమి: సా. 5.29, అశ్విని అ. 2.16, వర్జ్యం: అ. 10.33 మొదలు 12.08 వరకు.

1972వ సం. జూలై 6 గురువారం రవి: ఉ. దళమి: సా. 2.51, భరణి: అ. 12.21, వర్జ్యం: సా. 11.06 మొదలు 12.34 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకుఁదా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథములెల్లన్
(మహాభారతము)

శ్రీ పరీధావి నం. జ్యేష్ఠ బ. నవమి బుధవారం

అమెరికా అధ్యక్షుని దూత

అమెరికా అధ్యక్షుడు శ్రీ నిక్సన్ ప్రత్యేక దూత ఆగ్నేయ ఆసియా దేశాలను, దక్షిణ ఆసియా దేశాలను దర్శిస్తున్నారు. ఇందుకు అమెరికా అధికారులు అనేక కారణాలు చెబుతున్నారు. అమెరికా అధ్యక్షుని కొత్త ఆసియా విధానాన్ని గురించి, శాంతి దశాబ్దాన్ని గురించి ఆయన వివరించడం పెట్టుకున్నారని చెప్పబడుతున్నది. ఆగ్నేయ ఆసియాలో కొన్ని కొన్ని దేశాలు అమెరికాతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నాయి. ఆ రాజ్యాలలో కొన్ని "సీటో" మొదలైన ఒప్పందాలలో కూడా సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇప్పుడు అమెరికాకు చైనాకు మధ్య సయోధ్య పెరుగుతున్నందు వల్ల, ఆసియాలోపరిస్థితులు మారినందు వల్ల ఉల్లేసేయ విధానాలకు కాలదోషం పట్టిందనీ, "సీటో"లు మొదలైనవి అనవసరమే గాక, అనవసరమైన చిక్కాకు కలిగించేవిగా గూడా పరిణమిస్తున్నాయని ఈ రాజ్యాలలో కొన్ని రాజ్యాలు భావిస్తూ వస్తున్నాయి. ఇటీవల కాన్‌బెర్రాలో జరిగిన "సీటో" మంత్రుల స్థాయి సమావేశంలో ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ కార్లస్ రోమ్యూలో ఈ విషయాన్ని విశదంచేసి ఉన్నారు. ఇటువంటి విమర్శలు మరికొన్ని గూడా జరగడంతో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రోజర్స్— ఇటువంటి విమర్శలు జరిగితే తాము ఈ రక్షణ మండలాలలోంచి వైదొలగే పరిస్థితి ఏర్పడవచ్చునని ఒక హెచ్చరిక చేయడం జరిగింది.

ఈ అన్నింటివల్ల తేలుతున్నది ఏమంటే, ఆగ్నేయ ఆసియాలో అమెరికా విధానం పూర్తిగా విఫలమైంది. చైనాతో సయోధ్యకు అమెరికా పడిన తాపత్రయం వల్లనే ఈ విషయం వ్యక్తం అవుతోంది. అమెరికా అధ్యక్షుని నూతన ఆసియా విధానం యొక్క లక్షణము, ప్రయోజనము ఈ ఆగ్నేయఆసియాలోని దేశాలలో ఎంతవరకు అమలుగతమైనదో తెలియరాదు. అది సందిగ్ధంగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో అమెరికా అధికారి ఇతఃపూర్వమే ఈరాజ్యాలలో పర్యటించి ఉన్నారు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూతగా శ్రీజాన్‌కోనల్లీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనకార్యక్రమంలో భారతదేశం గూడా ఉంది.

అమెరికా భారతదేశం సంబంధాలు ఏ విధంగా ఉంటున్నది ఇక్కడ చెప్పవలసిన పని లేదు. భారత ఉపఖండానికి సంబంధించి సంతవరకు అమెరికా ఒక విధానం పెట్టుకున్నట్లు కన్పిస్తూవచ్చింది. కొంతమంది అమెరికా అధికారు లేమి, ఇతర ప్రచారకులేమి ఆ సంబంధాల సందర్భంలో కొన్ని సూత్రపద్ధతులను గూడా రూపొందిస్తూ వచ్చారు. భారతదేశం రష్యా పలుకుబడిలో పడిపోతున్నదని మొదలైన వ్యాఖ్యానాలు వెలయిస్తూ వచ్చారు. భారతదేశం తన విధానాలలో అగ్రరాజ్యాల విషయంలో తుల్యస్థాయి విధానాన్ని పెట్టుకోవాలని అమెరికాలో ఉన్నతాధికారులలో ఉన్నవారే అన్నారు.

ఒక విధంగా చూస్తే ఈ రకమైన వ్యవహారం అంతా గూడా ఒక దేశం అంతరంగిక వ్యవహారాలలో ప్రమేయం పెట్టుకొనడమే అవుతుంది. ప్రపంచంలో ఏ దేశం అయినా సరే తన జాతీయ, అంతర్జాతీయ విధానాలకు సమన్వయాన్ని సాధించుకొనేటప్పుడు తన స్వప్రయోజనాన్ని ప్రధానంగా దృష్టిలో పెట్టుకుంటుంది. అమెరికా మొదలైన అగ్రరాజ్యాలు చేస్తున్న పని గూడా ఇదే. అయితే ఆ పద్ధతిని ఇంకొకరు అనుసరిస్తున్నప్పుడు అది ఎందుకు ఈ రకం దేశాలకు వికారం కలిగిస్తుందో తెలియకుండా ఉంది. ఆ రాజ్యాలు అగ్రరాజ్యాలు కావడం ఇందుకు కారణమా? ఒక దేశం అగ్రరాజ్య స్థాయిని చేరుకున్నంతమాత్రంచేత సర్వమైన వివేకము ఆ దేశమునకు ఉదయించడంలేదు. ప్రతి దేశానికి ఆత్మాభిమానము, ఆత్మగౌరవము మొదలైనవి ఉంటాయి. అక్కడ, ఆసారభూత స్థానంలో దెబ్బకొట్టడానికి ఇంకో దేశం ప్రయత్నించినప్పుడు, అక్కడ ఒక ఆఘాతం తగిలినట్లవుతుంది.

ఇటువంటి విషయాలను అమెరికా గాని, లేక మరి ఇతరమైన అగ్రరాజ్యాలుగాని ఎంతవరకు గ్రహించాయో చెప్పలేము. కాని ప్రపంచంలో చిన్నరాజ్యాలుగా పేర్కొనబడుతున్న రాజ్యాలలో కూడా సభ్యత్వం కలిగి ఉన్నాయి. ఇప్పుడు అమెరికాకు చైనాకు మధ్య సయోధ్య పెరుగుతున్నందు వల్ల, ఆసియాలోపరిస్థితులు మారినందు వల్ల ఉల్లేసేయ విధానాలకు కాలదోషం పట్టిందనీ, "సీటో"లు మొదలైనవి అనవసరమే గాక, అనవసరమైన చిక్కాకు కలిగించేవిగా గూడా పరిణమిస్తున్నాయని ఈ రాజ్యాలలో కొన్ని రాజ్యాలు భావిస్తూ వస్తున్నాయి. ఇటీవల కాన్‌బెర్రాలో జరిగిన "సీటో" మంత్రుల స్థాయి సమావేశంలో ఫిలిప్పీన్స్ విదేశాంగమంత్రి శ్రీ కార్లస్ రోమ్యూలో ఈ విషయాన్ని విశదంచేసి ఉన్నారు. ఇటువంటి విమర్శలు మరికొన్ని గూడా జరగడంతో అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ రోజర్స్— ఇటువంటి విమర్శలు జరిగితే తాము ఈ రక్షణ మండలాలలోంచి వైదొలగే పరిస్థితి ఏర్పడవచ్చునని ఒక హెచ్చరిక చేయడం జరిగింది.

ఈ అన్నింటివల్ల తేలుతున్నది ఏమంటే, ఆగ్నేయ ఆసియాలో అమెరికా విధానం పూర్తిగా విఫలమైంది. చైనాతో సయోధ్యకు అమెరికా పడిన తాపత్రయం వల్లనే ఈ విషయం వ్యక్తం అవుతోంది. అమెరికా అధ్యక్షుని నూతన ఆసియా విధానం యొక్క లక్షణము, ప్రయోజనము ఈ ఆగ్నేయఆసియాలోని దేశాలలో ఎంతవరకు అమలుగతమైనదో తెలియరాదు. అది సందిగ్ధంగా ఉంది. ఇటువంటి పరిస్థితిలో అమెరికా అధికారి ఇతఃపూర్వమే ఈరాజ్యాలలో పర్యటించి ఉన్నారు. ఇప్పుడు అమెరికా అధ్యక్షుని ప్రత్యేక దూతగా శ్రీజాన్‌కోనల్లీ పర్యటిస్తున్నారు. ఈ పర్యటనకార్యక్రమంలో భారతదేశం గూడా ఉంది.

అమెరికా భారతదేశం సంబంధాలు ఏ విధంగా ఉంటున్నది ఇక్కడ చెప్పవలసిన పని లేదు. భారత ఉపఖండానికి సంబంధించి సంతవరకు అమెరికా ఒక విధానం పెట్టుకున్నట్లు కన్పిస్తూవచ్చింది.

రాజకీయ వ్యాఖ్యానం

భారత్-అమెరికా సంబంధాలు

1947వ సంవత్సరంనుండిభారత్—అమెరికా సంబంధాలలో ఒకటుండుకులు నుంటూనే వస్తున్నాయి. కాని ఉభయ దేశాలు ఒకదానిపై ఒకదానికున్న అపనమ్మకం ఇప్పుడు వున్నంత ఎక్కువగా ఏ దశలోను లేదు. పరిస్థితి ఈ విధంగా ఉన్నందుకు భారతలో తీవ్రంగా విచారిస్తున్నారు. ప్రాతినిధికంగా అమెరికా తమను పంచిందనేభావం భారత్‌లో చోటు చేసుకున్నది. అమెరికాను గాఢంగా అభిమానించేవారికి సైతం బంగ్లాదేశ్ సంక్షోభ సమయంలో నిక్సన్ ప్రభుత్వం పక్షపాత దోరణితో కూడిన భూమికను నిర్వహించడం వల్ల భ్రమ తొలగిపోయింది. అమెరికా మాటలకు చేతలకు, అమెరికా అధికారుల దోరణికి, వార్తాప్రతికలు, ప్రజల అభిప్రాయానికి, అధ్యక్షభవనం దోరణికి, విదేశాంగశాఖ దోరణికి తేడా కనిపించడంలో అమెరికా రాజనీతి ప్రతిష్ఠ పాలైంది.

భారత్, అమెరికాలకు అనేక అంతర్జాతీయ సమస్యలపై అభిప్రాయభేదాలు వున్నప్పటికీ ఉభయదేశాలలో ప్రజాస్వామిక వ్యవస్థ ఉన్నది. ఈ విషయంలో తమకు సామ్యం ఉన్నదని భావం ఉభయదేశాలకు ఉన్నది. విద్వంసక చర్యల ద్వారా లేదా విప్లవం ద్వారా రాజకీయ పరమైన మార్పును సాధించడానికిభారత్ నిరాకరిస్తున్న విషయానికి ఇవ్వవలసినంత గుర్తింపును ఇవ్వడం లేదని శ్రీ నెహ్రూకాలం నుండి అమెరికా అధికారులు, పాలకులు, వివారిస్తూనే ఉన్నారు. యుద్ధ కూటములను, ప్రజల నమ్మకం కోల్పోయిన సైనిక ప్రభుత్వాలను ప్రోత్సహించే అమెరికా విధానం భారత్‌కు విస్మయాన్ని, కలవర పాటును కలిగిస్తుంది. శ్రీ నెహ్రూ అమెరికా సందర్శించినప్పుడు భారత్ ఆరబ్బుల పక్షం వహించడం తగ్గించి ఇస్రాయిల్ పక్షం వహిస్తే కాశ్మీరు సమస్య పట్ల అమెరికా వైఖరి భారత్‌కు బాగా అనుకూలంగా వుంటుందని ఆయనకు సూచించడం జరిగింది. ఇది భారత్—అమెరికా సంబంధాలపై దెబ్బ తీసింది. తర్వాత అమెరికా పాకిస్తాన్‌కు ఆయుధ సరఫరాను ఎక్కువ చేయడం కూడా ఉభయదేశాల సంబంధాలపై దెబ్బతీసింది. భారత్ షరతులతో ముడిపెట్టని సహాయం కావాలని పట్టుబట్టింది. అమెరికా సహాయాన్ని రాజకీయాస్త్రంగా పరిగణించింది. అయినప్పటికీ భారత్ అమెరికా పట్ల తనవిధానాన్ని రూపొందించుకోవడంలో, ఆగ్నేయాసియాలో శాంతి ఏర్పడాలంటే భారత్‌లో ప్రజాస్వామ్యం సుస్థిరంగా నిలబడాలని అమెరికా నిజంగా కోరుకుంటున్నట్టు భావించింది.

విబంధ సిద్ధాంతం అమెరికాకు కోపకారణంగా వుంటున్నది. ఆసియాలో అమెరికా అనుసరిస్తున్న విధానాలను భారత్ విమర్శించడం కూడా అమెరికాకు ఆగ్రహాన్ని కలిగిస్తున్నది. అమెరికాకు కల కోపానికి మరో కారణం ఏమిటంటే పి. ఎల్. 480 సహాయానికి, తాను ఉదారంగా ఇచ్చిన ఆర్థిక సహాయానికి—గడచిన రెండు దశాబ్దాలలో ఈ సహాయం సుమారు పదిశతకోటి డాలర్లు వున్నది—భారత్ తనకు తగినంతగా కృతజ్ఞత చూపించినట్టు అమెరికాకు అనిపించలేదు. భారత్ నైజరి రష్యాతో భారత్‌కు కల సంబంధాలను ప్రతిబింబిస్తున్నట్టు అమెరికా భావించింది. అమెరికా అధ్యక్షులెవరూ భారత్ వైఖరికి కారణం అమెరికా విధానాలే కావచ్చునని భావించలేక పోయారు. అమెరికా 1952వ సంవత్సరం నుండి పాకిస్తాన్‌కు ఆయుధాలు సమకూర్చడం ప్రారంభించింది. ఆసియాలో కమ్యూనిజాన్ని నిరోధించే నిమిత్తం అని చెప్పి చెబుతూ పాకిస్తాన్‌కు అనేక యుద్ధ కూటములలో చేరేట్టు ప్రేరేపించింది. అయితే నిజానికి ఇది భారతదేశంతో సరితూగేట్టు పాకిస్తాన్‌ను పటిష్టం చేసే ప్రయత్నం అని భారత్ భావించింది. మాతో చేరనివారు మాకు వ్యతిరేకులు అనే డల్లెస్ సిద్ధాంతం భారత్—అమెరికా సంబంధాలపై బాగా దెబ్బతీసింది. కాశ్మీరు సమస్యపై అమెరికా పనిచేయకుండా పాకిస్తాన్‌కు సమర్థత సమకూడేట్టు కృషి చేసింది. ఈ పరిస్థితులను మరింత అధ్వాన్న స్థితికి తీసింది. వేరొకవంక శాంతిస్థాపనకు తోడ్పడే అంశంగా విబంధ విధానంపట్ల రష్యా గౌరవాన్ని చూపించడం, కాశ్మీర్ సమస్యపై సమితిలో రష్యా వలువాన్ని వీటో చేయడం భారత ప్రజలపై గట్టి ముద్రవేసింది. 'న్యూయార్క్ టైమ్స్'కు చెందిన శ్రీ సుల్జ బెర్గర్ ఇటీవం శ్రీమతి గాంధీతో ఇంటర్వ్యూ జరిపినప్పుడు భారత్ ఈ ప్రాంతంలోని అమెరికా ప్రయోజనాలకు హానికరమైన పద్ధతిలో రష్యాకు తన కృతజ్ఞతను చాటుకునే నిర్దిష్ట చర్యలు తీసుకోవచ్చునని అమెరికా భయపడుతున్న విషయాన్ని గురించి ప్రస్తావించారు. ఏ విషయానికైనా ఎవరికైనా ఎటువంటి కృతజ్ఞతనైనా చూపించుకోవడం మాకు చాలా క్లిష్టమైన విషయమని మీకు వివరించారా? అని శ్రీమతి గాంధి జవాబిచ్చారు. ఎవరెంత ప్రేరేపించినా భారత్ ఏ దేశంతోను చేరదని, ఆ విధంగా భారత్‌ను ఎవరూ పక్షపాతి చేయలేరన్నది దీనిలోని భావం.

✦ ✦ ✦

శ్రీ కెనెడి హయాంలో భారత్—అమెరికా సంబంధాలు ఆనందదాయకమైన పరిస్థితిలో ప్రవేశించాయి. శ్రీ డల్లెస్ సిద్ధాంతాన్ని అప్పటికే అమెరికా సడలుకున్నదని భారత్ అప్పట్లో ఆశించింది. ఆ నాటి అధ్యక్షుడు కెనెడి శ్రీ నెహ్రూ పట్ల ఎంతో గౌరవం, ఆదరాభిమానాలు పుండటమే ఈ ఆశకు కారణం. అధ్యక్షుడు జాన్సన్ హయాంలో రాజనీతి దృష్ట్యా సంబంధాలు నవ్యంగానే వుంటాయని ఆశించింది. కాని వాటిలో ఆస్థాయత లోపించింది. శ్రీ నెహ్రూకు ఎన్నడూ శ్రీ జాన్సన్ పట్ల ఆప్యాయత పుండేదికాదు. శ్రీ కెనెడి తర్వాత శ్రీ జాన్సన్ అధ్యక్ష పదవికి వచ్చిన వెంటనే శ్రీ నెహ్రూ, శ్రీ జాన్సన్ వాషింగ్టన్‌లో మొదటిసారి సమావేశమైనారు. ఆసమావేశంలో ఇద్దరికీ మాట్లాడుకోవలసిన అంశమేదీ పరిశీలిస్తున్నదని నివారించడం తప్ప అమెరికా ప్రతినిధి ఇంకేమీ చెప్పలేక పోయారు. అప్పట్నుంచీ విషయాన్ని అమెరికా అభిప్రాయం ఏమిటో తెలియదు. కాని అమెరికా వాటా చాలా తక్కువ. ప్రేరిటేటాది ఋణ దాతల బృందం మొత్తం తొమ్మిదిమంది కొట్టడాలర్ల ఋణ సహాయం చేసింది. అందులో అమెరికా వాటా ఎనిమిది కోట్ల డాలర్లు మాత్రమే.

అమెరికా భూమిక ప్రాముఖ్యత ప్రత్యక్ష సహాయం ఇవ్వడంలో కన్నా ఉదారంగా ఋణ సహాయం ఇచ్చే ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అంతర్జాతీయాభివృద్ధి సంస్థ (ఐ. డి. ఏ) నిధులను ఏర్పడంలో వున్నది. మొదటి నుంచీ భారత్‌కు అధికంగా ఋణాలలో సగభాగం ఋణాలను ఈ సంస్థ ఇస్తున్నది. ఐ. డి. ఏ. తాను సంతకాలు చేసిన ఒప్పందాలను అమలు పరచగల స్థితిలో వుంటే భారత్‌కు ముప్పై ఎనిమిదోట్ల డాలర్ల సహాయం అధికం చాలి. ప్రస్తుతం ఐ. డి. ఏ. ఒప్పందాలను అమలు పరచలేక పోతున్నది. ఎందుచేతనంటే అమెరికా ఐ. డి. ఏ.కి ఇంకా డబ్బు ఇవ్వలేదు. సంస్థ నిధులలో అధిక భాగాన్ని అమెరికాయే సమకూర్చి పెడుతున్నది.

అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక దూత శ్రీ కానలీ సింగపూర్‌ను సందర్శించినప్పుడు శ్రీమతిగాంధీతో తాను అమెరికా సహాయం గురించి చర్చిస్తానని చెప్పారు. శ్రీ నిక్సన్ క్రిందటి దాది సహాయాన్ని తగ్గించివేశాక భారత్ యావత్తు అమెరికా సహాయ కార్యక్రమాన్ని కుణ్ణంగా పరిశీలించింది. భారత్ విదేశీ సహాయం లేకుండా బ్రతకడం నేర్చుకోవాలని శ్రీమతి గాంధి తరచు చెబుతూ వస్తున్నారు. స్వావలంబన అవసరాన్ని ఆమె పదేపదే నొక్కి చెబుతున్నారు. విదేశీ సహాయం క్రమేపీ అంతరించి పోవాలన్న విషయాన్ని మొత్తం మీద భారతీయ అధికారులు, అర్థశాస్త్రవేత్తలు గుర్తించారు. అందువల్ల శ్రీ కానలీకి భారత్‌లో అమెరికా సహాయ సమస్యపై సానుభూతితో అర్థం చేసుకునే దోరణి కనబడుతుంది. అమెరికా భారత్‌కు అంగీకారమైన షరతులపై, రాజకీయ పరమైన షరతులకు ముడి పెట్టకుండా సహాయం ఇస్తే, అని భారత్‌కు అంగీకారమే. కాని తన సార్వభౌమాధికారానికి ముప్పు తెచ్చే ఎటువంటి సహాయాన్ని భారత్ అంగీకరించదు.

శ్రీమతి గాంధి ఇటీవల విదేశాలను సందర్శించినప్పుడు భారత్‌కు అమెరికాతో సంబంధాలను బాగు చేసుకోవాలని వున్నదని స్పష్టం చేశారు. పశ్చిమపాకిస్తాన్ పట్ల వైఖరిపేమలో అధ్యక్షుడు నిక్సన్ కావాలని బంగ్లాదేశ్ పడ్డ బాధలను, భారత్—పాకిస్తానీ సంఘర్షణకు తాత్రుపాటుతో వేసిన మొదటి అడుగు అని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పీలూమోడి నిన్న ఇక్కడ అన్నారు.

ఇలాంటి అడుగులు ఇంకా ఎన్నో వేయవలసి ఉన్నది. ఏ పరిష్కారం కుదరాలన్నా, గత 25 సంవత్సరాలుగా ఉభయ పక్షాలవారిని పీడిస్తూ, మన సంబంధాలను దెబ్బతీస్తున్న అనుమానాలను నిర్మూలించాలి అని ఆయన తెల్పారు.

రెండుదేశాలు ఉజ్వలమైన భవిష్యత్తుకోసం పురోగమించాలంటే కావలసింది యుద్ధ విషయాలు, స్నేహపాత్రమేకాని సంఘాలు, ఒప్పందాలు కావు అని కూడా శ్రీ మోడి అన్నారు.

హిందూమహాసభ విమర్శ

న్యూఢిల్లీ, జూలై 4: సిమ్లాలో కుదుర్చుకున్న భారత—పాకిస్తాన్ ఒప్పందం క్రింద, పాకిస్తాన్ భూభాగం నుంచి తన సైన్యాలను ఉపసంహరించుకొనడానికి అంగీకరించి, భారత దేశం నష్టపోయింది అఖిలభారత హిందూ మహాసభ కార్యవర్గం విమర్శించింది.

జమ్మూ—కాశ్మీర్‌లో 1971 డిసెంబరు 17వ తేదీన టికి ఉన్న యుద్ధ విరమణ రేఖను మార్చడానికి ఉభయ దేశాలలో ఏదీ ప్రయత్నించదన్న హామీకి అర్థం, పాకిస్తాన్ దురాక్రమణ క్రింద ఉన్న కాశ్మీర్ భూభాగాన్ని స్వాధీనం చేసుకునేందుకు భారత్ కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడని చెప్పకొనవలసి వుంటుందని కార్యవర్గం ఒక తీర్మానంలో తెల్పింది.

పాక్ ప్రతినిధుల హర్షం

న్యూఢిల్లీ, జూలై 4: భారత్—పాకిస్తాన్ అధినాయక సమావేశంలో పాల్గొన్న పాకిస్తానీ ప్రతినిధివర్గంలోని కొందరు ప్రముఖులు, సిమ్లా ఒప్పందంపై హర్షం ప్రకటించారు.

పాకిస్తాన్ రాజకీయ వ్యవహారాలు, కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ గుల్షాన్ ముక్తపా ఒబోయ్ ఆకాశవాణి విలేకరికిఇచ్చిన ఒకఇంటర్వ్యూలో మాట్లాడుతూ, ఉభయదేశాల భవిత వ్యాసికి ఈ ఒప్పందం సుస్థిరమైన పునాదిని సమకూర్చిందనీ, 'ఈ దోరణిలోనే మరం కృషిచేస్తే అన్ని సమస్యలు పరిష్కరించుకొనడమ్మని అన్నారు.

మరొక మంత్రి శ్రీ సాయాత్‌మహమ్మద్ ఖాన్ ప్రజలిగిస్తూ, ఉభయదేశాల మధ్య సంబంధాలను పీలైనంత ఎక్కువగా పెరుగు పరచుకోవడానికి ఛస్తుడు కృషి చేయవచ్చునన్నారు. తమ దేశంపట్ల భారత్‌లో చాలా సుహృద్భావం ఉన్నట్లు తమకు తోచిందని కూడా ఆయన అన్నారు.

ఈ ఒప్పందం భారత ఉపఖండంలో సుస్థిర శాంతిసాధనకుసత్ఫలితంకలగాలన్నదే ప్రతిఒక్కరిదనీ వాయువ్య సరిహద్దు రాష్ట్రం గవర్నరు, జాతీయ అవామీపార్టీ వాయకుడు అయిన శ్రీ సికందర్‌ఖాన్‌ఖటిక్ అన్నారు.

ఉభయదేశాలు తమ మధ్యగల వివిధ సమస్యలను గౌరవప్రదమైన విధంగా పరిష్కరించు కొవడానికి ఈ ఒప్పందం తోడ్పడగలదని కూడా ఆయన అన్నారు.

వాయువ్య సరిహద్దురాష్ట్రం ముఖ్యమంత్రి, జమియత్ ఉలేమా ఇస్లాం పార్టీ నాయకుడు అయిన మఫ్తీ మహమ్మద్, ఈ ఒప్పందం ఉభయ దేశాల మధ్య రాజీ సాధనకు తోడ్పడగలదన్నారు.

గయానా హర్షం

జార్జిటౌన్, జూలై 4: భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ జుల్. ఎ. భుట్టోల మధ్య సిమ్లాలో కుదిరిన శాంతి ఒప్పందం పట్ల గయానా హర్షం వ్యక్తం చేసింది.

"గయానాకు అత్యంత సన్నిహితమైన స్నేహ సంబంధాలు కల ఈ రెండు రాజ్యాల మధ్య సుస్థిర శాంతి నెలకొనే అవకాశం ఈ ఒప్పందం వల్ల ఏర్పడింది" అని గయానా అటార్నీ జనరల్, విదేశ వ్యవహారాల మంత్రి అయిన శ్రీ ఎస్. ఎస్. రామ్‌ఫాల్ వ్యాఖ్యానించారు.

శ్రీ ఎస్. విశ్వం

సురన్‌సింగ్‌కు హామీ ఇవ్వక ఆయన ఆ దేశానికి రహస్యంగా అయుధాలను సమకూర్చి చేశారు. 'పాకిస్తాన్ పట్ల మొగ్గు' చూపించవలసిందిగా ఆదేశాలు ఇచ్చారు. భారత రాయబారిని వెళ్ల గొట్టాలని చూశారు. ఆయనను నిర్లక్ష్యం చేయాలని ఆదేశించారు. బంగాళా భాషానికి సప్తమ సవుతా దళాన్ని పంపించారు. సమితిలో భారత్‌కు విరుద్ధంగా లోకాభిప్రాయాన్ని కూడదీసుకు రావడానికి అమెరికా కృషి చేసింది. యుద్ధానికి వెళ్లారంటూ తరచు భారత ప్రధానిని దుయ్యబట్టడం జరిగింది. ఈ అంశాలన్నీ భారత్—అమెరికా సంబంధాలు త్వరితగతిని క్షీణించి పోవడానికి దోహదం ఇచ్చాయి.

యుద్ధం జరిగిన అరు నెలలకు కూడా శ్రీ నిక్సన్ తన భారత వ్యతిరేక దోరణిని కొనసాగిస్తున్నట్టు స్పష్టంగా కనిపిస్తున్నది. భారత్‌కు ప్రపంచ బ్యాంకు ఇచ్చే సహాయానికి సహాయ నిరాకరణ అమెరికాకు ఇష్టం లేదు. అమెరికా అలుష్టతే ఈ విషయాన్ని స్పష్టంగా చాటి చెబుతున్నది. సహాయాన్ని అమెరికా రాజకీయాస్త్రంగా పరిగణిస్తున్నదనే దీని అర్థం కూడా. భారత ఋణదాతల బృందం పారిస్‌లో సమావేశమైనప్పుడు భారత్‌కు సహాయం ఇచ్చే విషయాన్ని తమ ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తున్నదని నివారించడం తప్ప అమెరికా ప్రతినిధి ఇంకేమీ చెప్పలేక పోయారు. అప్పట్నుంచీ విషయాన్ని అమెరికా అభిప్రాయం ఏమిటో తెలియదు. కాని అమెరికా వాటా చాలా తక్కువ. ప్రేరిటేటాది ఋణ దాతల బృందం మొత్తం తొమ్మిదిమంది కొట్టడాలర్ల ఋణ సహాయం చేసింది. అందులో అమెరికా వాటా ఎనిమిది కోట్ల డాలర్లు మాత్రమే.

అమెరికా భూమిక ప్రాముఖ్యత ప్రత్యక్ష సహాయం ఇవ్వడంలో కన్నా ఉదారంగా ఋణ సహాయం ఇచ్చే ప్రపంచ బ్యాంకు అనుబంధ సంస్థ అంతర్జాతీయాభివృద్ధి సంస్థ (ఐ. డి. ఏ) నిధులను ఏర్పడంలో వున్నది. మొదటి నుంచీ భారత్‌కు అధికంగా ఋణాలలో సగభాగం ఋణాలను ఈ సంస్థ ఇస్తున్నది. ఐ. డి. ఏ తాను సంతకాలు చేసిన ఒప్పందాలను అమలు పరచగల స్థితిలో వుంటే భారత్‌కు ముప్పై ఎనిమిదోట్ల డాలర్ల సహాయం అధికం చాలి. ప్రస్తుతం ఐ. డి. ఏ. ఒప్పందాలను అమలు పరచలేక పోతున్నది. ఎందుచేతనంటే అమెరికా ఐ. డి. ఏ.కి ఇంకా డబ్బు ఇవ్వలేదు. సంస్థ నిధులలో అధిక భాగాన్ని అమెరికాయే సమకూర్చి పెడుతున్నది.

అధ్యక్షుడు నిక్సన్ ప్రత్యేక దూత శ్రీ కానలీ సింగపూర్‌ను సందర్శించినప్పుడు శ్రీమతిగాంధితో తాను అమెరికా సహాయం గురించి చర్చిస్తానని చెప్పారు. శ్రీ నిక్సన్ క్రిందటి దాది సహాయాన్ని తగ్గించివేశాక భారత్ యావత్తు అమెరికా సహాయ కార్యక్రమాన్ని కుణ్ణంగా పరిశీలించింది. భారత్ విదేశీ సహాయం లేకుండా బ్రతకడం నేర్చుకోవాలని శ్రీమతి గాంధి తరచు చెబుతూ వస్తున్నారు. స్వావలంబన అవసరాన్ని ఆమె పదేపదే నొక్కి చెబుతున్నారు. విదేశీ సహాయం క్రమేపీ అంతరించి పోవాలన్న విషయాన్ని మొత్తం మీద భారతీయ అధికారులు, అర్థశాస్త్రవేత్తలు గుర్తించారు. అందువల్ల శ్రీ కానలీకి భారత్‌లో అమెరికా సహాయ సమస్యపై సానుభూతితో అర్థం చేసుకునే దోరణి కనబడుతుంది. అమెరికా భారత్‌కు అంగీకారమైన షరతులపై, రాజకీయ పరమైన షరతులకు ముడి పెట్టకుండా సహాయం ఇస్తే, అని భారత్‌కు అంగీకారమే. కాని తన సార్వభౌమాధికారానికి ముప్పు తెచ్చే ఎటువంటి సహాయాన్ని భారత్ అంగీకరించదు.

శ్రీమతి గాంధి ఇటీవల విదేశాలను సందర్శించినప్పుడు భారత్‌కు అమెరికాతో సంబంధాలను బాగు చేసుకోవాలని వున్నదని స్పష్టం చేశారు. పశ్చిమపాకిస్తాన్ పట్ల వైఖరిపేమలో అధ్యక్షుడు నిక్సన్ కావాలని బంగ్లాదేశ్ పడ్డ బాధలను, భారత్—పాకిస్తానీ సంఘర్షణకు తొలిమెట్టు అని స్వతంత్రపార్టీ అధ్యక్షుడు శ్రీ పీలూమోడి నిన్న ఇక్కడ అన్నారు.

ఇలాంటి అడుగులు ఇంకా ఎన్నో వేయవలసి ఉన్నది. ఏ పరిష్కారం కుదరాలన్నా, గత 25 సంవత్సరాలుగా ఉభయ పక్షాలవారిని పీడిస్తూ, మన సంబంధాలను దెబ్బతీస్తున్న అనుమానాలను నిర్మూలించాలి అని ఆయన తెల్పారు.

రెండుదేశాలు ఉజ్వలమైన భవిష్యత్తుకోసం పురోగమించాలంటే కావలసింది యుద్ధ విషయాలు, స్నేహపాత్రమేకాని సంఘాలు, ఒప్పందాలు కావు అని కూడా శ్రీ మోడి అన్నారు.

భారత్,పాక్ లమధ్య శాంతి స్నేహాలకు తోడ్పడే చర్య

సిమ్లా ఒప్పందంపై సాదిక్ ఆలీ హర్షం

న్యూఢిల్లీ, జూలై 4: సిమ్లా ఒప్పందం భారత పాకిస్తాన్‌దేశాల మధ్య శాంతి, స్నేహ సంబంధాల అభివృద్ధికి తోడ్పడే గణనీయమైన చర్య అని సంస్థ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ సాదిక్ ఆలీ అభిప్రాయపడ్డారు.

ఈ ఒప్పందాన్ని నిజాయితీతో అమలు జరిపితే పాకిస్తాన్‌తో సంప్రదమైన నూతన సంబంధం ఏర్పాటుకు పటిష్టమైన పునాది ఏర్పడగలదని కూడా ఆయన ఒక పత్రికా ప్రకటనలో తెల్పారు.

అయితే అధినాయక సమావేశంలో షేక్ ముజిబుర్ రహ్మాన్ పాల్గొనక పోవడంవల్ల ఫలితాలకు కొన్ని పరిమితులు ఏర్పడ్డాయని శ్రీ సాదిక్ ఆలీ అన్నారు.

పాకిస్తాన్ బంగ్లాదేశ్‌ను గుర్తించి ఈ మాట జరిగే అధినాయక సమావేశంలో షేక్ ముజిబుర్ రహ్మాన్ పాల్గొనే అవకాశం కల్పించనలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

కామరాజు హర్షం

మద్రాసు, జూలై 4: భారత—పాకిస్తాన్ దేశాలమధ్య వివిధసమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకొనడానికి స్నేహపూరిత వాతావరణం ఏర్పడేందుకు సంస్థా కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్ ఆనందం వ్యక్తంచేశారు.

ఉభయదేశాల నాయకులు ఇకపై జరిపే సమావేశాలలో కూడా ఇలాంటి వాతావరణం కొనసాగి, సమస్యలను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునే అవకాశం కలుగుతుందన్న ఆశాభావాన్ని కూడా ఆయన వెల్లడించారు.

హర్యానా ముఖ్యమంత్రి ఆశాభావం

చండీగఢ్, జూలై 4: హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్, భారత్, పాకిస్తాన్ దేశాలమధ్య కుదిరిన ఒప్పందం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, విద్వేషం, ఉద్రిక్తత తొలగిపోయి, సుహృద్భావ పూరిత వాతావరణం పరవళ్లు తొక్కగలదని విశ్వాసం ఏర్పడినప్పుడు ఉభయ దేశాల మధ్య కల సమస్యలన్నీ త్వరలోనే పరిష్కారం కాగలవని తెల్పారు.

యు. పి. ముఖ్యమంత్రి హర్షం

వారణాశి, జూలై 4: సిమ్లా ఒప్పందం ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి సాధించిన చరిత్రాత్మకమైన విజయమని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠి అభివర్ణించారు.

చర

చలనచిత్ర వార్తలు

రాజస్థాన్ ఎడారిలో 'పాపం పసివాడు'

స్వార్థం మానవులలో రానురాను వెర్రితలలు వేస్తోంది. స్వార్థానికి బానిసలైన మానవులు మానవత్వాన్ని మరిచిపోయి భయంకరమైన అడవిమృగాల కంటే క్రూరముగా ప్రవర్తిస్తారు. తమ పైశాచిక హస్తాన్ని చివరకు పసిపాపల మీద కూడా ప్రసరించి వారిని అష్టకష్టాలపాలు చేయటానికి కూడా వెనుకాడరు. మానవత్వాన్ని మరిచిపోయి దానవులుగా సంచరించిన కొందరు పేరాశపరుల స్వార్థానికి— ధనదాహానికి నలిగిపోయిన పసివాడి కరుణా పూరితమైన గాథే 'పాపం పసివాడు.

ఎడారిలో దృశ్యాల చిత్రీకరణకు రాజస్థాన్‌లో వున్న ఎడారిని ఎన్నుకొని పూర్ణచంద్రరావు తన సిబ్బందిని అక్కడికి చేర్పించారు. మండుటెండలో 128 డిగ్రీల వేడిలో పసివాడి పాత్ర ధరిస్తున్న రాము చిన్నకుక్క టామీతో 27 రోజులు అష్టకష్టాలు అనుభవించాడు. సరైన వాహన సౌకర్యాలు లేవు. ఒంటెలే కార్లు. త్రాగటానికి మంచినీళ్ళు లేని ఆ ప్రాంతంలో నీళ్లకే 10 వేలరూపాయలు ఖర్చు పెట్టారు. దాదాపు పాకిస్థాన్ సరిహద్దుల్లో వున్న ఆ ప్రాంతమంతా యిసుక పాముల మయం. ప్రమాదభరితమైన ఆ పాముల మధ్య ఏ వంక చూచినా అనంతమైన ఎడారిలో ఆపాయలను ఉపాయంతో ఎదుర్కొంటూ ప్రతి క్షణం ప్రాణగండంగా 27 రోజులు గడిపి రెండు పాటలతో పాటు, కొన్ని ముఖ్యమైన దృశ్యాలు చిత్రీకరించటం భగీరథుడు గంగను భూమికి తెచ్చినంత పనయింది. అయినా కార్యశూరులెప్పుడూ కష్టానికు భయపడరు. పూర్ణచంద్రరావు, దర్శకుడు రామచంద్రరావు, చాయాగ్రాహి దర్శకుడు కన్నప్పల శ్రమ వృథా కాలేదు. ఈస్ట్‌మన్ కలర్‌లో ఎడారి దృశ్యాలు అపూర్వంగా వున్నాయంటున్నారు రసజ్ఞులు చూచిన వారందరూ.

ఏ. శేషగిరిరావు నిర్మిస్తున్న యీ చిత్రంలో ఎస్వీ రంగారావు, నాగేష్, రాజబాబు, నాగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, ఆనందమోహన్, దేవిక, సూర్యకాంతం, చాయాదేవి, విజయశ్రీ, నాగశ్రీ ముఖ్యపాత్రధారులు. లక్ష్మీ విడుదల.

శ్రీ పూర్ణా మూవీస్ ప్రొడక్షన్ నెం 1

ప్రేమించిన వ్యక్తి కోసం సిరిసంపదలని, కన్నవారిని వదలి, అతని పంచన చేరిన ఆదర్శవంతమైన స్త్రీ— అటు రక్తాన్ని పంచుకపుట్టి కూడా తెమిని ద్వేషించి, కలిమి కోసం, అంగలార్చిన కూతురు— ఉత్తర దక్షిణ ధ్రువాల అంతరంగల యీ రెండు పాత్రలను కుమారి చంద్రకళ అద్భుతంగా పోషిస్తోంది.

చంద్రకళతో పాటు ఈ చిత్రంలో కృష్ణంరాజు, చంద్రమోహన్, ధూళిపాళ, రమణారెడ్డి, కొమ్మినేని శేషగిరిరావు, మాడా వెంకటేశ్వరరావు, శాయికుమారి, విజయభానులతో పాటు క్రొత్తనటుడు సత్యన్నారాయణ టిక్షిల్ పరిచయం చేయబడుతున్నారు.

ఎన్నో గొప్ప చిత్రాలకు దర్శకత్వం వహించి అఖిలభారత ఖ్యాతి నార్జించి, ప్రేక్షకుల హృదయాలలో ప్రముఖస్థానాన్ని ఆక్రమించిన సత్యనారాయణ దర్శకత్వం వెరవుతున్న యీ చిత్రానికి అభ్యుదయ రచయిత రాచకొండ విశ్వనాథశాస్త్రి తొలిసారిగా రచన గావించారు.

సంగీతం : కె. వి. మహాదేవన్, కెమెరా: శేఖర్ అండ్ సింగ్, ఆర్ట్ : బి. ఎస్. కృష్ణ, అసోసియేట్ డైరెక్టర్ : కె. సుబ్బారావు, సహనిర్మాతలు : సి. ఆర్. కృష్ణ, డి. కృష్ణారావు.

నిర్మాత : ఎ. పూర్ణచంద్రరావు, ఎం. ఏ. శేఖర్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం : సత్యనారాయణ. విశాలాంధ్ర అంతటా శ్రీ ఫిలిమ్స్ ద్వారా విడుదల.

'జీవన తరంగాలు'

మనుష్యుల ప్రవర్తన బట్టి వారి ప్రవృత్తులు నిర్ణయించటం పొరపాటు. కొందరి ప్రవర్తన అనుమానస్పదంగా వున్నా బుద్ధిగుణం మేలిమి బంగారంలా వుంటుంది కొందరు పైకి ఎంతో మెత్తగా కనిపించినా చాటుమాటు వ్యవహారాల్లో అరితేరి వుంటారు. అలాగే ఒకవ్యక్తి వతనం అవటానికి కూడా పరిస్థితులే కారణభూతమవుతాయి. ఉన్నత వంశంలో జన్మించినవారైనా కుసంస్కారంలో ఆధునిక నాగరికతకు లోబడి జీవితాన్ని వక్రమార్గంలో నడుపుకున్నవారెందరో వున్నారు. ఈ సత్యాలన్నింటిని క్రోడీకరించి శ్రీమతి యర్రంవపూడి సులోచనారాణి రచించిన జీవనతరంగాలు ను సురేష్ మూవీస్ నిర్మాత రామానాయుడు నిర్మిస్తున్నారు.

యువదర్శకుడు తాతినేని రామారావు దర్శకత్వంలో నిర్మింపబడుతున్న ఈ చిత్రం 5 రీళ్లు వచ్చింది.

శోభన్‌బాబు, కృష్ణంరాజు, చంద్రమోహన్ గుమ్మడి, పద్మనాభం, వాణిశ్రీ, లక్ష్మి, సూర్యకాంతం మొదలగు వారు పాల్గొంటున్న ఈ చిత్రానికి—మాటలు : సినిసెట్టి, కెమెరా ఎస్. వెంకటరత్నం, సంగీతం : రాఘవులు, కూర్పు : మార్తాండ్, ఆర్టు : ఎన్. కృష్ణారావు, అసోసియేట్ డైరెక్టర్ : చెరువు ఆంజనేయశాస్త్రి. విడుదల : నవయుగ.

శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ ఎంటర్‌ప్రైజెస్ ప్రొడక్షన్ నెం. 11

వ్యసనానికి బానిసై, స్వార్థానికి మనిషి దాసుడైనప్పుడు తప్పకుండా ఏదో నేరం చెయ్యటం సహజం. అటువంటి వ్యక్తి హృదయంలో దయ, జాలి, అంతఃకరణ దీపం పెట్టి గాలించినా దొరకవు. నేరం చేసిన వ్యక్తిని న్యాయశాస్త్ర రీత్యా చట్టపూర్వకంగా శిక్షించటం సహజం. అయితే ఆ శిక్ష మనిషిలో శారీరకంగా మార్పు తెస్తుంది గాని, మానసిక పరివర్తన తెచ్చి వంచి మార్గాన పెట్టదు. చేసిన తప్పు తెలియచెప్పి పశ్చాత్తాపం అనే అగ్నిలో పవిత్రమైనవాడే మనిషిలో స్థిరమైన పరివర్తన కలుగుతుంది.

కట్టుబెంచుకున్న అంబోతులా సంఘం కట్టుబాటును తప్పి వ్యవహరించిన వ్యక్తి హృదయాన్ని శిక్షతో గాక ప్రేమతో జయించటానికి జరిగిన ప్రయత్నమే సుందర్‌లాల్ సహాతా సమర్పించు శ్రీకాంత్ అండ్ శ్రీకాంత్ వారి మహోజ్వల చిత్రం ప్రొడక్షన్ నెం.11

ఉన్నతాదర్శాలు, ఉత్తమ అభిరుచులు గల విఖ్యాత దర్శకులు శ్రీ కె. ఎస్. ప్రకాశరావు దర్శకత్వంలో తయారవుతున్న ఈ ప్రబోధాత్మక, ప్రయోజనాత్మక చిత్రంలో— శోభన్‌బాబు, నాగభూషణం, నాగయ్య, రమణారెడ్డి, ఎన్. వరలక్ష్మి, జయంతో పాటు కొత్తనటుడు వివేకానంద్ పరిచయం చెయ్యబడుతున్నారు.

రచన : సముద్రాల, సంగీతం : ఆదినారాయణరావు, కెమెరా : శ్రీకాంత్, ఆర్ట్: బి. చలం, కూర్పు : ఎన్. పి. ఎస్. కృష్ణ, నిర్వహణ : ఎన్. రామదొర్లై, అసోసియేట్ డైరెక్టర్స్ : కె. రాఘవేంద్రరావు, ప్రకాశరావు, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ : మధుభాయ్ పటేల్. నిర్మాతలు : శ్రీకాంత్ సహాతా, శ్రీకాంత్ పటేల్. విడుదల : రాజశ్రీ రిలీజ్.

'ఇల్లాలు—ఇల్లాలు' లోనా జి శ్రీ.

శక్తిమూవీస్ "ఇన్‌స్పెక్టర్ భార్య" చిత్రంలో కృష్ణ, మందాకిని.

"భక్త పోతన్న"లో జగ్గయ్య, విజయనిర్మల.

'మురళీకృష్ణ' షూటింగ సమయంలో నీలం సంజీవరెడ్డి, అక్కినేని పుల్లయ్య.

నేను దర్శకుడ్ని ఎలా అయ్యాను... —పి. పుల్లయ్య

అరవై నిండినా, యిరవై ఏండ్ల వాడికి తీసిపోని, హుషారు పుల్లయ్యకి ఎక్కడ నుండి వచ్చాయో? ఎప్పుడు చూచినా, నవ్వుతూ, సరదాగా, చిన్నపిల్లవాడి లాగా కనిపిస్తారు. కల్లాకపటం తెలియని వ్యక్తి. నిర్వర్యం, నిరాడంబరత ఆయనకు తోబుట్టువులు. చేతనయితే సహాయం చేస్తారు. లేదనకు కూడా అవకారం చెయ్యలేరు.

హీరో నాగేశ్వరరావు పైకి ఎదుగుతూ సొంతం మార్చినప్పుడు, ఆయనతో అక్కడ చిత్రాలు నిర్మించడానికి పూనుకున్న నలుగురిలో పుల్లయ్య ఒకరు.

నిరుడు ఆయనకి షష్టిపూర్తి జరిగింది విజయా గార్డెన్‌లో అత్యంత వైభవంగా జరిగిన యీ ఆరవై ఏండ్ల పండుగకు దక్షిణాది చిత్ర పరిశ్రమ తరలి వచ్చింది. జై హింద్ సత్యం పుల్లయ్యగారి పట్ల తనకున్న గౌరవమర్యాదలను నిరూపించారు.

అరవై ఒకటవ సంవత్సరం నిండిన పుల్లయ్య గారిని, గోపాలపురంలోని వారి ఆఫీసులో కలిసి, వారి నెండితెర జీవిత విశేషాలను అడిగాను. వారు చెప్పిన విషయాలను ఆంధ్రపత్రిక పాఠకులకు తెలియజేస్తున్నాను.

బి. ఏ తర్వాత...

ప్ర: మీరు ఎంతవరకు చదువుకున్నారు?

జ: మద్రాసు అయోలా కళాశాలలో బి.ఏ. డిగ్రీ పొందాను. ప్రయివేటుగా ఎం.ఏ.కి రాద్దామనుకుని, మానేశాను.

ప్ర: చదువయిం తర్వాత వుద్యోగ ప్రయత్నాలు చెయ్యలేదా?

జ: రెండు, మూడు చోట్ల దరఖాస్తులు పెట్టి పూరుకున్నాను.

ప్ర: మీకు నాటకానుభవం వుందా?

జ: కళాశాలలో జరిగిన అన్ని నాటకపోటీల్లో నాదే ప్రథమబహుమతి వచ్చేది. ఒక నాటకంలో నాకు వుత్తమ నటుడు బహుమతిని ప్రదానం చేస్తూ, శ్రీ వేపా రామదాసు పంతులు నన్ను ఒక ఉత్తమ నటుడిగా, ఉత్తమ పౌరుడిగా రావాలంటూ ఆశీర్వదించారు. వారి ఆశీర్వాదమే నన్ను కళారంగానికి లాగింది.

కామెడీ సింగర్

ప్ర: మీకు సినిమారంగంలో పరిచయం ఎలా ఏర్పడింది?

జ: నా మిత్రుడు శ్రీ కృష్ణమూర్తి చేత పాడిద్దామని కొలంబియా ఆఫీసుకు వెళ్ళాను. వాళ్ళు నాచేత పాడించారు.. నేను ఆరు కామెడీ పాటలను పాడాను.అప్పుడు, ఆ కంపెనీకి జనరల్ మేనేజరుగా వుండిన రామన్‌గారు నన్ను తనకు సహాయకుడిగా నియమించారు. గ్రామఫోను రికార్డుల కోసం యడవల్లి సూర్యనారాయణ, అద్దంకి శ్రీరామమూర్తి గార్ల చేత కొలంబియాలో పాడించాను. కొంతకాలం అక్కడ వుండి, నా అంతట నేనే కొలంబియాకు స్వస్తి చెప్పాను?

ప్ర: తర్వాత ఎక్కడ,ఏహోదాలో చేరారు?

జ: స్టార్ కంబైన్స్ 'పరిశ్చంద్ర' చిత్రాన్ని నిర్మించారు. దానికి సహాయదర్శకుడిగా తమిళ చిత్రం ప్రేమబంధన్, ఒక తెలుగు వాడు, తమిళ చిత్రాన్ని డైరెక్ట్ చెయ్యడం తనతోనే ప్రారంభమైంది.

ప్ర: మీరు ఏ చిత్రంలోనైనా నటించారా?

జ: శ్రీ జగ్గయ్యగారి శభాష్ పాపన్నలో నటించాను.

హిందీకి కో-డైరెక్టర్

కొల్హాపూర్‌లో మాయాబజార్‌ను తీసిపెట్టాను. బాలాజీ ఫండేర్కర్‌తో వుంటూ కర్ణ చిత్రాన్ని తయారు చేశాను. అజాతవీర్ హిందీ సినిమాకి నేను కో—డైరెక్టర్ని. ఇవిగాక భాగ్యలక్ష్మి, నారదనారది, బండరాముడు, అదిక్కడు తిరుడన్ చిత్రాలకు డైరెక్ట్ చేశాను.

అర్ధాంగి చిత్రం ఆర్టిస్టు నాగేశ్వరరావు, నటి జీవితంలో ఎత్త పల్లాలను తెచ్చింది.

ప్ర: మీ చిత్రాలకు అవార్డు లేమయినా వచ్చాయా?

జ: అర్ధాంగి, సిరిసంపదలు, జయభేరి, చిత్రాలకు వచ్చాయి.

పద్మశ్రీ స్థాపన

1957 లో పద్మశ్రీ సంస్థను నా బావమరిది వి. వెంకటేశ్వర్లు పేరిట ప్రారంభించాను. మొదటి కానుకగా వెంకటేశ్వర మహాత్మ్యం ఎన్టీఆర్—సావిత్రి జోడీతో నిర్మించాను.

ఎన్టీ ఆర్‌కి పురాణ పురుషుడన్న పేరు యీచిత్రం ద్వారా లభించింది. ఈ బ్యానర్‌లో మురళీకృష్ణ, ప్రాణమిత్రులు, ప్రేమించి చూడు, అల్లుడే మేనల్లుడు' చిత్రాలకు దర్శకత్వం వహించాను.

"కళా శిఖామణి"

ప్ర: మిమ్మల్ని ఎవరెవరు సన్మానం చేశారో తెలుసుకోవచ్చా?

జ: దక్షిణ భారత నాట్యసంఘం, సంగీత—నాటక సంఘం, ఆంధ్ర కళాపరిషత్తు, లలితకళాసమితి (రాజమండ్రి), మిత్రమండలి (కావలి) గాక అనేక సంస్థలు నన్ను సన్మానించాయి. సంగీత నాటక సంఘం నాకు కళాశిఖామణి బిరుదాన్ని కూడ ప్రసాదించింది.

"ప్రేమకోసం"

ప్ర: ప్రస్తుతం మీరు నిర్మించే చిత్రాన్ని గురించి..?

జ: ప్రస్తుతం ఈస్ట్‌మన్ కలర్‌లో ఒక సాంఘికాన్ని నిర్మిస్తున్నాను. పది రీళ్లు తయారైంది. ప్రేమకోసం అని పేరు పెట్టాను. ఈ చిత్రంలో నాగేశ్వరరావు, రంగారావు, గుమ్మడి, రాజబాబు, సత్యనారాయణ, వాణిశ్రీ, లక్ష్మి, శాంతకుమారి, రమాప్రభ, నిర్మల, (జగ్గయ్య, సూర్యకాంతం, గెస్టులుగా) ప్రధాన పాత్రధారులు.

ప్ర: మీ తర్వాతి ప్రాజెక్టు ఏమిటి?

జ: 'వెంకటేశ్వర మహాత్మ్యం' మళ్ళీ తీద్దామనుకుంటున్నాను.

—శ్రీ నివాస్

పుల్లయ్య షష్టిపూర్తి సంరంభం.

'మనంపోం మాంగల్యం' లోకేషన్ సందర్భంగా.

ప్రత్యేక ఇంటర్వ్యూ

జ: ఇద్దరు. పెద్దమ్మాయి పద్మావతి జూన్11వ తేది,1939లో, రెండవఅమ్మాయి డిశంబరు 31వ తేది, 1940 లో పుట్టారు. అంతటితో ఫుల్‌స్టాప్.

ప్ర: మీ సినిమారంగ అనుభవాలను...?

జ: ఫేమస్ ఫిలిమ్స్ స్థాపించి, శాంతకుమారి, సి. ఎస్. ఆర్. నాయుడీనాయకులుగా వెంకటేశ్వర మహాత్మ్యం నిర్మించాను. ఈచిత్రం సంచలనం కలిగించింది. ధర్మపత్నిలో నేను సినిమాటోగ్రాఫర్ నాగేశ్వరరావు చేత ఒక బాలుడి వేషం వేయించాను. అదే చిత్రంలో శాంతకుమారి, భానుమతి సరసన, పుష్పలతో హనుమంతరావును కథానాయకుడిగా పరిచయం చేశాను.

గుబ్బి కర్ణాటక కంపెనీ నిర్మించిన సుభద్ర కన్నడ చిత్రాన్ని, శరవణ భవ నిర్మించిన వనంగాముడి, మనంపోల్ మాంగల్యంనారాయణ్ అండ్ కంపెనీ తమిళ చిత్రాలకు దర్శకత్వం వహించాను. నేను డైరెక్ట్ చేసిన మొదటి తమిళ చిత్రం తిరుగుబాటు, పిట్టుకొరి, ధర్మదేవత, అర్ధాంగి, పెన్నిన్ పెరుమై చిత్రాలు దర్శకత్వం నెరపాను. నా దర్శకత్వంలో భక్తజన తమిళ చిత్రం తయారైంది.

రాగిణి సంస

ప్ర: రాగిణి సంస్థ మీదేనా?

జ: అవును. 1947 లో స్థాపించాను. యణ, వాణిశ్రీ, లక్ష్మి, శాంతకుమారి, రమాప్రభ, నిర్మల, (జగ్గయ్య, సూర్యకాంతం, గెస్టులుగా) ప్రధాన పాత్రధారులు.

ప్ర: మీ తర్వాతి ప్రాజెక్టు ఏమిటి?

జ: 'వెంకటేశ్వర మహాత్మ్యం' మళ్ళీ తీద్దామనుకుంటున్నాను.

—శ్రీ నివాస్

గోండ్వానా మహాఖండ రహస్యం

20 కోట్ల సంవత్సరాలకు పూర్వం దక్షిణార్ధగోళంలోని భూఖండాలూ, హిందూస్థానమూ కలిసి ఒకే ఖండంగా వుండేవి. ఈ మహా ఖండానికి భారతదేశంలోని ఒక భాగం పేరు—గోండ్వానా లాండ్ అన్నారు. ఆ ఖండంయొకరా భూగర్భ నిర్మాణంలోని ప్రత్యేక అక్షరాలన్నీ గోండ్వానాలో వుండడం చేత ఆ పేరు పెట్టేరు. ఆ ఖండం పెద్ద కలువ ఆకారంలో వుండేది. ఈ వేళటి భూతలం మొత్తంలో సగం వుండేది దాని వైశాల్యం. మంచులో కప్పబడిన దక్షిణ ధ్రువఖండం, ఎండలు మండిపోయే ఆఫ్రికాలు కలిసే వుండేవన్నా, రెండుచోట్లా ఒకనాడు ఒకే మాదిరి వెట్టు చేమలూ, పశు పక్షులూ ఉండేవన్నా నమ్మడం కష్టం. ఇటీవల కాలంలో శాస్త్రవేత్తలు ఈ ఖండం వుండేదని చాల గట్టిగా నమ్ముతున్నారు.

గోండ్వానాలాండ్‌ను గురించి తెలుసుకోవడం భూమి పూర్వ చరిత్ర గురించి తెలుసుకోడానికే కాదు. దానికితర ప్రయోజనాలు కూడా వున్నాయి. పూర్వకాలంలో దక్షిణార్ధ గోళంలోని ఖండాలన్నీ కలిసే వున్నట్లయితే, వాన్నింటియొక్కా, కనీసం వాని సరిహద్దు ప్రదేశాల భూగర్భ నిర్మాణం, ఖనిజ వనరులూ ఒకే విధంగా వుంటాయి. అంటే ఉదాహరణకి—దక్షిణ ఆఫ్రికాలోని వజ్రాల గనులు, దక్షిణ ధ్రువఖండం తూర్పు భాగంలోని క్వీన్ మాడ్ లాండ్‌లోకీ, దక్షిణ అమెరికా మధ్య భాగాలలోకి వ్యాపించి కనపడే అవకాశం వుంది. అలాగే ఆస్ట్రేలియాలో యురేనియం నిక్షేపాలు దక్షిణ ధ్రువఖండపు తూర్పు పశ్చిమాల మధ్య కోస్తా వెంబడే వున్న విల్కెస్‌లాండ్‌కంటా వ్యాపించి వుండవచ్చు.

గోండ్వానా లాండ్ ఒకప్పుడుండిన విషయాన్ని ధృవపరుస్తూ, ఇటీవల రాలంలో సోవియట్ శాస్త్రవేత్తలూ, విదేశీయ శాస్త్రవేత్తలూ కూడ ఎంతో సమాచారం సేకరించేరు. అది తునకలై నేడు మనం చూసే ఖండాలు ఏర్పడ్డ విధం, కారణాలూ వివరించేరు.

అంతర్జాతీయ భూభౌతిక సంవత్సర కార్యక్రమానుసారం 1957 లో సముద్ర గర్భాలనూ, దక్షిణ ధ్రువ ఖండాన్నీ అతి నిశితంగా పరీక్షించి ఎంతో సమాచారం సంపాదించబడింది. ఇందులో దక్షిణ ధ్రువ ఖండ పరిశోధన కెంతో ప్రాముఖ్యం వుంది. ఒక మొక్కలూ అవశేషాలూ, భీభూత రాక్షసి బల్లులూ (అస్ట్రోసారస్) తవ్వకాలలో దొరికాయి. ఇవి హిందూస్థానం, దక్షిణార్ధ గోళంలోని ఖండాలలోనూ మాత్రమే ఉండిన మొక్కలూ, జంతువులూను. ఉత్తరార్ధ గోళంలో లేవు. ఇవి 200—250 మిలియన్ల సంవత్సరాలకు పూర్వంనాటివి. ఈ సంవత్సరాలకు పూర్వంనాటివి. ఈ గ్లాస్సోప్టెరిక్ మొక్కలు ఆర్చోరస్ బిమ్నో స్పెరస్ జాతికి చెందినవి. ఇవి సముద్రాలను దాటలేవు. గోండ్వానా ఖండాన్నీ కలిసి వున్నప్పుడు వాటన్నింటా ఇవి వ్యాపించి వుండాలి తప్ప. ఇవి ఈ ఖండాలలో కనిపించే టందుకు మరో దారిలేదు. దక్షిణ ధ్రువ ఖండంలో పలుచోట్ల బొగ్గు నిధులు ఈ మొక్కలతో ఏర్పడ్డవే. భీభూత రాక్షసి బల్లుల విషయం కూడా అంతే. అని సముద్రాలను దాటడం జరిగే పని కాదు.

ఒక పెద్ద ఖండం వుండేదనీ, అది పగిలిపోయి ఆఫ్రికా ఖండంగా, దక్షిణ ధ్రువఖండం, ఆస్ట్రేలియా, దక్షిణ అమెరికా, హిందూస్థానాలుగా ఏర్పడిందనీ చెప్పడానికి ఎంతెంతో సాక్ష్యాధారం వుంది. అయితే ఈ మహాఖండం ఎలా ముక్కలయిపోయింది? దీనికి సమాధానంకోసం శాస్త్రవేత్తలు మహా పాగల తలాల అన్వేషణ ప్రారంభించేరు. పదేళ్ళ క్రితం వరకూ ఖండాల భూగర్భ నిర్మాణ సమాచారాన్నిబట్టి భూమి లోపలి నిర్మాణాన్ని గురించి నిర్ణయించేవారు. కాని, సముద్రశాస్త్ర, భూ భౌతిక శాస్త్ర పరిశోధనలు సమగ్రంగా సాగించడంవలన ఎన్నో కొత్త విషయాలు తెలిశాయి. కొత్త సమాచారం దొరికింది. ఈ సమాచారం ఆధారంగానే ఆ మహాఖండం అదృశ్యమైనట్లు తేలింది. భూగర్భ శాస్త్ర సమాచారం ప్రకారం 190—195 మిలియన్ల సంవత్సరాలకు పూర్వం ఆ ఖండం పగిలిపోయి ఆఫ్రికా, దక్షిణ అమెరికాలు కలిసి ఒకే ఖండంగా ఏర్పడ్డాయి. ఈ ఖండం నెమ్మదిగా ఏడాదికి కొద్ది సెంటీ మీటర్ల చొప్పున ఉత్తరానికి కదలడం ప్రారంభించింది. అదే కాలంలో మడగాస్కర్ విడబడింది.

గోండ్వానా చరిత్రలో మరో ముఖ్య ఘటన 135—140 మిలియన్ల సంవత్సరాల క్రితం జరిగింది. పైన చెప్పిన మహా ఖండాలు, ఆఫ్రికా, దక్షిణ అమెరికాలుగా విడిపోయి తొండుగా ఎడంగా జరిగిపోగోయి. హిందూస్థానం వేగంగా ఉత్తర దిశగా ప్రయాణం సాగించింది. న్యూజిలాండ్ పశ్చిమంగా కదిలింది. హిందూ మహా సముద్రంలో నేల పైకి బాగా పొడుచుకు రావడం చేత దానికి పట్టుకొని ఆఫ్రికా కదలక నిలిచిపోయింది.

గోండ్వానా లాండ్ చరిత్రలో మరో ఘట్టం 65—70 మిలియన్ల సంవత్సరాలకు పూర్వం జరిగింది. హిందూస్థానం ఆసియా దక్షిణ అంచును నడిపించింది. ఆ రెండింటి ఘర్షణలో హిమాలయాలు పుట్టేయి. కాని, ఆనాటి ప్రధాన ఘటన దక్షిణధ్రువఖండంనుంచీఆస్ట్రేలియావిడబడడం

అయితే గోండ్వానా లాండ్ చరిత్రలో జరుగుతుకు రావలసింది ఎంతో వుంది. అంతరిక్ష స్థావరంనుంచి లాసర్ కిరణాలను ఎన్నో ఏళ్ళపాటు స్థిరంగా ప్రసరింపచేయగా ఖండాలు ఎంత వేగంతో విడిపోయి ప్రయాణం చాయో తెల్కా తేల్చాలి. ప్రస్తుతం ఏడాదికి 3 సెంటిమీటర్ల వేగంతో కదులుతున్నాయని శాస్త్రవేత్తల అంచనా. ఈ కజలిక ఎప్పుడు ఆగుతుంది? ఆగుతే ఏం జరుగుతుంది? మన గోళం భవిష్యత్తుకు సంబంధించిన సమాచారం తెలుసుకోనాలంటే దాని గతం తెలుసుకోవాలి. పర్వమానం తెలియాలి. గోండ్వానా లాండ్ రహస్యాలు తెలుసుకోవాలని శాస్త్రవేత్తలు చూపే ఆతురతకు కారణం అది.

డా. ఎమ్. రాపిచ్

పద్మశ్రీ అధినేత వెంకటేశ్వర్లు.

మీ ఇంటి అందమే మీ ఆనందము



మీరు కట్టించు ఇల్లు, మీ జీవితాంతము కష్టపడి, పొదుపుగా చెర్చబడిన మీ కష్టార్జితముతో కొన్న స్థిరాస్తి. కన్న కలలు నిజమయ్యే శుభసమయము. దీనివల్ల కలుగు ప్రయోజనములను, మీ తరువాత తరములవారికికూడా శాశ్వతపరచుటకుగాను, కె.సి.పి. & దుర్గా సిమెంటుతో కట్టండి.

స్థిరముగా శాశ్వతముగా కట్టండి! కె.సి.పి. & దుర్గా సిమెంటునుపయోగించండి. ఆ సిమెంటు మీకు కావలసిన గుణములకంటే అధిక మోతాదులలో కల్గియున్నది. అంతేకాదు, ఇది గట్టిబడుట, బీటలు వారకుండుట. త్వరగ గడ్డకట్టుట, చూడచక్కని మేలురకపు చక్కదనమును కన్పింపజేయుట మొదలగు గుణములను గల్గియున్నది. అంతేకాదు. కె.సి.పి. & దుర్గా సిమెంటుయొక్క ప్రత్యేకత ఏమాత్రం కల్తీ జరిగినా మీకే తెలుస్తుంది!

కె.సి.పి. & దుర్గా సిమెంటు

తయారుచేయువారు:
ది కె.సి.పి. లిమిటెడ్.
38, మౌంటు రోడ్, మద్రాసు-6

ది ఆంధ్రా సిమెంటు కంపెనీ లిమిటెడ్.
సేల్స్ ఆఫీసు—విజయవాడ

SISTA'S-KCP-188-TEL

అఖిల భారత అంకెల పోటీ

537 బహుమతులు పంచబడును.

ఒక బహుమతికై మీ అదృష్టము పరీక్షించుకోండి.

ఎంట్రీ ఫీజు లేదు — ఇది ఒక బుద్ధివాతుర్యపు పోటీ



ఒక మొదటి బహుమతి: లాక్ డౌన్ మోటారు సైకిల్ లేక రు. 4,500/—. ఒక రెండవ బహుమతి: కొత్త పెళ్లి విజన్ సెట్ లేక రు. 3,500/—. 135 మూడవ బహుమతులు: 4 బ్యాండ్ ఆర్ఎల్డ్ (ట్రాన్సిస్టర్స్), ఒక్కొక్కదాని ఖరీదు రు. 260/—. 400 నాలుగవ బహుమతులు: ఆల్ వరల్డ్ 3 బ్యాండ్ (ట్రాన్సిస్టర్స్), ఒక్కొక్కటి ఖరీదు రు. 180 పైన చూపబడిన గళ్ళలో అడ్డంగా నిలువుగా లేక అయిమూలల యిట్లు కూడినా మొత్తం (15) పదునైదు వచ్చునట్లు పూరించవలెను. ఒక అంకెను ఒకమారు మాత్రం వాడవలెను.

ఎంట్రీ ఫీజు: ఎంట్రీ ఫీజు లేదు. ఒక బుద్ధి చాతుర్యపు పోటి.

ఎంట్రీలు పోస్టుచేయుటకు ఆఖరుతేది 17—7—72. ఫలితములు తేది 22—7—72

బహుమతులకొరకు 18 మొత్తము గల సమూహ.

4	11	3
5	6	7
9	1	8

నిబంధనలు: (1) ఎంట్రీలను పంపుటకు పోస్టుకార్డుగాగితము ఉపయోగించండి. (2) సరళము, దిద్దులు గలవి నిరాకరింపబడును. (3) ప్రమోటర్ల నిర్ణయము ఖాయమైనది, చట్టబద్ధమైనది. ఈ పోటీ విషయములో యిది యొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క సక్రమము ఆఫీషియల్ సీల్డ్ సొల్యూషన్‌లో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. (5) మొదటిసహమతి మా ఆఫీషియల్ సీల్డ్ సొల్యూషన్‌లో సక్రమంగా నున్నట్లు కనుగొనబడినదానికి యివ్వబడును. (6) రెండవ బహుమతి పైన అడ్డముగా నున్న రెండు వరుసలతో సమానముగా నున్నవానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి మా ఆఫీషియల్ సొల్యూషన్ యే వరుసలోగాని యే అంకెగాని సమానముగానున్నవానికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతి ఈ గ్రిడ్‌లో అడ్డనిలువుగా ప్రవేశము పొందినట్లు తలచిన ప్రమోటర్లకు యివ్వబడును. (9) గెలుపొందినవారు, సరియు బహుమతులను పొందుటకు పోస్టేజి స్టాంపింగు, రైల్వే ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 మరియు 4వ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడి యుండవలెను. (11) ఫలితములు ఎక్స్‌ప్రెస్ దినపత్రికలో సంవుటుకు 45 పైచిలు స్థానములు పంపవలెను. (12) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో వ్రాయండి. (13) ఒక కుటుంబమును ఒక యెంట్రీ మాత్రమే పంపవలెను. (14) కటింగ్సు లేక నిబంధనల కాపీని భవిష్యత్తులో ఉపయోగములకు ఉంచుకోండి.

General Manager,

GERMAN AGENCIES (Contest)

GANDHI NAGAR, DELHI—31.

జవహర్లాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ & రీసర్చి

పాండిచేరి 6

(డైరెక్టర్ జనరల్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్)

ఈ క్రింద తెలియచర్చిన ఉద్యోగములకు భారత పౌరుల నుండి, సిక్కిం లేక నేపాల్ ప్రజలనుండి, భూటాన్ ప్రజల నుండి, మరియు భారతీయ సంతతికి చెందియుండి 1—1—1962న, ఆటు తర్వాత భారతదేశమున శాశ్వత నివాసము కొరకు వచ్చిన శరణార్థుల నుండి మరియు భారతీయ సంతతికి చెందియుండి పాకిస్తాన్, బర్మాసిలోను తూర్పు ఆఫ్రికన్ దేశములైన కెన్యా, ఉగాండా, యునైటెడ్ రిపబ్లిక్ ఆఫ్ టాంజానియాల నుండి భారతదేశమునకు శాశ్వత నివాసము కొరకు వలసవచ్చిన వారినుండి సాధారణ కాగితముపై వయసు, అర్హతలు అనుభవము, నడవడిక సర్టిఫికేట్లు ఆమోదించేసి కాపీలు మరియు ప్రస్తుతం ఉద్యోగములో ఉన్నట్లయితే ప్రస్తుత యజమానుల నుండి నిరాక్షేపణ పత్రమును జతపర్చి దరకాస్తులను ప్రిన్సిపాల్ వారికి 13, జూలై 1972 వరకు కోరబడుచున్నవి. గరిష్ఠ వయోపరిమితిని ప్రత్యేక సందర్భములలోనూ మరియు షెడ్యూలు కులములు, షెడ్యూలు తెగల అభ్యర్థులకు సడలించబడును. పిలిచినవుడు అభ్యర్థులు స్వంత ఖర్చుపై యింటర్వ్యూకు హాజరు కావలెను. ఉద్యోగము తాత్కాలికము. ఈ ఉద్యోగములకు వేతనములోపాటు నిబంధనల మేరకు కరువుభత్యము చెల్లించబడును.

1. ముగ్గురు రిజిస్ట్రార్లు: (సర్జరీ—2, మెడిసన్—1) జీతం రు. 350—25—400 మరియు పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీకలవారికి అదనముగా రు. 100 వంతునను, డిప్లొమో కలిగియున్న వారికి అదనముగా రు. 50 వంతునను ప్రత్యేక అలవెన్సు మరియు నిబంధనలమేరకు కరువుభత్యము. అర్హతలు (ముఖ్యమైనవి): (1) ఒక గుర్తింపబడిన యూనివర్సిటి యొక్క రిజిస్టర్డు మెడికల్ గ్రాడ్యుయేట్ అయి వుండవలెను. (2) ఒక యూనివర్సిటినే గుర్తింపబడిన వైద్యశాస్త్రయందు కనీసము ఆరు నెలలు సీనియర్ హౌస్‌మన్ షిప్ లేక హౌస్ సర్జన్‌షిప్. వుండ తగినవి:—నబ్బక్టులో పోస్టు గ్రాడ్యుయేట్ అర్హతలు మరియు రిసర్చి, బోధనానుభవము. వయసు: 30 సంవత్సరములలోపు.

2. ఒక డెమాన్‌స్ట్రేటరు పి.యస్.ఎం.లో: జీతం రు.335—15—425 మరియు ఎస్. పి. ఏ. మరియు యితర సాధారణ అలవెన్సులు అర్హతలు: ముఖ్యమైనవి: (1) గుర్తింపబడిన యూనివర్సిటి మెడికల్ గ్రాడ్యుయేట్ అయి వుండవలెను. (2) రాష్ట్ర మెడికల్ రిజిస్ట్రేషన్ చట్టము క్రింద రిజిస్టరు చేసుకొని యుండవలెను. వుండతగినవి:—ఒక బోధనా సంస్థయందు కనీసము ఒక సంవత్సరము ఈ నబ్బక్టులో డెమాన్‌స్ట్రేటరు లేక రిజిస్ట్రారు వగైరా ఉద్యోగములలో అనుభవము వయసు: 30 సంవత్సరములలోపు.

3. బాటనీలో డెమాన్‌స్ట్రేటరు: జీతం: రు. 335—15—425 అర్హతలు: (ముఖ్యమైనవి): పోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ—బాటనీలో: ఉదా: బాటనీలో ఎం. ఎస్. సి. వయసు 30 సంవత్సరములలోపు.

4. సూపరింటెండెంట్ (హార్టికల్చర్) జీతం: రు 335—15—425 మరియు సాధారణ అలవెన్సులు. అర్హతలు (ముఖ్యమైనవి) అగ్రికల్చర్‌లో కనీసము రెండవ తరగతి బాచలర్స్ డిగ్రీ లేదా బాటనీ మెయిన్ సబ్జక్టుగా ఒక గుర్తింపబడిన యూనివర్సిటీ నుండి బాచలర్స్ డిగ్రీ (2) ఒక గుర్తింపబడిన యూనివర్సిటి లేక సంస్థ నుండి హార్టికల్చర్‌లో డిప్లొమో (3) ఒక బొటానికల్ గార్డెన్ లేక అగ్రికల్చరల్ ఫారం లేక వ్యవసాయ సంస్థయందు హార్టికల్చరిస్టుగా రెండు సంవత్సరముల అనుభవము వయసు: 30 సంవత్సరములలోపు.

5. సోషల్ వర్కర్: జీతం: రు. 210—10—290—15—320—ఇబి—15—420 అర్హతలు (ముఖ్యమైనవి): సోషియాలజీ ఒక సబ్జక్టుగా ఒక యూనివర్సిటి డిగ్రీలేదా సోషల్ వర్క్‌లో డిప్లొమో వయసు 18—25 సంవత్సరములు ఈ ఉద్యోగము షెడ్యూలు తెగలకు కేటాయించబడినది.

6. స్టాఫ్ నర్సులు ఇద్దరు: అర్హతలు (ముఖ్యమైనవి) (1) ఎస్.ఎస్.ఎల్.సి. లేక సమానమైనది (2) రిజిస్టర్డు నర్సు లేక రిజిస్టర్డు మిడ్‌వైఫ్, వయస్సు: 21 25 సంవత్సరములు: జీతం: రు 150—5—175—6—205—ఇబి—7—240—8—256—ఇబి—8—280 మరియు సాధారణ అలవెన్సులు.

7. హౌస్ కీపర్ (స్త్రీ): జీతం: రు. 130—5—160—8—200—ఇబి—3—253—ఇబి—8—280—10—300 అర్హతలు (ముఖ్యమైనవి): సెక్రటేరియల్ లేక సమాన అర్హత మరియు హాస్టల్ మేనేజిమెంటు లేక హాస్టల్‌కు సంబంధించిన పనులలో అనుభవము: వుండతగినవి: (1) గుర్తింపబడిన యూనివర్సిటి గ్రాడ్యుయేట్ అయి వుండుట (2) అడ్మిన్‌స్ట్రేషన్, స్టోర్సు కొనుగోలు, అకౌంట్సు అనుభవము (3) హౌస్ కీపర్‌గా లేక అసిస్టెంట్ వార్డన్ లేక అసిస్టెంట్ సూపరింటెండెంట్‌గా ఒక కళాశాల హాస్టలులో పూర్వానుభవము లేక ఒక మెస్, హోటల్ మేనేజిమెంటులో అనుభవము లేక హౌస్ కైప్స్ లేక కేటరింగ్‌లో డిప్లొమా. వయసు 25—35 సంవత్సరములు.

davp 72/124

Printed and Published for Nageswara Rao Estates Private Ltd. by S. Nageswara Rao at the Andhra Patrika Press. Gandhinagar Vijayawada-3 Editor: S. Badhakrishna Phone Vijayawada 4566 & 75226.

బంగ్లాదేశ్‌లో బీహారీ ముస్లింలకు రక్షణ

అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ అధికారి వివరణ

ఢాకా, జూలై 4: బంగ్లాదేశ్‌లో బీహారి ముస్లింలు, ఇతర అల్పసంఖ్యాక వర్గాల వారు ఆరు లక్షలమంది వున్నారని, వీరు పూచికోతకు గురి అయ్యే ప్రమాదమేదీ ప్రస్తుతం లేదని ఢాకాలోని అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ ప్రధానాధికారి శ్రీ పెల్లీ ఆండ్రి నిన్న యు. పి. ఐ. విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారు.

బీహారి ముస్లింలు బంగ్లాదేశ్ సమరంలో పాకిస్తాన్ దళాలకు మద్దతు ఇచ్చారని చిన్న ఇప్పుడు బెంగాలీలు సమరంలో పెట్టుకొని బీహారీల పై హత్యాకాండకు పూనుకొనే ప్రమాదం కూడా ఇందుకు అనుమతించదని బంగ్లాదేశ్‌లో బీహారీముస్లింలను క్రమక్రమంగా వాపసు చేస్తున్నట్లు తమకు సమాచారం అందలేదని అతను తెలిపారు.

బీహారీలు, ఇతర బెంగాలీయేతరులు నివసిస్తున్న ప్రాంతాలలో అంతర్జాతీయ రెడ్‌క్రాస్ సంస్థ బృందాలు కలవని, ఎక్కడైనా బీహారీలను హత్య చేయడం జరిగితే ఆ సమాచారం తమకు వెంటనే తెలుస్తుందని, ఇంతవరకు అలాంటి వార్తలేవీ అందలేదని ఆయన వివరించారు.

తమ బృందాలు ఢాకా, చిట్టగాంగ్ సైదపూర్, రాజషాహి, జెస్సోర్, సాంతాల్ జిల్లాలలో కలవని బీహారీలలో కొందరు మాత్రం పాకిస్తానుకు గాని భారత దేశానికి గాని వెళ్లిపోదలచారు. ఈ విషయమై భారత్ పాక్, బంగ్లాదేశ్ ప్రభుత్వాలతో తాము సంప్రతిస్తున్నామని బంగ్లాదేశ్ మొదటగా అంగీకరించినప్పటికీ పాకిస్తాన్‌నుంచి బెంగాలీలు, బంగ్లాదేశ్ నుంచి బీహారీ ముస్లింలు స్వదేశానికి తిరిగి రావడం గలదని ఆశిస్తున్నామని శ్రీ ఆండ్రీ చెప్పారు.

బెంగాలీయేతరులు ఇక్కడ తిండి తిప్పలు లేకుండా వుండటమనేది లేదని, ఇక్కడి ప్రజలందరికీ పౌష్టికాహారం సరిగా లభించడంలేదని 60 లక్షల మంది పిల్లల పరిస్థితి ఈవిధంగా వున్నదని ఆయన పేర్కొన్నారు.

హాస్టల్ భవనం కూలి ముగ్గురి మృతి

వార్ధగంజ్‌లో దుర్ఘటన

వార్ధగంజి, జూలై 4: కొత్తగా కట్టిన వైద్యకళాశాల హాస్టల్ భవనంలో కొంతభాగం కూలి ముగ్గురు వ్యక్తులు మరణించారు. 17 మంది గాయపడ్డారు. గాయపడిన వారిలో 9 మందిని ఆస్పత్రిలో చేర్చారు. వారిలోఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వున్నది. గాయపడిన వారందరూ కూలీలే.

కార్మిక సమస్యల మధ్యవర్తిత్వ పరిష్కార మండలులు

అన్ని రాష్ట్రాలలో త్వరలో ఏర్పాటు: కేంద్ర మంత్రి ఖాదిల్కార్ విశ్వాసం

న్యూఢిల్లీ, జూలై 4: కార్మిక వివాదాలలో మధ్యవర్తిత్వ పరిష్కార సాధన మండలులను రాష్ట్ర కేంద్ర పాలిత ప్రాంత స్థానాలలో ఏర్పాటు చేయాలంటూ కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వాలనుండి సహకారం వెల్లడైంది.

ఈ విషయాన్ని మొన్న కేంద్ర కార్మిక మంత్రి శ్రీ ఖాదిల్కార్ వెల్లడించారు. అన్ని రాష్ట్రాలలోను యిటువంటి మండలులు ఏర్పాటు కాగలవని, వీటికి కేంద్ర మధ్యవర్తిత్వ పరిష్కార సాధన మండలితో సరితూగే సంబంధాలు వుండగలవని తమకు ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

కేంద్ర మధ్యవర్తిత్వ పరిష్కార సాధన మండలి అనుసరించే సమాలోచనకి ఆయన ప్రారంభోపన్యాసం చేశారు.

సమాజంలో యిప్పుడు తీవ్రమైన మార్పులు జరుగుతున్న దృష్ట్యా సంస్థల అధిపతులు, కార్మికులు యీ పరిష్కార సాధన మండలుల విషయంలో తేలికభావం కలిగి వుండరాదు. పారిశ్రామిక రంగం పురోగమించటానికి వీలుగా పారిశ్రామిక సంబంధాలు మెరుగుపడాలి.

పారిశ్రామిక వివాదాలు లేకుండా వుండి, సంతృప్తి వెల్లివిరుస్తున్న వాతావరణంలోనే ప్రగతిని త్వరిత గతిలో సాధించటానికి వీలు కలుగుతుందని ప్రతివారు గుర్తించాలి. దేశ ప్రగతికి అడ్డువచ్చే విధంగా వ్యవహరిస్తే అది ఆత్మహత్య దర్శకమే అవుతుంది అని ఆయన హెచ్చరించారు.

అన్నిటికీ యింకా కొందరు సంస్థల యాజమానులు, కార్మికప్రతినిధులు కూడా సమస్యలకు న్యాయశాస్త్ర పరిష్కారానికే ఎగబడుతుండటం లోపమేనని అంటూ ఆటు ప్రభుత్వ రంగాలలోను యిటు ప్రయివేటు రంగంలోను కూడా వున్నారు. సమస్యలను పరస్పర సంభాషణల ద్వారా తేల్చుకోవడానికి బదులు న్యాయశాస్త్ర సాధనాల వైపు వెళ్లటం లోపమేనని ఆయన అన్నారు.

కార్మిక సమస్యలలో మధ్యవర్తిత్వ పరిష్కార ప్రయత్నం చేసే వారికై మార్గదర్శక సూత్రాలను గురించి కేంద్ర మండలి చర్చ జరుపుతుంది.

సూపర్‌బజార్‌లో సన్నబియ్యం అమ్మకం

కిలో 1కి 128 పైసల రేటున

విజయవాడ, జూలై 4: విజయవాడ సూపర్‌బజారులో ఆహారసంస్థవారి సన్నబియ్యం అమ్ముతున్నట్లు జనరల్ మేనేజర్ శ్రీ కె. వెంగళరావు తెలియజేశారు. ఈ బియ్యం నెంబర్‌లో వంకసన్నాలు జనవరి నెలదైనా రకాలకు చెందినవి స్టీంబాయిల్‌కు రు. 128 లు అనగా కిలో 1.28 పైసల రేటున యివి అమ్ముతున్నారు. బజారులో యిదే సన్నబియ్యం రేటు చాలా ఎక్కువగా వున్నట్లు తెలుస్తున్నది. ఈ సన్నాలతోపాటు సూపర్‌బజార్‌కు ముతకబియ్యం కూడా విడుదల చేసినట్లయితే సామాన్యులకు చౌకధరకు అవి కూడా లభించగలవన్న అభిప్రాయం పౌరులలోనున్నది.

సూపర్‌బజార్‌లో పాట్యుగంధాలు విడుదల చేయడంతో నగరంలో విద్యార్థులనుంచి కన్నీ ఫిర్యాదులు తగ్గాయి. వున్నవాలు మామూలుగా లభిస్తున్నాయి.

ఉత్తర వియత్నాంపై అమెరికా "వర్షయుద్ధం"

న్యూయార్క్, జులై 4: సైనికంగా పై చెయ్యి సాధించడానికి ఉత్తర, దక్షిణ వియత్నాంల మీద, లావోస్ మీద కృత్రిమంగా వాన కురిపించేందుకు అమెరికా గడచిన తొమ్మిది సంవత్సరాలుగా రహస్యంగా మేఘాలలోకి రసాయనాలు పంపి వర్షం కురిసేలా చేస్తున్నదని న్యూయార్క్ టైమ్స్ పత్రిక నిన్న తెలియజేసింది.

సివిలియన్ అధికారులు, సైనిక అధికారులు విస్తృతంగా ఇంటర్వ్యూలు జరిపిన అనంతరం సేమువుర్ హెర్ష్ వాషింగ్టన్ నుంచి ఈ వార్త పంపారు.

ఇలా వర్షం కురిపించడం పట్ల అమెరికా విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరాలు తెలిపింది.

అయితే ఈ పద్ధతివల్ల విస్తృతంగా నష్టాలు సంభవించలేదని, అధికారులందరూ అన్నారు. ఒక అధికారి "బాంబులు వేయడం హింసమా? వాన కురిపించడం హింసమా?" అని అడిగినట్లు తెలియవచ్చింది.

వాతావరణ సంబంధమైన యుద్ధం, యుద్ధాలకు సంబంధించిన అంతర్జాతీయ ఒప్పందాలలో లేదు. ఈ యుద్ధం గురించి అధికారికంగా వ్యాఖ్యానించడానికి నిక్సన్ ప్రభుత్వం, విదేశాంగశాఖ నిరాకరించాయి.

ఈ యుద్ధపద్ధతి వల్ల గడ్డి ఫలితాలు చేకూరడంవల్ల ప్రభుత్వానికి, సైనికశాఖకు చెందిన పలువురు సంశయాలు వ్యక్తంచేశారు. అయితే రోడ్లను బురదబురదగా చేయడానికి, ప్రసారమార్గాలను దెబ్బతీయడానికి (యిది ఈ చర్య ప్రధానలక్ష్యాలలో మరికొన్ని) ఈ పద్ధతి వినియోగపడిందని మరికొన్ని వర్గాలవారన్నారు.

మేఘాలపై రసాయనాలు ప్రయోగించడంవల్ల ద్రావకంవంటి వర్షం కురిసిందని, భూమిపై నుంచి పైకి రాకెట్ల ప్రయోగాన్ని నిర్దేశించే ఉత్తర వియత్నాం రాడార్‌లను ఈ వర్షం పాడుచేసే అవకాశం వున్నదని వారు చెప్పారు.

బాంబింగు చర్యలకు, గెరిల్లాలు గూడా వారులను విమానాలద్వారా ఉత్తర వియత్నాంలోకి పంపడానికి కూడా ఈ పద్ధతి తోడ్పడిందని, దక్షిణ వియత్నాంపై ఉత్తర వియత్నాం దాడులను పెంచుతోందని శ్రీ హెర్ష్ పేర్కొన్నారు.

ఆకాశవాణి

గురువారం జులై 6

హైదరాబాద్—ఎ

405.4 మీటర్లు

ఉ. 6.00 వందేమాతరం 6.04 మంగళధ్వని 6.10 భక్తిరంజని 6.40 సూక్తి ముక్తావళి 6.45 వాద్యగోష్ఠి 6.55 పాడి పంట 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయము 7.45 లలిత సంగీతం 8.20 విజయవాడ వలె.

11.45 పాటశాలకు 12.05 గాన సుధ 12.40 కార్మికుల కార్యక్రమము 1.10 చిత్రసీమ 1.30 టి. లోకనాథశర్మ

సా. 5.30 ఎం. థీమ్‌సెస్ 6.30 బాల మిత్ర 7.00 కథానిక 7.15 ఇల్లూ—వాకిలి 7.30 సీరు కోరిన పాటలు 8.00 ప్రసంగం 8.15 లలిత సంగీతం 8.45 జానపద గేయాలు 9.30 రసమంజరి 10.00 టి. లోకనాథశర్మ 10.30 ప్రసార సమాప్తి.

హైదరాబాద్—బి

217.4 మీటర్లు

ఉ. 6.30 వందేమాతరం 7.05 లలిత సంగీతం 7.35 ఫిల్మ్‌గానే 8.10 చిత్ర సీమ 9.00 ఎం. థీమ్‌సెస్

మ. 2.00 ఫిల్మ్‌గానే 2.20 ఫిల్మ్‌గానే 2.50 సుగం సంగీత్

సా. 5.30 కర్ణాటక సంగీతం 5.45 చిత్రసీమ 6.40 ఫిల్మ్‌గానే 7.05 హిందుస్తానీ సంగీతం 7.20 భారత దర్శిని 7.50 వార్తాలహరి 8.05 రాష్ట్రీయ గీత్ 8.25 వాద్య సంగీత్ 8.35 సుగం సంగీత్ 9.00 నైరంగ్ 9.30 ఎం. థీమ్‌సెస్ 9.45 నైరంగ్ 10.30 ప్రసారసమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 5.55 వందేమాతరం 6.04 భక్తి రంజని 6.40 సూక్తిముక్తావళి 6.45 పాలం పనులు 6.55 ప్రబోధ గేయాలు 7.15 సంగీత శిక్షణ 7.30 సంస్కృత పరిచయం 7.45 వార్తావ్యాఖ్య 7.55 వాద్య సంగీతం 8.20 అట్లూరి వీరభద్రయ్య 2.10 చిత్రతరంగిణి.

సా. 5.30 హైదరాబాద్ వలె 5.55 స్థానిక ప్రకటనలు 6.15 గ్రామలక్ష్మి 6.45 చిత్రతరంగిణి 6.55 కబుర్లు 7.15 వంటసీమలు 7.45 యువభారతి 8.00 పురాణేతిక 8.30 లలిత సంగీతం 9.30 రసమంజరి 10.00 ఎన్. గోపాలరత్నం 10.30 ప్రసారసమాప్తి.

మద్రాస్—ఎ

416.7 మీటర్లు

ఉ. 5.55 వందేమాతరం 6.35 సంగీతామృతం 7.25 సంగీతమంజరి 9.04 చిత్రగానం.

మ. 12.00 ప్రసార విశేషాలు 12.04 క్లారినెట్ 12.50 మెల్లిపై 1.04 చిత్రగానం 1.30 కె. వి. చారుమతి 2.10 వాద్య గోష్ఠి 2.30 కె. వి. చారుమతి.

సా. 5.00 ప్రకటనలు 6.30 వాద్య సంగీతం 6.45 చిత్రగానం 8.04 గాత్రం 8.45 క్లారినెట్ 9.30 గాత్రం 10.00 చిత్రగానం 10.30 ఇన్నిపై 11.04 ప్రసారసమాప్తి.

మహిళాలోకాన్ని ఆకర్షిస్తున్న చిత్రం! తప్పక చూడండి!

శ్రీ విజయలలితా లక్ష్మీ వారి

అదృష్ట దేవత

అంజలి: లోతి
సెలూరు: రేవతి
నటన: నవభారతి

కథ: కృష్ణమూర్తి, సదుర్గన్న రీయూనిట్
సంగీతం: కోదండపాణి

బేటా! ఆవేశంలో మానవుడు దానవుడైతే ఆలోచనవుంటే తిరిగి మానవుడు కాగలడ్డా!

పగతో నువ్వేమీ సాధించలేవు! అనుకున్నవి నెరవేర్చుకోవాలంటే సంఘంతో గుర్తింపు తెచ్చుకోవాలి!

ఉషశ్రీ ప్రొడక్షన్స్

మానవుడు-దానవుడు



కథ: శ్రీమతి పి. లక్ష్మి, పి. చిన్నపరెడ్డి M.Sc.,
దర్శకత్వం
పి. చంద్రశేఖరరెడ్డి B.A.,
నవయుగ

ఇది ఉషశ్రీ వారి చిత్రం!

వివాహమునకు ముందు - వెనుక



పురుషత్వంతక్కువ, అవసర కాలమందు అసంతృప్తి, శుక్లనష్టము. నరాల బలహీనత ఇటువంటి అన్ని గుణములు కలవారు మీ వైవాహిక జీవితాన్నిసుఖవంతంచేసి కి...టకు సెక్స్‌స్పెలిస్ట్స్ డాక్టర్స్ చౌదరీలను సంప్రదించి వారి చికిత్స పొందండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి,

డిస్టిక్ సంచాయితీ ఆఫీసు ఎదుట, 43/114, నగిసింగరావుపేట, కర్నూలులాడ్జ్ మదీనా టాప్‌షాపు ప్రక్కన, గుంటూరు-కోడ్‌నెట్లూర్

అగ్నిబాధితుల నిధికై చలనచిత్రోత్సవాలు

విజయవాడలో నటుడు నాగభూషణంచే ప్రారంభం

విజయవాడ, జూలై 4: విజయవాడలో ఇటీవల అగ్నిసమాదాలలో, నిరాశ్రయులైన వేలాది పురజనుల సహాయార్థం విశాలాంధ్ర దినపత్రిక ఆధ్వర్యాన ప్రారంభమైన చలనచిత్రోత్సవాలకు జూలై 1వ తేదీనాడు మ్యాట్నీతో శ్రీనివాసమహల్‌లో ప్రముఖ చలనచిత్ర నిర్మాత నటుడు శ్రీ సి. నాగభూషణం ప్రారంభోత్సవం చేశారు.

1వ తేదీనుంచి వారం రోజులపాటు రోజుకు ఒకటేసారి చలనచిత్రం వేస్తున్నప్రదర్శించివచ్చిన మొత్తాన్ని పట్టణాగ్నిబాధితులనిధికిలిస్తారు. సమావేశానికి రాజ్యసభసభ్యులు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. శ్రీ నాగభూషణం మాట్లాడుతూ యీ ఏడు ప్రతి సంవత్సరం కన్నా ఘోరంగా అగ్నిప్రమాదాలు పట్నంలో సంభవించాయి. వీరికి ప్రభుత్వం ప్రజలు అందరూ ఆదుకోవలసిన బాధ్యత వున్నది. నా చిత్రమైన ఒకే కటుంబంతో యిది ప్రారంభమవుతున్నందులకు నేను సంతోషిస్తున్నాను అన్నారు. తొలుత శ్రీ టి. వెంకటేశ్వరరావు (విశాలాంధ్ర జనరల్ మానేజర్) స్వాగతం పలికారు. ఈ సందర్భంలోనే విజయవాడ అనిల్ ప్రభాస్ ఫిలిం సంస్థవారు అగ్నిబాధితుల నిధికి రు 500 లు, మద్రాసు నిర్మాతలు శ్రీ యుతులు పి. పుల్లయ్య, సునీల్ చౌధురి, జి. వి. యస్. రాజు, రామానాయుడు గారలు ఒక్కొక్కరు రు. 116 ల వంతున ప్రకటించారు. మానవుడు దానవుడు చిత్ర నిర్మాత శ్రీ చిన్నపరెడ్డి ఆదివారంనాడు పట్టణంలోని తొలిఆట ఆదాయాన్ని అగ్నిబాధితులకు నిరాశంగా యివ్వగలమని తెలిపినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్రచికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్స్‌స్పెలిస్టు (గుప్తరోగ నిపుణులు) మన సంప్రతింపండి. (22 సంవత్సరాల అనుభవం)

డా॥ రాయ్ (గవర్నమెంటు రిజిస్టర్డు) నీరసము, నరముల బలహీనత చికిత్స ద్వారా నయం చేసుకుని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందుల ద్వారానే కాక ఎలక్ట్రిక్ చికిత్సలవల్ల కూడా నయంచేయబడును.

సంప్రదించు వేళలు: ఉ. 8.00 నుండి 1.00వరకు. సా. 4.00నుండి రా. 9.30వరకు.

ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపితం

రాయ్ మెడికల్ హాల్

బ్రాంచి ఆఫీసు: మొదటి అంతస్తు, గాంధినగరం, అలంకార్ టాకీస్ ఎదుట విజయవాడ-3 (ఫోన్: 74658)

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, మెయింట్ మేరీస్ రోడ్, మహాపాత్రటాకీస్‌వద్ద సికింద్రాబాద్ (ఫోన్: 72184)

నిరోధ మీ జీవితానికి ఎంతో సంతోషాన్ని చేకూరుస్తుంది

మరోబిడ్డ అంత త్వరలో కలిగి మీ జీవితాన్ని హీనం కలిగించకుండా వుంటే మీ వైవాహిక జీవితం ఎంత హాయిగా వుండగలదో ఆలోచించండి. కాపాడుకునేవరకు, ఇంకోబిడ్డ కలుగకుండా చేసుకుంటే మీ కుటుంబానికి మీరు చేయాల్సిన పనులన్నీ చేయగలుగుతారు కదా. నిరోధ్ వాడటంతో యిప్పుడు మీరు ఇంకోబిడ్డ కలుగకుండా చేసుకోగలరు. అమెరికా, జాపాన్‌లలో నెత్తిపెంచాలే రాజా సులువుగా. మరీముఖ్యంగా పురుషుడు ఇష్టపడినంతసేపు రబ్బరు తొడుగు లాంటి. కుటుంబ నియంత్రణకుగాను తన కరకరాగా ప్రచండ ప్రచారపెట్టిన కుటుంబ నియంత్రణ పద్ధతి. మీకుకూడా ఆనందకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. కనుక దీనివిషయంలో ఆలోచించండి. మరోబిడ్డ కావాలనుకునేవరకు నిరోధ్ వాడండి. ప్రభుత్వ సహకారంద్వారా 15 పైసలకు 3 చొప్పున కేవలరకరకే అన్నిచోట్ల కొనుక్కోండి.

davp 71/134

గోదావరి నదిలో కీ. శే. శంభుప్రసాద్ అస్థి నిమజ్జనం

రాజమండ్రి, జూలై 4: ఇక్కడ పవిత్ర గోదావరినదిలో నిన్న ఉదయం నేరుగ్గా స్వర్గీయ శ్రీ శంభుప్రసాద్‌గారి అస్థికలను నిమజ్జనం చేశారు.

డిజైన్‌ల సంస్థ డైరెక్టర్ పదవి: వైస్ అడ్మిరల్ సోమన్ తొలగింపు

అహమ్మదాబాద్, జూలై 4: అహ్మదాబాద్‌లోని, జాతీయ డిజైన్‌లసంస్థ గవర్నింగ్ కౌన్సిల్ (పాలక మండల) సంస్థ డైరెక్టరుగా వైస్ అడ్మిరల్ బి. ఎస్. సోమన్ నియమకాన్ని నిన్నటి నుంచి రద్దు చేసింది. తమను ఎందుకు తొలగించినదీ కారణం తెలియటం లేదని, విలేఖరులు వచ్చిఅడగగా వైస్ అడ్మిరల్ సోమన్ చెప్పారు.

"అయితే, నేను డూ డూ అని ప్రతిదానికి తల ఊపే మనిషిగా వుండలేకపోయా నేనేది సరాని సువిదితం" అని ఆయన అన్నారు. మాజీ నౌకాదళాధిపతి అయిన శ్రీ సోమన్‌ను రెండు ఏండ్ల క్రిందట ఈ సంస్థకు డైరెక్టర్‌గా నియమించారు.

5 మరపురాని మాటలు మధుర సంగీతంగల మహోజ్జ్వల సాంఘిక చిత్రం!

వ.వారు శ్రీగణేశ్ చిత్రాలయం వారి

శాంతినిలయం

కథ, సమర్పణ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం సి. వైకుంఠరామశర్మ B.A.

నిర్మాత శ్రీలక్ష్మీనారాయణ అలియాస్ జాలరాజు, సహకారం శ్రీధరదురాజు, సంగీతం పెద్దాపురం శ్రీకాకుళం మార్కుగోదావరి, ఛాయాగ్రహణం శ్